




www.voodayam.com

Estd :1999

# వుదయం

గురువారం, నవంబర్ 13 , 2025 | గుంటూరు | సంపుటి : 12 | సంచిక : 270 | వెల : రూ. 3.00 | పేజీలు : 12

VOODAYAM TELUGU DAILY

/VOODAYAM

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal







# అర్హులైన ప్రతి ఒక్కరికీ
# పక్కా ఇళ్లు

- నిడదవోలు 116 మంది లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణ అనుమతి పత్రాలు పంపిణీ చేసిన మంత్రి కందుల దుర్గేష్
- నిడదవోలు నియోజకవర్గంలో 41 వేల మందికి ఇళ్లు మంజూరయ్యాయని వెల్లడి
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వాటాగా ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.2.50 లక్షలు అందిస్తున్నామని స్పష్టం
- త్వరలోనే నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణ అనుమతి పత్రాలు జారీ.. ప్రస్తుతం అర్హులైన లబ్ధిదారుల ఎంపిక సర్వే జరుగుతుందని పేర్కొన్న మంత్రి దుర్గేష





నిడదవోలు నవంబర్11(వుదయం ప్రతినిధి): ఇల్లు లేకుండా ఏ పేదవారు ఉండకూడదు అన్న సదుద్దేశంతో, ప్రతి ఒక్కరికి పక్కా ఇల్లు ఉండాలన్న ధ్యేయంతో సంతృప్త స్థాయిలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ పథకం 2.0 క్రింద నిడదవోలు నియోజకవర్గంలో 41, 000 ఇళ్లు మంజూరు చేసినట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. బుధవారం నిడదవోలు నియోజకవర్గం రోటరీ కళ్యాణ మండపం నందు ఏర్పాటు చేసిన గృహప్రవేశ, భూమి పూజ, గృహ నిర్మాణం మంజూరు పత్రాల పంపిణీ సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ మేరకు సొంత స్థలాలు ఉండి ఇళ్లు నిర్మించుకునేందుకు ముందుకు వచ్చిన 116 మంది లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణ అనుమతి పత్రాలు ప్రదానం చేశారు. గత ప్రభుత్వం ఒక్క ఇంటి నిర్మాణానికి 1.80 లక్షలు మంజూరు చేస్తే అవి పేద ప్రజల ఇంటి నిర్మాణానికి సరిపోవని గుర్తించి కూటమి ప్రభుత్వం 70 వేల రూపాయలు పెంచి 2.50 లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి సబ్సిడీ రూపంలో అందిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం నిర్ణయంతో నిడదవోలు నియోజకవర్గంలో 626 మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్నారని వెల్లడించారు. ఈ సందర్భంగా ఇళ్ల నిర్మించుకునే ప్రతి పేదవాడికి కేం ఈ సందర్భంగా ఇళ్ల నిర్మించుకునే ప్రతి పేదవాడికి ఇంటి నిర్మాణానికి రూ. 2.50 లక్షలు అందిస్తున్నామని, అందులో కేంద్ర వాటా 1.50 లక్షలు కాగా, రాష్ట్ర వాటా ఒక లక్ష రూపాయలని తెలిపారు. పునాది స్థాయిలో, రూఫ్ లెవెల్, రూఫ్ కాస్టింగ్ స్థాయిల్లో ఇలా ఒక్కో దశలో 60,000 చొప్పున అందిస్తామని ఇల్లు పూర్తయిన వెంటనే 70000 అందిస్తామని, మొత్తంగా రూ. 2.50 లక్షలు పేదవారి ఇంటి నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అందిస్తున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ వివరించారు. ప్రస్తుతం నిడదవోలు నియోజకవర్గం రూరల్ ప్రాంతాల్లో అర్హులైన లబ్ధిదారుల ఎంపిక సర్వే జరుగుతోందని, త్వరలోనే వారికి కూడా ఇళ్ల నిర్మాణ అనుమతి పత్రాలు జారీ చేసి ఇళ్లు నిర్మించుకునేందుకు డబ్బులు మంజూరు చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. లబ్ధిదారులకు సకాలంలో నిధులు మంజూర అయ్యేందుకు కృషి చేస్తానని, త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని సూచించారు. త్వరలోనే గృహప్రవేశ కార్యక్రమానికి వస్తానని మంత్రి దుర్గేష్ అన్నారు. ప్రజలందరికీ ఇళ్ల నిర్మాణం చేయాలన్న ఉద్దేశంతో ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ పథకం 2.0 ను సీఎం చంద్రబాబు నాయుడు శ్రీ సత్య సాయి జిల్లాలో ప్రారంభించారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, ఎవెమ్మెల్యేలు అన్ని ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని వెల్లడించారు. గత ప్రభుత్వాధినేత ప్రజలందరికీ సెంట్ స్థలం ఇస్తానని చెప్పిన మాటలను గుర్తుచేస్తూ.. సెంటు స్థలం ఎందుకు సరిపోదని కూటమి ప్రభుత్వం భావించి అర్బన్ ప్రాంతాల్లో నివసించే వారికి రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వారికి మూడు సెంట్ల స్థలం అందజేశామన్నారు. తద్వారా అర్హులైన పేద ప్రజలు విశాలమైన గృహ నిర్మాణాన్ని పొందే అవకాశాన్ని కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ నిడదవోలు నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ హామీల అమలు తీరును, లబ్ధిదారులకు అందుతున్న లబ్ధిని మంత్రి దుర్గేష్ వివరించారు.

కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భూపతి ఆదినారాయణ, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, ఏఎంసీ వైస్ చైర్మన్, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ సౌజన్య, కూటమి నాయకులు, గృహాలబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## ఏపీలో గృహప్రవేశాలు..
## శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబు

ఏపీలో 3 లక్షల ఇళ్ల గృహప్రవేశాలకు సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారు. అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం దేవగుడిపల్లిలో ఈ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. పలువురు లబ్ధిదారులతో కలిసి గృహ ప్రవేశం చేసిన సీఎం.. వారికి ఇంటి తాళాలు అందజేశారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ గృహ ప్రవేశాలను వర్చువల్‌గా ప్రారంభించారు.

## పలకరించారు సమస్య విన్నారు...
## పింఛన్ ఇప్పించారు

క్షేత్ర స్థాయి పర్యటనల్లో వచ్చిన వినతులపై ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి
రోజుల వ్యవధిలో పరిష్కరిస్తున్న ఉప ముఖ్యమంత్రివర్యులు



అవనిగడ్డ నవంబర్12 (వుదయం ప్రతినిధి):ప్రజలు సమస్య చెప్పుకొంటూ వినతి పత్రం ఇస్తే.. ఆ సమస్య పరిష్కరించే వరకు ఫాలోఅప్ చేస్తూనే ఉంటారు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ సమస్య చిన్నదా, పెద్దదా అన్నది కాదు. పరిష్కారం అయ్యేంత వరకు స్వయంగా సమీక్షిస్తూనే ఉంటారు. క్షేత్ర స్థాయి పర్యటనల్లో ప్రజలు చెప్పే ప్రతి సమస్యను సొంతం విని, ప్రతి వినతికీ పరిష్కారం చూపుతూ తన మార్క్ చాటుకుంటున్నారు.

ఇటీవల కృష్ణా జిల్లా, అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన శ్రీ పవన్ కళ్యాణ్ తిరుగు ప్రయాణంలో రోడ్ల వెంట బారులు తీరిన ప్రజలను పలకరించి సమస్యలు తెలుసుకున్నారు. ఆ క్రమంలో పులిగడ్డ వద్ద శ్రీమతి చెన్ను అనూష అనే మహిళ తన సమస్య చెప్పుకున్నారు. భర్తను కోల్పోయి ఒంటరిగా ఉంటున్న తనకు జీవనాధారం లేదని, వితంతు పింఛన్ ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఆమె సమస్యకి స్పందించిన శ్రీ పవన్ కళ్యాణ్ ఫించన్ మంజూరు ప్రక్రియను పూర్తి చేయాలని కృష్ణా జిల్లా కలెక్టర్ కు దిశా నిర్దేశం చేశారు. రెండు వారాల్లో వితంతు పింఛన్ మంజూరయ్యేలా చేశారు. రోడ్డు పక్కన నిల్చున్న తనని పలకరించి, సమస్య తెలుసుకుని మరీ పరిష్కరించిన శ్రీ పవన్ కళ్యాణ్ కి శ్రీమతి అనూష ధన్యవాదాలు తెలియజేశారు.

# విజయానికి విద్య కీలకం

## విజయం అంటే కేవలం వ్యక్తిగత లక్ష్యాలను సాధించడం మాత్రమే కాదు, సమాజానికి ఉపయోగపడాలి
## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్



కర్నూలు, నవంబర్11(వుదయం ప్రతినిధి): విజయానికి విద్య కీలకమని, విజయం అంటే కేవలం వ్యక్తిగత లక్ష్యాలను సాధించడం మాత్రవే కాదు, సమాజానికి ఉపయోగపడాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు..బుధవారం నగరం లోని ఏ.క్యాంప్ లో ఉన్న మాంటిస్సోరి సీనియర్ సెకండరీ స్కూల్ లో మాంటిస్సోరి సంస్థల గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ కార్యక్రమం లో గవర్నర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ మాంటిస్సోరి విద్యా సంస్థల అధినేత స్వర్గీయ కళ్యాణమ్మ అంకిత భావంతో విద్యా రంగం అభివృద్ధి కి కృషి చేశారని, పిల్లల సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించడానికి వినూత్న బోధనా పద్ధతులను అమలు చేయడంలో మాంటిస్సోరీ విద్యాసంస్థలు కృషి చేశాయని తెలిపారు. పరిశ్రమల శాఖా మంత్రి టిజి భరత్, నంద్యాల ఎంపీ డాక్టర్ బి.శబరి, అనేక మంది రాజకీయ నాయకులు, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఐఎఎస్, ఐపిఎస్ అధికారి, వైద్యులు, న్యాయవాదులు, పైలట్లు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, శాస్త్రవేత్తలు మాంటిస్సోరి విద్యా సంస్థలలో చదువుకున్నారన్న విషయం తెలిసి చాలా సంతోషంగా ఉందన్నారు. విద్య ఆత్మవిశ్వాసాన్ని, ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తుందన్నారు... అసమానతలను తగ్గించడంలో విద్య ముఖ్యమైన పాత్ర పోషిస్తుందన్నారు..విద్య సామాజిక, ఆర్థిక స్థితిని మెరుగుపరుస్తుందని, పేదరిక చక్రాన్ని విచ్ఛిన్నం చేస్తుందన్నారు.. బాలికలు, మహిళలు చదువుకున్నప్పుడు వారి కుటుంబాలతో పాటు సమాజం కూడా ప్రయోజనం పొందుతుందన్నారు.. ప్రభుత్వం బాలికల విద్య, లింగ సమానత్వానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమం ద్వారా బాలికల విద్య ను ప్రోత్సహించేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని, దీని వల్ల సమాజానికి మేలు కలుగుతుందని గవర్నర్ పేర్కొన్నారు. విద్య బలమైన, ఆరోగ్యకరమైన సృజనాత్మక మరియు అభివృద్ధి చెందిన సమాజాన్ని సృష్టించడానికి ఉపయోగపడే శక్తివంతమైన సాధనం అన్నారు. క్రమశిక్షణ మరియు సమయ నిర్వహణ ద్వారా జీవితంలో విజయం సాధించబడుతుందన్నారు. పాఠశాలలు ఈ లక్షణాలను విద్యార్థులకు చిన్నప్పటి నుండే నేర్పించాలని, విద్యార్థులు సమయాన్ని సమర్థవంతంగా నిర్వహించడం లాంటివి నేర్పించాలన్నారు. ఈ నైపుణ్యాలు నేటి వృత్తిపరమైన ప్రపంచంలో చాలా ముఖ్యమైనవి అని గవర్నర్ పేర్కొన్నారు.కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ కర్నూలు పట్టణంలో 50 సంవత్సరాల క్రితమే కీర్తిశేషులు కళ్యాణమ్మ మాంటిస్సోరీ పాఠశాలకు పునాది వేశారన్నారు..

ఇప్పుడు 50 సంవత్సరాల తర్వాత మాంటిస్సోరీ విద్యా సంస్థలు అనేక బ్రాంచ్ లు ప్రారంభించి వేలాది మంది విద్యార్థులకు చదువును నేర్పిస్తున్నారని తెలిపారు. మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ మాంటిస్సొరి విద్యాసంస్థలు విద్యారంగ అభివృద్ధికి చేస్తున్న కృషిని ప్రశంసించారు.. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవస్థలను నిర్వీర్యం చేయడం
## బాబు నైజం మాజీ ఎమ్మెల్యే విక్రమ్



ఆత్మకూరు, నవంబరు 12 వుదయం ప్రతినిధి రాష్ట్రంలో ప్రజలకు వ్యవసాయం, విద్య, వైద్యం అందించాలనే సంకల్పంతో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర కృషి చేశారు, అయితే రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు మాత్రం ఆ వ్యవస్థలను నిర్వీర్యం చేసేలా పాలన సాగిస్తున్నారని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఆత్మకూరు పట్టణంలో బుధవారం ప్రజాఉద్యమం నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత బస్టాండ్ సెంటర్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం ర్యాలీగా ఆర్డీఓ కార్యాలయానికి చేరుకుని కార్యాలయ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ వైద్య విద్యను అభ్యసించాలనుకునే పేద విద్యార్థులకు కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన పీపీపీ ద్వారా తీరని అన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పేదలకు వైద్యం చేరువ చేయాలనే లక్ష్యంతో జగన్ మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలలను తీసుకొచ్చారని, అందులో ఐదు నిర్మాణాలు పూర్తి కాగా, వాటిలో 5 కళాశాలల్లో అడ్మిషన్లు కూడా జరుగుతున్నాయన్నారు. పులివెందుల, పాడేరు మెడికల్ కళాశాల పనులుకూడా పూర్తి కాగా నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం 2024-25 వాటిలో తరగతులు కూడా ప్రారంభం కావాల్సి ఉందన్నారు.అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 50 ఎకరాల విస్తీర్ణంలో ఉండే మెడికల్ కళాశాలలను ఎకరా రూ.100కే ప్రైవేటుకు ధారాదత్తం చేయాలని చూస్తున్నారని, అలా రెండు దశల్లో 10 మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించాలని నిర్ణయించారన్నారు. ఇదే జరిగితే 10 నూతన మెడికల్ కళాశాలలను అప్పనంగా తమ వారికి కట్టబెట్టేలా చేస్తున్నారన్నారు.

## అమృత్ పథకం నిధులు విడుదల చేయండి
### నిర్మలా సీతారామన్‌ను కోరిన మంత్రి నారాయణ

దిల్లీ: దిల్లీ పర్యటనలో భాగంగా ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ.. ఉన్నతాధికారులతో కలిసి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. మున్సిపల్ శాఖకు సంబంధించి కేంద్ర పథకాల ద్వారా రావాల్సిన నిధుల కేటాయింపు, విడుదలపై ఆయన కేంద్రమంత్రితో చర్చించారు. అమృత్ పథకం నిధులు, 15వ ఆర్థిక సంఘం పెండింగ్ నిధులు విడుదల చేయాలని కోరారు. మంత్రి నారాయణ విజ్ఞప్తిపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించారు.

## రాచమల్లు ఆధ్వర్యంలో 7వ రోజు మొదలైన రిలే నిరాహార దీక్షలు



ప్రొద్దుటూరు, నవంబర్ 12, (వుదయం ప్రతినిధి) ప్రొద్దుటూరు మునిసిపల్ ఎగ్జిబిషన్ కు సంబంధించి తెలుగుదేశం పార్టీ కి చెందిన గుత్తేదారుడు సుమారు 1 కోటి రూపాయలు ఎగవేసిన నేపథ్యంలో, తిరిగి ఆ డబ్బును మునిసిపల్ ఖజానాకు చెల్లించేవరకు చేస్తున్న దీక్షల్లో భాగంగా ఇవాళ మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి ఆధ్వర్యంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ జైస్టాది శారదా,మహిళ కౌన్సిలర్లు గుర్రం లావణ్య, జయంతి,మాజీ కౌన్సిలర్లు పిట్టభద్రమ్మ, ఉట్టి వెంకటరమణ, నియోజకవర్గ అంగన్వాడి సెంటర్ల అధ్యక్షురాలు గజ్జల కళావతి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు మద్దూరు దేవి,మరియు కొత్త చాట గురమ్మ ఆధ్వర్యంలో ఇవాళ 7వ రోజు మునిసిపల్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ దీక్షికు సంఘీభావంగా వై.యస్.ఆర్.సి.పి కి చెందిన పలువురు నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇరువురి యాచకులకు అంత్యక్రియలు నిర్వహించిన మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



ప్రొద్దుటూరు, నవంబర్ 12, (వుదయం ప్రతినిధి) ప్రొద్దుటూరు గవర్నమెంట్ హాస్పిటల్ లో ఒకరు , అన్వర్ థియేటర్ ఆవరణములో మరొకరు గుర్తు తెలియని యాచకులు మరణించగ అంతిమ సంస్కరణలు చేయడానికి ముడు రోజులు గడిచినా బంధువులు ఎవరు రాకపోవడంతో పోలీసు సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ మోరే లక్ష్మణరావు గారిని సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఈరోజు ఉదయం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. పోలీసులు పలువురు అభినందించారు సామాజిక సేవలో నిరంతరం ముందుండే ఈ సంస్థ ఇటువంటి కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,అశోక్,కృప ఆగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు సుమన్ బాబు మరియు ప్రసన్న , సురేష్, మైకేల్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు... మా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్ధులకు సహాయం చేయదలచినఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## ఆల్ ది బెస్ట్ కైవల్య

- అంతరిక్ష యాత్రకు ఎంపికైన కైవల్య రెడ్డికి మంత్రి కందుల దుర్గేష్ అభినందనలు
- నిడదవోలు టౌన్ రోటరీ ఆడిటోరియంలో మంత్రి కందుల దుర్గేష్ ను కలిసిన ఆస్ట్రోనాట్ అభ్యర్థి కుంచాల కైవల్య రెడ్డి
- ఫ్లోరిడాలోని 'టైటాన్స్ స్పేస్ ఇండస్ట్రీస్' నుండి అందుకున్న లెటర్ ను పరిశీలించిన మంత్రి దుర్గేష్



నిడదవోలు నవంబర్ 12 వుదయం ప్రతినిధి తూర్పు గోదావరి జిల్లా నిడదవోలుకు చెందిన విద్యార్థిని కుంచాల కైవల్యా రెడ్డి నాసా ప్రతిష్ఠాత్మకమైన ఇంటర్నేషనల్ ఎయిర్ అండ్ స్పేస్ ప్రోగ్రాం(ఐఏఎస్పీ)కి ఎంపిక కావడంపై మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. కుంచాల కైవల్య రెడ్డి తన తల్లిదండ్రులతో పాటు బుధవారం మంత్రి కందుల దుర్గేష్ ను నిడదవోలు టౌన్ రోటరీ ఆడిటోరియంలో కలిశారు. ఈ సందర్భంగా తాను సాధించిన రికార్డులను కైవల్య మంత్రి దుర్గేష్ కు వివరించగా చిన్న వయస్సులోనే ప్రతిభ చాటుకొని పదుల సంఖ్యలో రికార్డులు సాధించడం ఆనందంగా ఉందన్నారు. కైవల్య ఎంపిక నిడదవోలుకే కాకుండా, ఆంధ్రప్రదేశ్, తెలుగు రాష్ట్రాలకు, దేశానికి గర్వకారణమని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో ఫ్లోరిడాలోని 'టైటాన్స్ స్పేస్ ఇండస్ట్రీస్'నుండి కైవల్య కు అందిన లెటర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ అంతరిక్ష పరిశోధన రంగంలో ఏపీ తరవున చిన్నప్రాయంలోనే గుర్తింపు తెచ్చుకున్న చిన్నారిని అభినందిస్తూనే వ్యోమగామి కావాలన్న కైవల్య కల నెరవేరాలని ఆకాంక్షించారు. భవిష్యత్ లో ఖగోళ శాస్త్రవేత్తగా ఎదిగి దేశానికి సేవలందించాలని సూచించారు.ఫ్లోరిడాలోని 'టైటాన్స్ స్పేస్ ఇండస్ట్రీస్' ఆధ్వర్యంలో జరిగే వ్యోమగామి శిక్షణకు ప్రపంచ వ్యాప్తంగా 36 దేశాల నుంచి వేలాది మంది పోటీ పడగా.. 150 మంది మాత్రమే అర్హత సాధించారు. వారిలో కైవల్య రెడ్డి ఉండటం విశేషం. ఈ శిక్షణ నాలుగేళ్లపాటు కొనసాగనుంది. ఈ సందర్భంగా కైవల్యకు మంత్రి కందుల దుర్గేష్ ఆల్ ది బెస్ట్ చెప్పారు.

## నిడదవోలును అద్భుత నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం

**మంత్రి కందుల దుర్గేష్**

**నిడదవోలు మున్సిపాలిటీ 60 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిద్దామని పిలుపు**



నిడదవోలు నవంబర్ 12 వుదయం ప్రతినిధి రాష్ట్రంలో నిడదవోలును అత్యద్భుత నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. బుధవారం నిడదవోలు పట్టణంలోని రోటరీ కళ్యాణ మండపం నందు ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నిడదవోలు మున్సిపాలిటీ 60 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిడదవోలు మున్సిపాలిటీలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరిద్దామని తెలిపారు. నిరవద్యపురంగా పేరుగాంచిన నిడదవోలుకు గత వైభవం తీసుకొద్దామని అన్నారు. ప్రస్తుతం నిడదవోలు మున్సిపాలిటీ అంచలంచెలుగా ఎదుగుతూ ఉన్నత స్థానంలో ఉందని త్వరలోనే నిడదవోలు నియోజకవర్గానికి మరిన్ని నిధులు తీసుకువచ్చి రోడ్ల నిర్మాణం చేపడతామన్నారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో పదుల సంఖ్యలో ప్రజోపయోగ కార్యక్రమాలను చేపడదామని, అత్యంత సుందర పట్టణంగా నిడదవోలును చరిత్రలో నిలుపుదామని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ అధికారులకు, కూటమి నాయకులకు పిలుపునిచ్చారు.

## దత్తాత్రేయకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఆహ్వానం



అవనిగడ్డ నవంబర్ 12 (వుదయం ప్రతినిధి):మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయను అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కలిశారు. బుధవారం హైదరాబాదులోని వారి స్వగృహంలో కలిసి ఈ నెల 19వ తేదీ అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో జరిగే 48వ దివిసీమ ఉప్పెన స్మారక సభకు ఆహ్వానించారు. ఉప్పెన ప్రభావిత గ్రామాలకు ఆనాడు దత్తాత్రేయ చేసిన సహాయం అపూర్వమన్నారు. ఈ సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా సత్కరించారు.

## వక్ఫ్ బోర్డు ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా ఉమిద్ పోర్టల్ లో చేర్చాలి

**వక్ఫ్ బోర్డు రాష్ట్ర డైరెక్టర్ బేపారి జాకీర్ అహ్మద్**




ప్రొద్దుటూరు, నవంబర్ 12, (వుదయం ప్రతినిధి) మసీదులు, మదరసా, దర్గా ఆస్తులను అన్యాక్రాంతం కాకుండా ఉమిద్ పోర్టల్ లో చేర్చాలని వక్ఫ్ బోర్డు రాష్ట్ర డైరెక్టర్ బేపారి జాకీర్ అహ్మద్ తెలిపారు. బుధవారం స్థానిక బిఎంఎం ఫంక్షన్ హాల్ లో ఉమిద్ పోర్టల్ ట్రైనింగ్ వర్క్ షాప్ నిర్వహించారు. ఆస్తుల వివరాలు ఏవిదంగా పోర్టల్ లో చేర్చాలని శిక్షణ ఇచ్చారు. ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు అధికారులు విచ్చేసి ఈ శిక్షణ కొనసాగించారు. ముస్లిం సోదరులంతా ఈ శిక్షణ సద్వినియోగం చేసుకొని వక్ఫ్ బోర్డు ఆస్తులను పోర్టల్ లో నమోదు చేసి, అన్యాక్రాంతం కాకుండా చొరవ చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు గౌరవ సభ్యులు మౌలానా దావూద్ బక్రి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు అధికారి వజీర్ అహ్మద్, జిల్లా అధికారి వసీం అక్రమ్, మైనారిటీ నాయకులు పరీద్ బాష తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు టిడిపి బూత్ కమిటీల ప్రమాణ శ్రీకారం.



ఆత్మకూరు నవంబరు 12 వుదయం ప్రతినిధిఆత్మకూరు మున్సిపాలిటీ పరిధి లో తెలుగుదేశం పార్టీ మండల, క్లస్టర్ స్థాయి, యూనిట్స్ స్థాయి, గ్రామస్థాయి మరియు బూత్ స్థాయిలో కమిటీ బాధ్యులుగా ఎంపికైన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు. నేడు అనగా 13. నవంబర్ 2025, ఉదయం 10.00 గంటలకు... ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో. త్రికోటేశ్వరరా కళ్యాణమండపం లో ఏర్పాటు చేసిన. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో.పాల్గొని పార్టీ ఆశయాలకు.పవిత్ర లక్ష్యాలకు.కట్టుబడే. ప్రమాణ కార్యక్రమం నిర్వహించేలా మంత్రివర్యులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి సూచనల మేరకు ఏర్పాటు చేయబడినది. కావున ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని అందరూ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా టిడిపి పార్టీ ఆఫీసు వర్గాలు తెలియజేశాయి .

## నాణ్యత ప్రమాణాలలో ఎక్కడా రాజీ పడొద్దు

**అధికారులకు మంత్రి నారాయణ ఆదేశం**



నెల్లూరు, నవంబరు 12, వుదయం ప్రతినిదిప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులపై మంత్రి నారాయణ ప్రత్యేక దృష్టి పెట్టారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు విద్యనందించేలా చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా సిటీ నియోజకవర్గంలో ఉన్న పలు ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి పొంగూరు నారాయణ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎనిమిదవ డివిజన్లోని స్టోన్ హౌస్ పేటలో ఉన్న ఆర్ఎస్ఆర్ స్కూల్ తో పాటు. 14వ డివిజన్లోని మల్లెల సంజీవయ్య స్కూల్ ఆధునీకీకరణ పనులపై ఆరా తీశారు. పనులు జరుగుతున్న చోటుకు వెళ్లి పరిశీలించారు. అత్యున్నత ప్రమాణాలతో పాఠశాలల ఆధునికీకరణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వి ఆర్ మున్సిపల్ హై స్కూల్ కంటే మెరుగ్గా మౌలిక వసతులు ఉండాలన్నారు. నాణ్యత ప్రమాణాలలో ఎక్కడా రాజీ పడుద్దని అధికారులను ఆదేశించారు. తాను తరచుగా ఆకస్మిక తనిఖీలు చేస్తుంటానని. పనులలో జాప్యం నిర్లక్ష్యం వహించ వద్దన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ విజేత రెడ్డి, 14 డివిజన్ కార్పొరేటర్ కర్తం ప్రతాప్ కుమార్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పసుపులేటి మల్లి,టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సొంత ఇంటి కళ ప్రభుత్వ లక్ష్యం

**ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే**



కావలి, నవంబరు 12, (వుదయం ప్రతినిధి)ప్రజల స్వప్నం అయిన "స్వంత ఇల్లు" కలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం చేపట్టిన ప్రధాన మంత్రి అవాస్ యోజన (అర్బన్) 2.0 పథకంలో భాగంగా కావలి మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 342 ఇళ్లు మంజూరయ్యాయని కావలి శాసనసభ్యులు దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ పథకం కింద మంజూరైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం లాంఛనంగా కావలి పట్టణం బుడంగుంట 17వ వార్డు ఎన్.టి. కాలనీలో ఘనంగా బుధవారం చేపట్టారు. కార్యక్రమానికి కావలి నియోజకవర్గ శాసన సభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, అధికారులు, కూటమి నాయకులు, వార్డు ప్రతినిధుల సమక్షంలో లబ్ధిదారుల చేతుల్లోకి ఇళ్ల పట్టాలను అందజేశారు. వార్డులో ఇల్లు కట్టుకోబోయే లబ్ధిదారులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ఇళ్ల పట్టాలు ఇస్తూ ఆర్థిక సాయం చేస్తానని ఇచిన హామీతో లబ్ధిదారుల ముఖాల్లో సంతోషం వెల్లివిరిసింది. చాలామంది సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న తమ స్వంత ఇల్లు కల నెరవేరిందని, ఇది జీవితంలో మర్చిపోలేని క్షణమని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక బుడమగుంట 17వ వార్డు ఇంచార్జి పులిమి భాస్కర్ రెడ్డి, రామిరెడ్డి, పట్టణ నాయకులు కలసి ఎమ్మెల్యే కి ముందస్తు జన్మదిన వేడుకను కేక్ కట్ చేసి గిరిజన ప్రజల మధ్యలో జరుపుకున్నారు. వారందరికీ ఎమ్మెల్యే కృష్ణారెడ్డి కేక్ తినిపించి ఆనందాన్ని పంచారు. 17వ వార్డు నాయకులు, సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సీపీ ప్రజా ఉద్యమ నిరసన ర్యాలీ

- మెడికల్ కాలేజ్ లు ప్రవేటీకరణ ఆపాలి
- పేద ప్రజలకు ఇబ్బందులు కలగ చేస్తుంటే ఊరుకోము
- వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు



ప్రొద్దుటూరు, నవంబర్ 12 (వుదయం ప్రతినిధి) మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి బుధవారం మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆయన ఆధ్వర్యంలో మైదుకూరు రోడ్డు అన్వర్ థియేటర్ వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహం వద్ద నుంచి టిబి రోడ్డు లోని తహాసీల్దార్ ఆఫీసు వరకు వైఎస్ఆర్సీపీ నియోజవర్గ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి వైఎస్ఆర్సీపీ ప్రజా ఉద్యమ నిరసన ర్యాలీ సాగింది. అనంతరం తహాసీల్దార్ ఆఫీసు లో ఆర్ఐ కి మెడికల్ కాలేజ్ లు ప్రవేటీకరణ ఆపాలని వినతి పత్రం అందించారు. అనంతరం వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నియంతృత్వ పాలనా కలిగిన హిట్లర్, ముసోలిని వంటి వారు ప్రజా వ్యతిరేకత నిర్ణయాల తీసుకుంటారని, ఆ కోవకు చెందిన డిఎన్ఏ స్వభావంగాల వ్యక్తి చంద్రబాబు నాయుడు అని విమర్శించారు. గత ప్రభుత్వంలో 17 మెడికల్ కాలేజీలు అనుమతి తీసుకొని వచ్చి పేద ప్రజలకు అందుబాటులోకి తెచ్చే విధంగా జగన్మోహన్ రెడ్డి ఎంతో తాపత్రయపడితే కూటమి ప్రభుత్వం వేల కోట్లు దండుకోవడానికి ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ చేస్తూ పేద ప్రజలకు ఇబ్బందులు కలగ చేస్తుంటే చూస్తూ ఊరుకోమంటూ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మెడికల్ కాలేజీలకు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ రాష్ట్రం లో కోటి సంతకాల సేకరణ చేసి కూటమి ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత చర్యలపై గవర్నర్ కు అందజేస్తామని తెలిపారు.

### ఆత్మకూరు టిడిపి మండల స్థాయి క్లస్టర్లు, గ్రామస్థాయి బూత్ కమిటీల ప్రమాణ స్వీకారం. నాయకులకు కార్యకర్తలకు ఆహ్వానం.

ఆత్మకూరు నవంబరు 12 వుదయం ప్రతినిధిఆత్మకూరు మున్సిపాలిటీ పరిధి లో తెలుగుదేశం పార్టీ మండల, క్లస్టర్ స్థాయి, యూనిట్స్ స్థాయి, గ్రామస్థాయి మరియు బూత్ స్థాయిలో కమిటీ బాధ్యులుగా ఎంపికైన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు. నేడు అనగా 13. నవంబర్ 2025, ఉదయం 10.00 గంటలకు... ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో. త్రికోటేశ్వరరా కళ్యాణమండపం లో ఏర్పాటు చేసిన. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో.పాల్గొని పార్టీ ఆశయాలకు.పవిత్ర లక్ష్యాలకు.కట్టుబడే. ప్రమాణ కార్యక్రమం నిర్వహించేలా మంత్రివర్యులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి సూచనల మేరకు ఏర్పాటు చేయబడినది. కావున ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని అందరూ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా టిడిపి పార్టీ ఆఫీసు వర్గాలు తెలియజేశాయి .

## ఈనెల14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు



నెల్లూరు, నవంబర్ 12, వుదయం ప్రతినిధిఈ నెల 14 నుండి 20 వరకు 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లుజిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. బుధవారం నగరంలోని రేబాల వారి వీధిలో ఉన్నటువంటి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఈ వారోత్సవాల సందర్భంగా బాలల దినోత్సవం, పుస్తక ప్రదర్శన, కవి సమ్మేళనం, మహిళా సాధికారతపై చర్చా గోష్టి తదితర కార్యక్రమాలతోపాటు విద్యార్థినీ విద్యార్థులకు వివిధ విజ్ఞానదాయక పోటీలు నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్ రాజా తో కలసి జాతీయ గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు.

# బీబీసీకి ట్రంప్ షాక్.. అంతర్జాతీయ మీడియా దిగ్గజం బీబీసీ..



ఆ సమయంలో ట్రంప్ చేసిన ఓ ప్రసంగం ఇప్పుడు వివాదానికి దారి తీసింది. ముఖ్యంగా ట్రంప్ సుమారు గంటపాటు చేసిన ప్రసంగంలో కొంత భాగాన్ని బీబీసీ తన పనోరమ డాక్యుమెంటరీలో ప్రసారం చేసింది. అందులో ట్రంప్ ఆందోళనకారులను శాంతియుతంగా పోరాడాలని చెప్పినప్పటికీ.. "క్యాపిటల్ హిల్‌కు వెళ్తున్నాం. మీతోపాటు నేనూ అక్కడికి వస్తున్నా. మనం పోరాడదాం. ఘోరంగా పోరాడదాం'' అని చెప్పినట్లుగా బీబీసీ చూపించింది. దీంతో ట్రంప్ బీబీసీపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఎడిటింగ్ తప్పిదంపై తీవ్ర విమర్శలు, ట్రంప్

అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రసంగాన్ని తప్పుగా ఎడిట్ చేసి ప్రసారం చేసినందుకు గానూ తీవ్ర పరిణామాలను ఎదుర్కొంటోంది.ఇప్పటికీ బీబీసీ అధికారులు తమ తప్పు తెలుసుకుని క్షమాపణలు కోరారు. అంతటితో ఆగకుండా కొందరు అధికారులు తమ పదవులకు రాజీనామా చేశారు. అయినా ట్రంప్ కోపం ఏమాత్రం చల్లారలేదు. తమకు పరిహారంగా ఏకంగా బిలియన్ డాలర్లు (సుమారు రూ. 8,300 కోట్లు) చెల్లించాలని కోరుతూ.. బీబీసీకి లేఖ రాశారు. 2021 జనవరి 6వ తేదీన వాషింగ్టన్‌లోని క్యాపిటల్ హిల్‌పై దాడి జరిగిన విషయం అందరికీ తెలిసిందే. అయితే నుంచి రాజకీయ ఒత్తిడి పెరగడంతో.. ప్రభుత్వ నిధులతో నడిచే బీబీసీ సంస్థకు చెందిన డైరెక్టర్ జనరల్ టిమ్ డేవీ, న్యూస్ చీఫ్ టర్నెస్ డెబోరా వంటి ఉన్నతాధికారులు ఇప్పటికే తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ తప్పిదానికి బీబీసీ బహిరంగంగా క్షమాపణలు కూడా చెప్పింది. అయితే ఈ చర్యలు సరిపోవని పేర్కొన్న ట్రంప్ న్యాయ బ ందం.. తప్పుడు ప్రచారాలు చేసి ట్రంప్ పరువుకు భంగం కలిగించినందుకు గానూ బిలియన్ డాలర్ల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేసింది. దీనికి సమాధానం ఇవ్వడానికి శుక్రవారం వరకు గడువు కూడా విధించినట్లుగా తెలుస్తోంది.

## ఇస్లామాబాద్ దాడికి కారణం భారత్..

పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో జిల్లా కోర్టు ముందు ఆత్మహుతి దాడి జరిగి 12మంది మరణించిన ఘటన ఆ దేశంలో తీవ్ర భద్రతా ఆందోళనలను రేకెత్తించింది. ఈ దుర్ఘటన జరిగిన కొద్ది గంటల్లోనే.. పాకిస్తాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ సంచలన ఆరోపణలకు తెర తీశారు. ఈ దాడి వెనుక భారత్ హస్తం ఉందని సాక్ష్యాధారాలు లేకుండానే తీవ్ర ఆరోపణలు గుప్పించారు. పాకిస్తాన్ ప్రభుత్వ వార్తా సంస్థ అయిన ఏపీపీ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఇస్లామాబాద్ కోర్టు వద్ద జరిగిన కారు పేలుడు దాడికి, ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దు సమీపంలోని వానా నగరంలో ఉన్న కేడెట్ కాలేజీపై జరిగిన దాడికి భారత్ ప్రేరేపిత ఉగ్రవాద ప్రాక్సీలే కారణమని ఆయన తీవ్ర ఆరోపలు చేశారు. పాకిస్తాన్‌ను అస్థిరపరచాలనే లక్ష్యంతో భారత్ చేపడుతున్న ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదానికి ఈ దాడులు కొనసాగింపు అనిపేర్కొన్నారు.అఫ్ఘనిస్థాన్‌భూభాగం నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తున్న తాలిబన్ నెట్‌వర్క్ అమాయక పిల్లలపై కూడా దాడి చేసిందని ఆరోపించారు. భారత ఆశ్రయం కింద అఫ్ఘానిస్థాన్ గడ్డపై నుంచి జరుగుతున్న ఈ దాడులను ఎంత ఖండించినా తక్కువేనని షరీఫ్ నిరాధార ఆరోపణలు చేశారు.

# వారోత్సవాలకు ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుకు ఆహ్వానం

గోపాలపురం,నవంబర్ 12(ఎ.ఎం.ఎస్):నల్లజర్లడా.బి.ఆర్.అంబేద్కర్‌స్మారకగ్రంథాలయం 58వజాతీయగ్రంథాలయోత్సవాలు ఈనెల 14నుండి 20వరకు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో,గ్రంథాలయం అభివృద్ధి కమిటీ చైర్మన్ గుదే సుశీల,గ్రంథాలయం అధికారిణి అన్నంరెడ్డి వెంకటరమణ, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజును బుధవారం కలిసి వారోత్సవాలకు రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు తాతిన సత్యనారాయణ, సొసైటీ చైర్మన్ రావూరి రమణ కూడా పాల్గొన్నారు.

## దేవరపల్లిలో రహదారిపై చెత్త కుప్పలు, ప్రజల ఇక్కట్లు

రాజమండ్రి, నవంబర్ 12(ఎ.ఎం.ఎస్): దేవరపల్లి ప్రధాన రహదారి వద్ద, ముఖ్యంగా వినాయకుడి గుడి సెంటర్ వద్ద చెత్త కుప్పలు పేరుకుపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పందులు, కుక్కలు చెత్తను చెల్లాచెదురు చేస్తున్నాయని, దుర్గంధం వెదజల్లుతోందని ప్రజలు వాపోతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో అధికారులు వెంటనే స్పందించి చెత్తను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

## వైసీపీ భారీ ర్యాలీ:

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన

తుని, నవంబర్ 12(ఎ.ఎం.ఎస్): కాకినాడ జిల్లా తుని పట్టణంలో మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి దాడిశెట్టి రాజా ఆధ్వర్యంలో వైసీపీ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ నిర్వహించింది. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం జరిగిన ఈ ర్యాలీలో, 17 ప్రభుత్వ కళాశాలలను ప్రైవేటు పరం చేసేందుకు సీఎం చూస్తున్నారని, ఇది వైద్య విద్యను పేదలకు దూరం చేస్తుందని దాడిశెట్టి రాజా ఆరోపించారు.

దక్షిణ మధ్య రైల్వే

మమ్మల్ని @ SCRailwayIndia అనుసరించండి
ద.మ.రైల్వేలోని టెండరు ప్రకటన వివరాలను మా వెబ్‌సైట్
www.scr.indianrailways.gov.in పై చూడగలరు

బహిరంగ ఇ-టెండరు ప్రకటన నం.
B/E.EGS/14/2025-26, తేది: 08.11.2025

PUB/1414

భారత రాష్ట్రపతి తరఫున దిగువ పనుల కొరకు దిగువ సంతకందారుచే దిగువ తెలిపిన తేదీన 15.00 గం.ల వరకు ఇ-టెండర్లు కోరుచున్నారు.

1. టెండరు నం: B/E.29/I/EGS/23/25-26, తేది: 08.11.2025 పని పేరు: BZA డివిజన్: 32 ట్రాక్ మెషీన్ సైడింగ్ స్టేషన్ల కొరకు BZA డివిజన్‌పై ట్రాక్ మెషీన్ సైడింగ్ కొరకు లైటింగ్ ఏర్పాట్లు & విద్యుత్ సరఫరా – ఎలక్ట్రికల్ ఏర్పాట్లు. పూర్తి చేయు కాలం: 5 నెలలు, టెండరు విలువ: రూ. 4,80,42,454.48/-, బయానా/బిడ్ సెక్యూరిటీ: రూ. 3,90,200/-, టెండరు డాక్యుమెంట్ వ్యయం: లేదు, ముగింపు తేది: 1.12.2025.

1. టెండరు నిబంధనలు / ఇతర వివరాలు అనగా పూర్తి పని పేరు వివరాలు, పైన పేర్కొన్న ఇదేతరహా పని స్వభావం, అర్హతా ప్రమాణాలు మొదలైనవి వెబ్‌సైట్ "www.ireps.gov.in" లో ప్రచురితమైన టెండరు డాక్యుమెంట్లలో లభించును.
2. ఏదైన టెండరు కోసం ఏవైన మార్పులను/సవరణలను గమనించడానికి టెండరు ముగింపు తేదీలోగా వెబ్‌సైట్ "www.ireps.gov.in"ను దర్శించవలసిందిగా కాబోరు టెండరుదారులకు సూచించడమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఎలక్ట్రికల్), విజయవాడ

ఇ-టెండరు ప్రకటన నం.
477/DRM/W/GNT

PUB/1415

దిగువ సంతకందారు దిగువ పనుల కొరకు 09.12.2025న 15.30 గం.వరకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

1. టెండరు ఐడి: 2822 Sr DEN/DEN: వెస్ట్ పని వివరణ: ADEN/West/GNT అధికారిక పరిధిలో (SSE/P.Way/GNT, NLPD, VKN సెక్షన్ల క్రింద) (ట్రాక్ పోర్షన్) వివిధ యార్డుల వద్ద ప్రతిపాదిత భద్రతా సంబంధిత యార్డ్ అభివృద్ధి & స్థాయి పెంపుదల పనులు. సుమారు విలువ: రూ. 4,78,17,077/-, బిడ్ సెక్యూరిటీ : రూ. 3,89,100/-.

2. టెండరు ఐడి: 2823, Sr DEN/DEN : వెస్ట్, పని వివరణ: ADEN/West/GNT అధికారిక పరిధిలో భద్రతా సంబంధిత యార్డ్ అభివృద్ధి మరియు స్థాయి పెంపుదల పనులలో భాగంగా లాంగిట్యూడినల్ డ్రెయిన్లు, క్రాస్ డ్రెయిన్లు, మక్ డిస్పోజల్ నిర్మాణం, శాండ్ హంపులకు మరమ్మతులు మరియు ఇతర సివిల్ పనులు. సుమారు విలువ: రూ. 4,32,63,571/-, బిడ్ సెక్యూరిటీ: రూ. 3,66,300/-.

3. టెండరు ఐడి: 2824 Sr DEN/DEN: వెస్ట్, పని వివరణ: యార్డ్ అభివృద్ధి మరియు స్థాయి పెంపుదల పనులలో భాగంగా జీఎన్‌టి యార్డ్ అప్రాన్ లైన్లలో పిఎస్‌సి స్లీపర్స్‌కు ప్రతిపాదిత మరమ్మతులు. సుమారు విలువ: రూ. 3,45,80,802/-. బిడ్ సెక్యూరిటీ: రూ. 3,22,900/-.

4. టెండరు ఐడి: 2825 Sr DEN/DEN: West పని వివరణ: ADEN/NDL అధికారిక పరిధిలో (SSE/P.Way/MRK, GID, NDL (G) సెక్షన్ల క్రింద) (ట్రాక్ పోర్షన్) వివిధ యార్డుల వద్ద ప్రతిపాదిత భద్రతా సంబంధిత యార్డ్ అభివృద్ధి & స్థాయి పెంపుదల పనులు. సుమారు విలువ: రూ. 2,53,48,654/-, బిడ్ సెక్యూరిటీ : రూ. 2,76,800/-.

5. టెండరు ఐడి: 2826, Sr DEN/DEN : వెస్ట్, పని వివరణ: ADEN/NDL అధికారిక పరిధిలో భద్రతా సంబంధిత యార్డ్ అభివృద్ధి మరియు స్థాయి పెంపుదల పనులలో భాగంగా లాంగిట్యూడినల్ డ్రెయిన్లు, క్రాస్ డ్రెయిన్లు, మక్ డిస్పోజల్ నిర్మాణం, శాండ్ హంపులకు మరమ్మతులు మరియు ఇతర సివిల్ పనులు. సుమారు విలువ: రూ. 1,92,59,840/-, బిడ్ సెక్యూరిటీ: రూ. 2,46,300/-.

6. టెండరు ఐడి: 2827, Sr DEN/DEN : నార్త్, పని వివరణ: గుంటూరు డివిజన్: సత్తెనపల్లి స్టేషన్ వద్ద స్టాఫ్‌క్వార్టర్లు Ty-II (10 యూనిట్లు) నిర్మాణం. సుమారు విలువ: రూ. 2,94,14,706/-, బిడ్ సెక్యూరిటీ: రూ. 2,97,100/-

1. ఇ-బిడ్ల ఆన్‌లైన్ దాఖలుకు ఆఖరి తేది: 09.12.2025న 15.30 గం.వరకు. సవివరమైన సమాచారం కొరకు వెబ్‌సైట్ www.ireps.gov.in కు లాగిన్ కాగలరు.
2. ఏదేని తదుపరి సమాచారం/సవరణ ఇ-పోర్టల్ www.ireps.gov.in ద్వారా మాత్రమే తెలియజేయబడుతుంది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (పనులు) గుంటూరు

ఇ-టెండరు కోరుతూ ప్రకటన
(https://ireps.gov.in ద్వారా)

PUB/1417

భారత రాష్ట్రపతి తరఫున CE/ C/ VI/ SC కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్, S.C. రైల్వే, సికింద్రాబాద్ వారు దిగువ తెలిపిన పనుల కోసం ఇ-టెండరు కోరుచున్నారు:

1. NIT No.: PSS 03-CAO-C-SC-2025 తేది: 04.11.2025, పని పేరు: SCR కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్ - దక్షిణ మధ్య రైల్వే గుంటూరు డివిజన్‌లోని నడికుడి మరియు శ్రీకాళహస్తి మధ్య కొత్త BG లైన్ నిర్మాణం కొరకు మేనేజ్‌మెంట్ సర్వీసులను అందించడానికి అథారిటీ ఇంజినీర్ నియామకం. అంచనా వ్యయం: రూ.28,12,06,400.00 బయానా: రూ. 15,56,000.00 పూర్తిచేయు కాలం: 48 (నలభై ఎనిమిది) నెలలు తెరుచు తేది: 29.12.2025న 15:00 గం.

(i) బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కోసం https://ireps.gov.in వెబ్‌సైట్‌కు లాగిన్ కావలెను.
(ii) టెండరుదారు టెండరు ముగింపు కాలం అయినట్టి సదరు పదిహేను రోజుల కాలం లోగా మాత్రమే వారి ఆఫర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చేయవలెను.
(iii) టెండరుదారు ఏదేని సవరణ (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడును) కోసం టెండరు దాఖలు ప్రారంభ కాలం తేదీ వరకు గమనించవలెను.

చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్/ నిర్మాణం/ సికింద్రాబాద్

A1803

తదుపరి టెండరు నిబంధనలు/ వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు దర్శించండి వెబ్‌సైట్ : https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in

## సుంకాలను వ్యతిరేకించే వారు మూర్ఖులు

తన సుంకాల విధానాన్ని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గట్టిగా సమర్థించుకున్నారు. సుంకాలను వ్యతిరేకించే వారిని మూరు?లుగా అయన అభివర్ణించారు. అమెరికా అత్యంత బలమైన, సంపన్న దేశంగా ఆవతరించడానికి సుంకాలు ఉపకరించాయని చెప్పారు. టారిఫ్‌ల ద్వారా అమెరికాకు అనేక ట్రిలియన్ డాలర్లు సమకూరుతున్నాయని అంటూ ఒక్కో అమెరికన్‌కు రెండు వేల డాలర్ల డివిడెండ్ ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు ఆయన ఆదివారం తన ట్రూత్ సోషల్ వేదికలో ఓ పోస్ట్ పెట్టారు. తన నాయకత్వంలో అమెరికా ప్రపంచంలో అత్యంత సంపన్నమైన, గౌరవనీయ దేశంగా మారిందని ఆయన చెప్పుకొచ్చారు. దేశంలో ఇప్పుడు దాదాపుగా ద్రవ్యోల్బణం అనేదే లేదని, స్టాక్ మార్కెట్ రికార్డు స ష్టించిందని తెలిపారు. 'ఉద్యోగులకు వేతనాలు భారీగా లభిస్తున్నాయి. పదవీ విరమణ ప్రయోజనాల నిమిత్తం వారు తమ జీతంలో కొంత భాగాన్ని పొదుపు, మదుపు చేస్తున్నారు. దీనివల్ల పన్ను ప్రయోజనాలు చేకూరుతాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా పొదుపు జరుగుతోంది. సుంకాల ద్వారా దేశానికి అనేక ట్రిలియన్ డాలర్లు వచ్చి పడుతున్నాయి. దీంతో మనకున్న 37 ట్రిలియన్ డాలర్ల అప్పును త్వరలోనే తీర్చడం మొదలు పెడతాం' అని ట్రంప్ వివరించారు. అమెరికాలోకి రికార్డు స్థాయిలో పెట్టుబడులు వస్తున్నాయని, దేశవ్యాప్తంగా ప్లాంట్లు, ఫ్యాక్టరీల సంఖ్య పెరుగుతోందని చెప్పారు. అధిక ఆదాయం పొందుతున్న వారు మినహా దేశంలోని ప్రతి ఒక్కరికీ రెండు వేల డాలర్ల చొప్పున అందజేస్తానని హామీ ఇచ్చారు. అయితే ప్రతిపాదిత చెల్లింపులపై ట్రంప్ ఎలాంటి వివరాలు ఇవ్వలేదు.

### భారీగా పతనమైన ధరలు

న్యూఢిల్లీ: దేశంలో ఉల్లి ధరలు ఊహించని స్థాయిలో పతనమవ్వడంతో ఉల్లిరైతులు కన్నీరు పెడుతున్నారు. వేలు, లక్షల రూపాయల పెట్టుబడితో ఉల్లిని సాగు చేస్తే.. తీరా పంట చేతికి వచ్చే సమయానికి ధర భారీగా పడిపోవడంతో ఆందోళన చెందుతున్నారు. ఉల్లి, వెల్లుల్లికి కనీస మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. మధ్యప్రదేశ్ లోని మాల్వా ప్రాంతంలో పాత, కొత్త ఉల్లిపాయల నిల్వలు ఒకేసారి మార్కెట్ కు అమ్మకానికి రావడంతో.. ఉల్లి ధర అమాంతం పడిపోయింది. 6 నెలలుగా ఉల్లి ఉత్పత్తులను నిల్వ చేసినా.. మద్దతు ధర రాకపోవడంతో ఆవేదన వ్యక్తం చేశారు. రత్లాం వ్యవసాయ ఉత్పత్తి మార్కెట్లో ఉల్లి ధర సగటున క్వింటాలుకు కేవలం రూ.600గా నమోదవ్వగా.. కనీస మద్దతు ధర రూ.200కు పతనమైంది. దీని ప్రకారం కిలో ఉల్లి ధర మంగళవారం (నవంబర్ 11) రూ.2 –రూ.6 మధ్య ఉన్నాయి. ఈ ధర బుధవారానికి రూ.1కి పడిపోవడంతో రైతులు ఉల్లిపంటను అమ్మడం కంటే పడేయటం మేలంటున్నారు. కనీస మద్దతు ధర ఇవ్వాలని లేదంటే.. ఆత్మహత్యే శరణ్యమంటూ రైతులు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు. ఓ రైతు 30 క్వింటాళ్ల ఉల్లిపాయలను మార్కెట్కు ఒక ట్రాక్టర్ లో తరలించగా దానికి రూ.2000 చెల్లించానని, ఫలితంగా తనకు ఒక క్వింటా ఉల్లికి రూ.250చొప్పున రూ.7500 మాత్రమే వచ్చాయని వాపోయాడు. కానీ.. ప్రస్తుతం మధ్యప్రదేశ్ రిటైల్ మార్కెట్లో కిలోఉల్లి రూ.15 వరకూ ఉండగా.. హోల్ సేల్ మార్కెట్లలో రూ.10 గా ఉంది.

# దేశ రాజకీయ రంగం నుంచి అతి మితవాదం అదృశ్యం



దేశ రాజకీయ రంగం నుంచి అతి మితవాదం పూర్తిగా అదృశ్యమైందని వెనిజులా అధ్యక్షుడు నికొలస్ మదురో వ్యాఖ్యానించారు. ఇకపై దేశంలో అతి మితవాదం చురుకైన రాజకీయ శక్తిగా వుండబోదని చెప్పారు. సామ్రాజ్యవాదం నుండి ఎదురయ్యే ముప్పులు, బెదిరింపులను ఎదుర్కొనడమే మితవాదులకు మిగిలిన పని అని ఆయన వ్యాఖ్యానించారు. సమగ్ర బొలివారియన్ బేస్ కమిటీలు (సీబీబీఐ) ఏర్పాటు సమావేశం సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. యునైటెడ్ సోషలిస్టు పార్టీ ఆఫ్ వెనిజులా (పీఎస్‌యూవీ) సభ్యులు ఈ సమావేశానికి హాజరయ్యారు. వెనిజులా ప్రజలు ఎల్లప్పుడూ శాంతినే కోరుకుంటారని ఆయన పునరుద్ఘాటించారు. ఈ భావనను వీధుల్లోకి, సోషల్ మీడియాలోకి, దేశ, అంతర్జాతీయ వేదికలపైకి తీసుకెళ్ళాల్సిందిగా ఆయన ప్రజలను కోరారు. అప్పుడే ప్రతిపక్షాల అసలు ఉద్దేశాలు బహిర్గతమవుతాయన్నారు. ''మనం నిజాయితీగా మాట్లాడుకుందాం. ఆ అతి మితవాద శక్తులకు మిగిలిందేమిటి? బాంబు దాడులు జరపాలంటూ కేకలు, అమాయకులైన ప్రజలను హతమార్చాలంటూ నినాదాలు ఇవేగా వారికి మిగిలింది? అని మదురో ప్రశ్నించారు. ఇటువంటి అతి మితవాద శక్తులకు అంతర్గతంగా ఎలాంటి రాజకీయ శక్తి లేదన్నారు. అలాగే వారికి సామాజిక లేదా నైతిక బలం కూడా లేదన్నారు. వారికి నాయకత్వం కూడా లేదన్నారు. ఇటువంటి బూటకపు, క్రిమినల్ ఫాసిజం మళ్లీ తలెత్తకుండా మనం చర్యలు తీసుకోవాలని మదురో పిలుపిచ్చారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు



చత్తీస్‌గఢ్: ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. బీజాపూర్ జిల్లాలోని దట్టమైన అటవీ ప్రాంతంలో మంగళవారం భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన భీకర ఎదురుకాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మ తి చెందారు. ఈ ఆపరేషన్ మావోయిస్టుల కార్యకలాపాలను అణచివేయడంలో కీలక ముందడుగు అని పోలీసు అధికారులు వెల్లడించారు.పక్కా నిఘా సమాచారంతో ఈ ఆపరేషన్ ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. బీజాపూర్, దంతెవాడ జిల్లాల డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ బ ందాలు సంయుక్తంగా అడవుల్లోకి వెళ్లాయి. ఉదయం 10 గంటల సమయంలో భద్రతా బలగాలను గమనించిన మావోయిస్టులు కాల్పులు ప్రారంభించగా, బలగాలు దీటుగా ఎదురుకాల్పులు జరిపాయి. సాయంత్రం వరకు కాల్పులు అడపాదడపా కొనసాగాయి.ఈ ఘటనలో ఇప్పటివరకు ఆరుగురు మావోయిస్టుల మ తదేహాలను స్వాధీనం చేసుకున్నామని బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ ధ వీకరించారు. ఘటనా స్థలం నుంచి ఇన్సాస్ రైఫిల్స్, స్టెన్ గన్స్, .303 రైఫిల్స్‌తో పాటు భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు. మావోయిస్టుల యూనిఫాంలు, కమ్యూనికేషన్ పరికరాలు, విప్లవ సాహిత్యం పుస్తకాలు కూడా లభించాయని తెలిపారు.ఈ ఆపరేషన్‌పై బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ స్పందించారు.ప్రస్తుతం మావోయిస్టు సంస్థ నాయకత్వం, దిశానిర్దేశం లేకుండా నైతికంగా దెబ్బతింది. కేవలం అబూజ్‌మఢ్ అడవుల్లోని కొన్ని ప్రాంతాలకే వారి ఉనికి పరిమితమైంది. నిఘా ఆధారిత ఆపరేషన్ల విజయానికి ఇది నిదర్శనం అని ఆయన వ్యాఖ్యానించారు. తప్పించుకున్న మావోయిస్టులు పొరుగు జిల్లాల్లోకి ప్రవేశించకుండా అదనపు బలగాలను మోహరించి, అడవులను జల్లెడ పడుతున్నామని ఆయన తెలిపారు.

# ఢిల్లీ పేలుడులో అసలు సూత్రధారి లేడీ డాక్టర్

న్యూఢిల్లీ: నవంబరు 10న హర్యానాలోని ఫరీదాబాద్‌లో భారీ ఎత్తున్న పేలుడు పదార్థాలు లభ్యమైన ఘటనలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. జమ్మూ కశ్మీర్‌కు చెందిన అదీల్ అహ్మద్ రథర్, ముజామిల్ షకీల్‌లను అరెస్ట్ చేసిన పోలీసులు.. 2,900 కిలోల పేలుడు పదార్థాలు, ఆయుధాలను స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ కేసులో లక్నోకు చెందిన షహీనా షాహిద్ అనే మహిళా వైద్యురాలిని అరెస్ట్ చేశారు. పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాద సంస్థ జైషే మహమ్మద్ భారత్‌లో మహిళా విభాగం ఏర్పాటు, నియామకాల్లో డాక్టర్ షహీనా కీలక పాత్ర పోషించినట్టు ఢిల్లీ పోలీసు వర్గాలు వెల్లడించాయి. డాక్టర్ షహీనాకు జైషే మహిళా విభాగం 'జమాత్ ఉల్ మొమినాత్' భారత్ చీఫ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నాయి. పాక్‌లో ఈ విభాగానికి మసూద్ అజార్ సోదరి సాదియా అజార్ చీఫ్‌గా వ్యవహరిస్తోంది. ఢిల్లీ పేలుడులో ఆమె కూడా కీలకంగా వ్యవహరించినట్టు సమాచారం. అధికారులు తెలిపిన ప్రకారం డాక్టర్ షహీనా షాహీద్ లక్నోలోని లాల్ బాగ్‌కు చెందినవారు. ఫరీదాబాద్‌లోని జైషే ఉగ్ర కుట్ర భగం చేసిన తర్వాత ఆమెను అదుపులోకి తీసుకున్నారు. దాడులకు నిధులు, ఉగ్రవాద ఆపరేషన్లను సులభతరం చేయడానికి కీలకంగా వ్యవహరించినట్టు భావిస్తున్నారు. షహీనాకు చెందిన కారులోనే ఏకే–47 రైఫిల్ స్వాధీనం చేసుకున్నారు. అల్–ఫలాV యూనివర్సిటీలో పనిచేస్తోన్న షహీనాకు.. కశ్మీర్ డాక్టర్ ముజామిల్ గనారు అలియాస్ ముసైబ్‌తో సన్నిహిత సంబంధాలు ఉన్నట్టు తెలిసింది. ఫరీదాబాద్‌లో అతడు అద్దెకు తీసుకున్న రెండు గదుల నుంచి 2,900 కిలోల పేలుడు పదార్థాలు లభ్యం కావడం ముజామిల్‌ను అరెస్ట్ చేశారు. జమ్మూ కశ్మీర్‌లోని పుల్వామాలో కోయిల్‌కు చెందిన ముజామిల్ అల్ ఫలాV యూనివర్సిటీలో వైద్యుడిగా పనిచేస్తున్నారు. శ్రీనగర్‌లో సైనికులను హెచ్చరిస్తూ జైషే మహమ్మద్‌కు మద్దతుగా పోస్టర్లు అతికించిన కేసులో జమ్మూ కశ్మీర్ పోలీసులు అతడ్ని అరెస్ట్ చేయడంలో ఉగ్రకుట్ర వెలుగులోకి వచ్చింది. రైఫిల్, పిస్టల్, పేలుడు పదార్థాలను దాచిపెట్టిన కారును షహీనాదిగా దర్యాప్తు అధికారులు గుర్తించారు. విచారణలో అతడు ఇచ్చిన సమాచారం ఆధారంగా అమ్మోనియం నైట్రేట్‌గా భావిస్తోన్న 350 కిలోల పేలుడు సామాగ్రి, 20 టైమర్లు, ఇతరు అనుమానిత వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

# 'ఫ్లెష్' పుస్తకానికి బుకర్‌ప్రైజ్



కెనడియన్–హంగరియన్–బ్రిటిష్ రచయిత డేవిడ్ సలై ప్రతిష్టాత్మక బుకర్ ప్రైజ్ గెలుపొందారు. తన రచించిన 'ఫ్లెష్' నవలకుగానూ ఈ అవార్డు దక్కింది. సుదీర్ఘంగా సాగే ఒక సాధారణ వ్యక్తి కథ ఇది. ఈ నవల ప్రత్యేక ఏంటంటే రచయిత కొన్ని లైన్ల మధ్య ఖాళీ ఉంచాడు. పాఠకుడు ఆ వ్యక్తికి లోతైన భావాలు, సంఘర్షణలు ఊహించాల్సి ఉంటుంది. అయితే ఆ ఖాళీలు వ్యక్తి జీవితంలో ఏం జరిగి ఉంటుందో తెలిసేలా సులభంగానే రచయిత రూపకల్పన చేశారు. 51 ఏండ్ల డేవిడ్ సలై తుదిపోరులో ఐదుగురు పోటీదారులను అధిగమించి బుకర్ ప్రైజ్‌కు ఎంపికయ్యారు. దీంతో అవార్డు గెలుచుకున్న డేవిడ్‌కు రూ.50,000 పౌండ్లు దక్కనున్నాయి. మొత్తం 153 నవలలు ఈ ప్రైజ్ కోసం పోటీ పడగా ఐరిష్ రచయిత రాడీ డోయల్, సారా జెస్సీకా పార్కర్‌లతో కూడిన న్యాయనిర్ణేతలు డైవిడ్ రాసిన 'ఫ్లెష్'ను ఎంపిక చేశారు. ఇందుకోసం జడ్జిలు ఐదుగంటలు సమావేశమయ్యారు. అనంతరం ఏకగ్రీవంగా దీన్ని ఎంపిక చేశారు. అవార్డు ప్రకటించిన అనంతరం న్యాయనిర్ణేత రాడీ డోయల్ మాట్లాడుతూ.. జీవించడం, జీవితానికి సంబంధించిన వింత గురించి 'ఫ్లెష్' పుస్తకం చెబుతుందని పేర్కొన్నారు. ఆంగ్లంలో రాసిన నవలలకు ఏటా బుకర్ ప్రైజ్ ప్రకటిస్తారు. 1969 నుంచి దీన్ని ప్రదానం చేస్తున్నారు. కేవలం ఆంగ్లంలో రాసిన నవలలకే ప్రకటిస్తారు. ఇతర భాషల్లో రాసి ఆంగ్లంలోకి అనువాదమైన నవలలకు ఇంటర్నేషనల్ బుకర్ పురస్కారాన్ని ప్రకటిస్తారు. అయితే యూకే, ఐర్లాండ్ దేశాల్లో ఈ నవలలు పబ్లిష్ అయితేనే ఎంపిక చేస్తారు. కన్నడ రచయిత్రి బాను ముస్తాక్ ఈఏడాది ఇంటర్నేషనల్ బుకర్ ప్రైజ్ గెలుచుకున్నారు. 'హార్ట్ ల్యాంప్' అనే చిన్న కథల సంకలనానికి గాను ఆమెను ఇది వరించింది.

# 'సర్'కు వ్యతిరేకంగా ఆగ్రహ జ్వాలలు




చెన్నై: ఎన్నికల కమిషన్ తమిళనాడులో చేపట్టిన ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను నిరసిస్తూ పాలక డిఎంకె, దాని మిత్రపక్షాలు మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శనలు నిర్వహించాయి. నిజమైన ఓటర్లను ముఖ్యంగా మైనారిటీ కమ్యూనిటీలకు, ఎస్‌సి, ఎస్‌టిలకు చెందిన వారిని తొలగించే ఉద్దేశ్యంతోనే ఎస్ఐఆర్ చేపట్టారని ఆ పార్టీలు విమర్శించాయి. అనవసరమైన తొందరపాటుతో ఎన్నికల కమిషన్ ఈ ప్రక్రియను నిర్వహిస్తోందని వారు విమర్శించారు. ఎస్ఐఆర్‌ను నిలువరించడం మనకు అత్యంత ప్రాధాన్యత కలిగిన కర్తవ్యమని ముఖ్యమంత్రి, డిఎంకె అధ్యక్షుడు ఎం.కె.స్టాలిన్ వ్యాఖ్యానించారు. 'ఒకవైపు ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన ఓటు హక్కును లాక్కునే ప్రమాదం పొంచి వున్నందున ఆ ముప్పునకు వ్యతిరేకంగా చట్టబద్ధమైన, కిందిస్థాయి పోరాటం జరుగుతుంది. మరోవైపు, ఇప్పటికే ప్రారంభమైన ఎస్ఐఆర్ ప్రక్రియలో అవకతవకలను నివారించేందుకు వార్ రూమ్, హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశాం.'' అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. మదురైలో జరిగిన నిరసనల్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి.షణ్ముగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానిక అన్నాడిఎంకె కౌన్సిలర్ ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశారని చెప్పారు. సిపిఎం నేతల్లో ఒకరు దీని గురించి ఆయనను ప్రశ్నించగా, బూత్ లెవల్ ఆఫీసర్ (బిఎల్ఓ) నుండి తనకు ఈ ఫారాలు అందాయని చెప్పారన్నారు. ఆ ఫారాలను ఆయన ఇచ్చినా వాటిని ఎలా పూర్తి చేయాలో ఆయనకు తెలియదని షణ్ముగం చెప్పారు. ఇదంతా బిజెపి రహస్య ప్రణాళిక అని న్యాయ శాఖ మంత్రి ఎస్.రఘుపతి విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి, అన్నాడిఎంకె నేత కె.పళనిసామి ఎస్ఐఆర్ ద్వారా సిఎఎను రూపొందించేందుకు బిజెపి ప్రభుత్వానికి సాయపడుతున్నారని విమర్శించారు. దీనివల్ల తమ పార్టీకి కూడా లాభం వుంటుందని వారు భావిస్తున్నారని వ్యాఖ్యానించారు. కేవలం ప్రతిపక్షాలు పాలిస్తున్న రాష్ట్రాల్లోనే ఎస్ఐఆర్‌ను ప్రారంభించారని డిఎంకె నేత పొన్ముడి విమర్శించారు.

# సంపాదకీయం

## అందరికీ నాణ్యమైన విద్య అందేనా!

సమాజంలో విద్య ప్రాధాన్యతను, ఆవశ్యకతను గుర్తించిన పేద, మధ్య తరగతి బడుగువర్గాలు తమ పిల్లలను చదువుకోసం పంపేక్రమం వేగవంత మయ్యే సమయానికి దేశవ్యాప్తంగా విద్యారంగంలో ప్రయోగాల క్రమం మొదలైంది. తొంభయ్యవ దశకంలో నూతన ఆర్థిక విధానాలు, సరళీకరణ విధానాలు ఊపందుకోవడంతో ఖండాంతర ఆర్థిక సహాయం, ప్రపంచ బ్యాంకు నిబంధనలతో 'ఆపరేషన్ బ్లాక్‌బోర్డు,' 'అందరికీ చదువు', 'అందరూ చదవాలి-అందరూ ఎదగాలి' లాంటి అందమైన నినాదాలతో ఆకర్షించింది. ఎపెప్, డిపెప్, యస్‌యస్ఏ, ఆర్‌యంయస్ఏ, లాంటి ప్రాజెక్టులతో పాలక వర్గాలు, ప్రభుత్వ విద్యను ప్రయోగాల పుట్టగా మార్చడమే కాక కేంద్ర బిందువైన ఉపాధ్యాయుడిని నిమిత్తమాత్రుడిని చేశాయి. ఈ పరిస్థితులు కార్పొరేట్ శక్తులకు మంచి అవకాశాన్ని కల్పించినట్లయింది. 'రేపు మీ పిల్లలు డాక్టర్లు, ఇంజినీర్లు కావాలంటే మా పాఠశాలల్లో చేర్చండి' అంటూ ఊరిస్తూ మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి దాకా తమ పిల్లలను ప్రయివేటు బాటపట్టే పరిస్థితులు కల్పించారు. ఇక ఉన్నత వర్గాలకోసమైతే మొత్తం పాఠశాల భవనం ప్రాంగణం చలువ పందిళ్లు, ఎయిర్ కండిషన్డ్‌లతో 'స్టార్' 'గ్లోబల్' స్కూళ్లు వెలిసినవి. నేడు హైద్రాబాద్ నగరంలో 5వ తరగతి విద్యార్థికి సంవత్సరానికి 5 లక్షలు, 8వ తరగతి విద్యార్థికి 8.5 లక్షల చొప్పున వార్షిక ఫీజు వసూలు చేసే ప్రయివేటు స్కూళ్లు ఉన్నాయంటే నమ్మశక్యం కాకున్నా, నమ్మి తీరాల్సిందే! ఇక తక్కువ ఆదాయమున్న వర్గాలు సైతం అప్పు సప్పుతోనైనా చదివించుకోగలిగే స్కూళ్లను వెతుక్కోవడంతో ప్రయివేటు పాఠశాలలు లేని మండల కేంద్రాలు, ఓ మోస్తరు పెద్ద గ్రామ పంచాయతీలు వెతికినా దొరకని పరిస్థితిగా మారింది. ప్రభుత్వ పాఠశాలల్లో 2014-15లో 24.85 లక్షల విద్యార్థులుండగా, పదేండ్లలో ఆ సంఖ్య పదహారు లక్షలకు తగ్గింది. అదే ప్రయివేటులో 31.17 లక్షల నుండి 36.26 లక్షలకు పెరిగింది. ఇరుకు గదులు, అపార్ట్‌మెంట్‌లలోకి చేరిన పాఠశాలలు, పట్టణాల్లోనైతే గల్లీ గల్లీకో స్కూల్ చందంగా మారింది. ఇదే సందర్భంలో సబ్బండ వర్గాల ఆకాంక్షలతో ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రంలో దశాబ్దకాలంపాటు కె.జి. నుంచి పి.జి. వరకు అందరికీ ఒకేవిధమైన విద్య నూతన ప్రభుత్వ లక్ష్యమంటూ గొప్పగా ఊరించి ఎంతటి నిర్లక్ష్యానికి గురైందో ఇది వరకే చాలాసార్లు చెప్పు కున్నాం. ఆ నిర్లక్ష్యం, పర్యవాసానాలకు చికిత్స చేయడమే లక్ష్యంగా ఇచ్చిన హామీలను ప్రజలు విశ్వసించి నూతన ప్రభుత్వానికి అవకాశమిచ్చినారన్నది వాస్తవం. కానీ, నూతన ప్రభుత్వం వచ్చి రెండేండ్లవుతున్నా విద్యారంగం ఉదాసీనత నుండి ఇంకా బయట పడలేదు. సమాజాభివృద్ధికి విద్య మూల స్తంభంలాంటిదని చెపుతూనే అవసరమైన కనీస నిర్మాణాత్మక చర్యల విషయంలో కూడా నిర్లిప్త వైఖరి కొనసాగుతున్నది. విద్యారంగంలో సంస్కరణలకోసం రాష్ట్ర ప్రభుత్వం గతేడాది సెప్టెంబర్‌లో రిటైర్డ్ ఐఏయస్ అధికారి ఆకునూరి మురళి నేతృత్వంలో ప్రాథమిక స్థాయి నుండి విశ్వవిద్యాలయం స్థాయి వరకు నాణ్యమైన విద్య లక్ష్యంగా అవసరమైన సంస్కరణలతో ఒక సమగ్ర విధాన రూపకల్పనకోసం 'తెలంగాణ విద్యా కమిషన్' ఏర్పాటు చేయబడిరది. ఈ కమిషన్ ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాలు, విద్యావేత్తలు తదితర గ్రూపులతో విస్తృత చర్చల ద్వారా చేసిన అభిప్రాయసేకరణతో ఏప్రిల్ 2025లో ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. ఈలోగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధమైంది. అద్దె భవనాల్లో ఉన్న అన్ని రకాల గురుకులాలకోసం ప్రభుత్వం స్వంత భవనాలను నిర్మించాలనే నిర్ణయం అవశ్యకమైనదైనా, ఇంటిగ్రేటెడ్ పాఠశాలల విధివిధానాలకు సంబంధించి విద్యాశాఖకు పూర్తిస్థాయి స్పష్టత వచ్చినట్లు లేదు. 'నూతన జాతీయ విద్యావిధానం-2020ః నేపథ్యంలో "తెలంగాణ రైజింగ్-2047" లక్ష్యంగా తెలంగాణ విద్యారంగ నిర్దిష్ట అవసరాలు, ఆకాంక్షలకనుగుణంగా మార్గనిర్దేశానికి, రాష్ట్ర విద్యావిధాన' రూపకల్పనకంటూ ఆగస్టు చివరన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు కె. కేశవరావు చైర్మన్‌గా ఏడుగురు సభ్యులతో మరో కమిటీ నియమించబడింది. దీనికి మళ్లీ వర్కింగ్ కమిటీల పేరుతో రిటైర్డ్ ఉన్నతాధికారులు, విద్యా రంగ ప్రముఖులు, కన్వీనర్లుగా పదకొండు కమిటీలు ఏర్పాటు చేసింది. ఇవన్నీ విద్యావిధాన రూపకల్పన కోసం చేస్తున్న విస్తృత ప్రయత్నాలని పిస్తున్నా క్షేత్ర స్థాయి ఆచరణకు సంబంధించిన ప్రభావవంతమైన చర్యలేవీలేవు. ఉపాధ్యాయ నియామకాలు, బదిలీలు- పదోన్నతులు, పాఠశాలలకు ఉచిత విద్యుత్తు సరఫరా, పారిశుధ్య పని సిబ్బంది కేటాయింపులు తప్ప రెండేండ్లలో విద్యారంగంలో మార్పులు శూన్యం. రెండు దశాబ్దాలుగా మండల, డివిజన్ స్థాయి పర్యవేక్షణాధికారుల పోస్టులు, దశాబ్దకాలంగా డిఈఓ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీనికి సంబంధించిన పని భారమంతా ఉపాధ్యాయులపైనే అదనంగా పడుతున్నది. మరి ఇది బడుగులు, అట్టడుగు వర్గాలు, బీదల చదువులపట్ల నిర్లక్ష్యం కాదా? ఈ నిర్లక్ష్యాన్నే మనాలి? చెప్పేమాటలు గొప్పగానే అనిపించినా వాస్తవ పరిస్థితులు ఉపాధ్యా యులు, విద్యాభిమా నులను అయో మయానికి, ఆందోళనకు గురిచేస్తున్నవి.

ఈ సమస్యలకుతోడు బోధనాభ్యసన పరిస్థితులకు సంబంధించి కొత్తగా ఉపాధ్యా య వృత్తిలో చేరడం పట్ల నిరాసక్తత, ఉపాధ్యా యులుగా ఉన్నవారు వృత్తిని వదులుతున్నా రంటూ దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ వృత్తి పట్ల నిస్సహాయత, నిరాసక్తతపై ఈ మధ్య ప్రముఖ ఆంగ్ల దినపత్రికలో ప్రచురించబడ్డ ఎన్‌సిఈఆర్‌టి పూర్వ డైరెక్టర్ ప్రొ.కృష్ణ కుమార్‌గారి వ్యాఖ్యలు ప్రస్తుత పరిస్థితులకు సంబంధించి ప్రమాద ఘంటికలను మోగిస్తున్నది. ముఖ్యంగా వివిధ బోధనా కార్యక్రమాల పేరుతో అమలుచేస్తున్న ఎఫ్ఎల్‌యన్, తొలిమెట్టు, బేస్‌లైన్ పరీక్షలు, కొత్తగా ఫేసి యల్ రికగ్నిషన్ సర్వీసు (ఎఫ్ఆర్‌యస్)ల ద్వారా హాజరు నమోదు లాంటి వాటి మూలంగా బోధనా సమయం తగ్గిపోతుందనే భావన ఉపాధ్యాయులకు కలుగుతున్నది. దీనికితోడు నిరంతరం మళ్లీ మళ్లీ నివేదికలు పంపడం, ఫారాలు నింపడం, సమాచారాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయడం లాంటివి బోధన విద్యార్థిపై కేంద్రీకరణకు ఆటంకంగా మారడమే కాక సగటు ఉపాధ్యాయుడికి చికాకు కల్పించేవిగా మారుతున్న క్రమాన్ని మనం చూస్తున్నాం. కృష్ణకుమార్ మాటల్లో "బోధన స్థితిగతుల మూలంగా నిరాశతో తమ ఉద్యోగాన్ని వదిలివెళ్తున్నవారి మూలంగా ఒక నిశ్శబ్ద సంక్షోభాన్ని గమనించవచ్చు. రెండు దశాబ్దాల క్రితమే ఈ ధోరణి ప్రారంభమైనట్లు యునెస్కోసైతం గుర్తించినట్లు తమ అధికారిక జర్నల్‌లో ప్రచురించిన ప్రపంచ వ్యాప్త సర్వే స్థితిగతుల వివరాలను బట్టి తెలుస్తున్నది." ఈ పరిస్థితుల్లో పాఠశాల భవనాల నిర్మాణంతోపాటు క్షేత్రస్థాయి బోధనా స్థితిగతులు, ఉపాధ్యాయుల అందుబాటు, మార్గదర్శక పర్య వేక్షణ పరిస్థితులను చక్కదిద్దాలి. రాష్ట్రస్థాయి ఉన్నతాధి కారులుసైతం ఆఫీసులో దస్తావేజుల పరిశీలనకే సమయాన్ని కేటాయించడం కాకుండా క్షేత్రస్థాయి పర్యవేక్షణలో కనీసంగానైనా ఉండాలి. ఉపాధ్యాయు లను కేవలం సేవలందించే వారిగాకుండా భవిష్యత్ పౌరులకు నిర్దేశకులుగా విద్యారంగంలో వారి అభిప్రాయాలకవసరమైన ప్రాధాన్యతనీయాలి.

# దేశ విదేశాల్లో రాణించిన టంగుటూరి

భానుమతి వలెనే టంగుటూరి సూర్యకుమారి కూడా బహుముఖ ప్రజ్ఞావంతురాలు. ఆమె నాట్య కారిణి, నటి, గాయని మాత్రమే కాదు మంచి వక్తగా కూడా గుర్తింపు తెచ్చుకుంది, తెలుగు పాటని, తెలుగు భాషని, భారతీయ నృత్యాలను స్వదేశంలోనే కాకుండా విదేశాల్లోనూ ప్రాచుర్యం పొంద దానికి ఆవిడ చేసిన కృషి అపూర్వం. అనన్య సామాన్యం. ప్రాచ్య, పాశ్చాత్య నృత్య, సంగీతాలకు మధ్య సుహృద్భావ సేతువుగా అంతర్జాతీయ కీర్తినందిన మధురగాయని ఆమె. టంగుటూరి సూర్యకుమారి (నవంబర్ 13, 1925 - ఏప్రిల్ 25, 2005) అలనాటి తెలుగు సినిమా నటి, ప్రసిద్ధ గాయకురాలు. ఆమె నవంబర్13,1925లో రాజమండ్రి లో జన్మించారు. ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు తమ్ముడు టంగుటూరి శ్రీరాములు కూతురు. మూడో ఏట నుంచే పాటలుపాడేది. 1937లో మద్రాసు చేరుకుని, పన్నెండు, పదమూడేళ్ళ ప్రాయం లోనే సినీరంగ ప్రవేశము చేసి, 'రైతుబిడ్డ' సినిమాలో నటించింది. 1952లో ఆమె తొలి మద్రాసు అందాల సుందరి (మిస్ మద్రాసు)గా ఎంపికైంది. సూర్యకుమారి రూపం, కంఠస్వరం రెండూ బాగా ఉండడం చేత, అప్పటికే పెదనాన్న ప్రకాశం సభల్లో ప్రార్థన గీతాలు పాడుతూం డడం చేత సినిమావారి పిలుపు వచ్చింది. సాంప్రదాయ నియమ, నిష్టలుగల కుటుంబం కావడం చేత కొంత వ్యతిరేకత ఎదురయ్యింది. సూర్యకుమారి కంఠం, రంగూ, రూపం ఆకర్షణీయంగా ఉన్నా, మామూలు అమ్మాయిల కంటే కొంచెం పొడవుగా ఉండటం చేత, సినిమా రంగంలో సమస్య ఎదురైంది. ఆనాటి సగటు హీరోలు ఆమె కంటే పొట్టిగా ఉండటం కారణం. అదీ కాక ఆమె బ్రాహ్మణ, పేరుపొందిన రాజకీయ కుటుంబం నుంచి రావటమే కాదు, ప్రేమ సన్నివేశాలలో హీరోయిన్ మీద హీరో చెయ్యి వెయ్యడం, ఇత్యాదివి ఒప్పుకొనే వారు కాదు. గొప్ప చాతుర్యం ఉండి కూడా ఆమె సినిమాల్లో సుస్థిరత పొందలేక పోయింది. అయినా సూర్యకుమారి సినిమాల్లోకి వచ్చి తెలుగు, తమిళ, కన్నడ, హిందీ నాలుగు భాషల్లోనూ మొత్తం ఇరవై ఆరు సినిమాల్లో నటించింది. విప్రనారాయణ' ఆమె తొలిచిత్రం. అదృష్టం, జయప్రద దేవత, చంద్రహాసన, దీనబంధు. భక్త పోతన, భాగ్యలక్ష్మి, కృష్ణప్రేమ, గీతాంజలి, అదృష్ట దీపుడు, మరదలి పెళ్లి, భక్తరామదాసు తదితర తెలుగు చిత్రాల్లో ఉడన్', 'ఖటోలా' తదితర హిందీ చిత్రాల్లో, 'కటకం', 'సేంసారనౌక మొదలైన తమిళ చిత్రాల్లో నటించింది. అలాగే కన్నడ చిత్రం భారతి'లో, ఆంగ్ల చిత్రం 'బాంటే వయిటి లోనూ నటించింది. సూర్యకుమారి, లండన్లో నాట్య ప్రదర్శనలు నిర్వహిస్తూ, కాళికా దేవిగా నాటకాల్లో నటించేది. లలిత గీతాలు యాభై, దేశభక్తి గీతాలు యాభై మొత్తం నూరు గ్రామఫోను రికార్డులు ఇచ్చింది. అలాగే ఒక యాభై దాకా తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల సినిమాల్లో తన గొంతుతో పాడిన పాటల రికార్డులు ఉన్నాయి.నటన కంటే సూర్యకుమారి పాడిన దేశభక్తి గీతాలు, లలిత గీతాలు, అష్టపదులు వంటివాటికి ఎక్కువ



ప్రజాదరణ లభించడంచేత ఆమె పాట కచ్చేరీలు తరుచూ చేస్తూండేది. ఆంధ్రలోని చాలా ఊళ్ళలో లలిత సంగీత కచ్చేరీలు చేసింది. పేరు ప్రతిష్టలు, ప్రజాదరణ ఆమెకు తృప్తినివ్వ లేదు. ఏదో ప్రత్యేక కృషి చెయ్యాలన్న తపన, మూడు నాలుగేళ్ళపాటు కరతాళ ధ్వనులకు, ప్రశంసలకు దూరంగా ఉండి, చదువుమీద దృష్టి కేంద్రీక రించి, ప్రైవేటుగా కేంబ్రిడ్జి సీనియర్ పరీక్ష వ్రాసి, ప్రథమశ్రేణిలో పాసైంది.పలు భాషా చిత్రాలలో నటించిన సూర్యకుమారి మంచి గాయకు రాలు కూడా. స్వాతంత్ర్యోద్యమ సమయములో మా తెలుగు తల్లికి మల్లెపూదండ, దేశమును ప్రేమించుమన్నా మొదలైన అనేక దేశభక్తి గీతాలు పాడింది. ప్రకాశం పంతులు ఆమె కళాభిరుచిని బాగా ప్రోత్సహించి, శాస్త్రీయ సంగీతం నేర్పించాడు. ఆయన ఏ సభకు వెళ్ళినా ఆమెను తీసుకెళ్ళి జాతీయ గీతాలు పాడించేవాడు. 1953 అక్టోబరు 1న ఆంధ్ర రాష్టావతరణ సభలో నెహ్రూ, రాజాజీ, ప్రకాశం ప్రభృతుల సమక్షంలో, వందే మాతరం, మా తెలుగు తల్లికి మల్లె పూదండ పాటలు ఆలపించి అందర్నీ సంభ్రమాశ్చర్యాలలో ముంచెత్తింది. వీటితో పాటు 'స్వప్నజగతిలో ఛాయావీణ' మొదలైన లలిత గీతాలు, అడవి బాపిరాజు 'ప్రభువు గారికీ దణ్ణం పెట్టూ', 'రావోయి చిన్నవాడా' మొదలైన జానపద గీతాలు కూడా పాడుతుండేది. హెచ్.ఎం.వి. తదితర గ్రామఫోన్ కంపెనీలు ఈమె పాటలను రికార్డు చేశాయి. ఆమె పాడిన పాటలు గ్రాంఫోన్ రికార్డులుగా వెలువడి విరివిగా అమ్ముడు పోయేవి. ప్రత్యేకంగా రాయించుకున్న పాటలు ఆమెతో పాడించి మరీ గ్రామఫోన్ రికార్డులుగా తీసుకు రావడానికి అప్పటి గ్రాంఫోన్ కంపెనీ హెచ్.ఎం.వి. విశేష ఆసక్తి ప్రదర్శించేది, అలా ఆమె పాడిన పాటల్లో జాతీయ గీతాలు, భావగీతాలు, అష్టపదులు ఇలా చాలా రకాలు ఉన్నాయి. శంకరం బాడి సుందరాచారి రచించిన 'మా తెలుగుతల్లికి మల్లె పూదండ..' పాటని ఆమె పెదతండ్రి టంగుటూరి ప్రకాశం పంతులుతో వివిధ రాజకీయ సభల్లో పాడి ప్రాచుర్యం తెచ్చింది. ఆ సభల్లో వక్తగానూ ఆమెకు పేరుండేది. వెండి కంచాలలో వేడి బువ్వందోయ్, పసిడి కంచాలలో పాల బువ్వం దోయ్, తిందాము రావోయ్ జాబిలి, ఆడుకుందాము రావోయ్ జాబిలీ' అంటూ నటిస్తూ పాడిన 'దేవత' చిత్రంలోని పాట, నారదుడుగా 'శ్రీకృష్ణ ప్రేమ'లో నటిస్తూ 'రేపే వస్తాడంట గోపాలుడు మాపే వస్తాడంట గోపాలుడు...' ఇలా చాలా పాటలు ప్రజాదరణ పొందాయి. 1958లో భారత చలనచిత్ర పరిశ్రమ ప్రతినిధుల బృందంలో ఒక ప్రతినిధిగా అమెరికాను సందర్శించి, తన ఉపన్యాసాలతో ఆకట్టుకుంది. అలా వారితో ఏర్పడిన సంబంధాలు 1959లో కొలంబియా యూని వర్సిటీ ట్యూటర్ గా వెళ్లి, పాశ్చాత్య సంగీతం, పాశ్చాత్య నృత్యాల్లో శిక్షణ పొంది వచ్చింది. సూర్యకుమారి ఆరోజుల్లోనే హాలీవుడ్ కి వెళ్లి ప్రముఖ దర్శకుడు ఆల్ ఫ్రెడ్ హిచ్ కాక్ వద్ద పని చేసింది. ఇంగ్లండ్లో సిరపడి ప్రముఖ పెయింటర్ హెరాల్డ్ ఎల్విన్ ను వివాహం చేసుకుని ఇండియా పెర్ఫార్మింగ్ ఆర్ట్స్' అనే సంగీత నాట్య పాఠశాలను నిర్వహించింది. ఇందులో భారతీయ పాశ్చాత్య కళలను, కళాకారుల ప్రదర్శనలు ఏర్పాటు చేయడం, పరస్పర సదవగాహన పెంపొందించం ముఖ్య ఆశయం. 1968లో ఆమె కృషిని బ్రిటిష రాణి గుర్తించింది. 1969లో గాంధీజీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా మహాత్మా గాంధీకి నివాళులర్పిస్తూ సెయింట్ పాల్ కెథెడ్రల్ లో గానం చేసిన ప్రథమ భారతీయ వనిత ఆమె. నార్వే, స్వీడన్, హాలెండ్, స్పెయిన్, కెనడా, అమెరికా మొదలైన పలు దేశాలలో భారతీయ సంగీత శిక్షణాలయాలు నెలకొల్పి, వందలాది కళాకారులను తయారు చేసింది. అమెరికాలో బ్రాడ్వే థియేటరులో విశ్వకవి రవీంద్రుని 'కింగ్ ఆఫ్ ది డార్క్ ఛాంబర్' నాటకంలో రాణి పాత్ర ధరించి, బ్రాడ్వే అవార్డు పొందిన మొదటి భారతీయ నటి. ఆ నాటకాన్ని న్యూయార్కులో ఎనిమిది నెలల పాటు ప్రదర్శించి, అటు తరువాత ఆఫ్రికాలో నాలుగు నెలలు పర్యటించింది. రవీంద్రనాథ్ ఠాగూర్ రాసి 'ది కింగ్ ఆఫ్ ది డార్క్ ఛాంజర్' నాటకంలో నటించింది. ఆ నాటకానికి దేశ విదేశాలలో విశేష ఆదరణ లభించడమే కాకుండా విదేశీయుల అభిమానాన్ని కూడా చూరగొనే అవకాశం కలిగింది. కొలంబియా యూనివర్సిటీలో, లండను యూనివర్సిటీ విద్యా సంస్థలలో, బ్లాక్ థియేటరులోను భారతీయ నృత్యకళ సంగీతంపై వర్క్ షాపులు నిర్వహించింది. 1975లో హైదరాబాదులో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభ ఆమె సేవలను గుర్తించి సత్కరించింది. 1979లో రాజ్యలక్ష్మి అవార్డుతో ఆమెను గౌరవించింది. ఆమె ఏప్రిల్ 25, 2005 న లండనులో మరణించింది.

# దయతో నిండిన హృదయం శాంతిమయ ప్రపంచానికి మార్గం

ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం నవంబర్ 13న "ప్రపంచ దయ దినోత్సవం"ను జరుపుకుంటారు. ఈ రోజు మానవజాతి మధ్య ప్రేమ, సానుభూతి, కరుణ, పరస్పర గౌరవం వంటి విలువలను గుర్తు చేస్తూ, మానవతా స్ఫూర్తిని మరలా నూరిపోసే పుణ్యదినం. వేగంగా మారుతున్న ప్రపంచంలో మనిషి స్వార్థం, అసహనం, హింస వంటి ప్రవృత్తులకు లోనవుతున్న నేపథ్యంలో, ఈ దయ దినోత్సవం మానవ మనస్సును పునరుద్ధరించే స్మరణ దినంగా నిలుస్తుంది. దయ దినోత్సవ ఆవిర్భావానికి చరిత్రాత్మక నేపథ్యం ఉంది. 1997లో జపాన్ రాజధాని టోక్యోలో జరిగిన ప్రపంచ మానవతా సంస్థల సమావేశంలో "వరల్డ్ కైండ్నెస్ మూవ్‌మెంట్" అనే అంతర్జాతీయ సంఘం స్థాపించ బడింది. ఈ సంస్థలో అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, భారతదేశం, సింగపూర్, యుకె, ఫ్రాన్స్ వంటి 30కిపైగా దేశాల సామాజిక సంస్థలు సభ్యులయ్యాయి. 1998లో ఈ సంఘం ప్రతిపాదన మేరకు నవంబర్ 13ను 'వరల్డ్ కైండ్నెస్ డే' గా జరుపుకోవాలని నిర్ణయించింది. అప్పటి నుండి ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా ఈ దినాన్ని గుర్తుగా సేవా కార్యక్రమాలు, సాంఘిక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దయ అంటే కేవలం సహాయం చేయడం మాత్రమే కాదు. ఇతరుల బాధను మన హృదయంలో అనుభూతి చెందడం, త్యాగానికి సిద్ధపడటం, మాటలతో ధైర్యం చెప్పడం కూడా దయలో భాగమే. చిన్న చిన్న దయా చర్యలు పెద్ద సామాజిక మార్పులకు కారణమవుతాయి. ఉదాహరణకు రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని ఆసుపత్రికి చేర్చడం, ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం, వృద్ధాశ్రమాల్లో సేవ చేయడం, పాఠశాలలలో పేద పిల్లలకు పుస్తకాలు ఇవ్వడం ఇవన్నీ మనిషి మనసులో దయా విత్తనాలను నాటుతాయి. ప్రపంచ వ్యాప్తంగా జరిపిన సర్వేలు చెబుతున్నాయి దయా చర్యలు ఎక్కువగా ఉన్న సమాజాల్లో నేరాల శాతం తక్కువగా ఉంటుందని. 2023లో "వరల్డ్ హ్యాపినెస్ ఇండెక్స్"లో ఫిన్లాండ్, డెన్మార్క్, ఐస్లాండ్ వంటి దేశాలు ముందంజలో ఉండటానికి కారణం అక్కడ ప్రజల మధ్య పరస్పర దయా భావం అధికంగా ఉండటమేనని నిపుణులు అభిప్రాయ పడ్డారు. మరోవైపు, యుద్ధాలు, ద్వేష రాజకీయాలు, సామాజిక అసమానతలు పెరుగుతున్న దేశాల్లో దయా సంస్కారం క్షీణిస్తున్నదని ఐక్యరాజ్య సమితి 2024లో విడుదల చేసిన "గ్లోబల్ హ్యూమానిటీ రిపోర్ట్"లో స్పష్టం చేసింది. భారతీయ సంస్కృతిలో దయను అత్యున్నతమైన మానవ ధర్మంగా పరిగణించారు. వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు దయను మానవతకు మూల సూత్రంగా ప్రతిపాదించాయి. మహా భారతంలో "అహింసా పరమో ధర్మః" అని వాక్యం, దయను సర్వోన్నత ధర్మంగా స్థాపించింది. బౌద్ధ ధర్మం "కరుణ" అనే సిద్ధాంతాన్ని ఆచరణలోకి తెచ్చింది. గౌతమ బుద్ధుడు "సర్వభూతేషు కరుణా" అని బోధించిన మాటలు నేటికీ ప్రామాణ్యాన్ని కోల్పోలేదు. జైనమతం "అనుకంప" అనే భావనను ప్రతిపాదించి, ప్రాణికి హాని చేయరాదని బోధించింది. సాహిత్యకారులు, తత్త్వవేత్తలు కూడా దయను మానవ జీవితానికి మూల స్తంభమని ప్రతిపాదించారు. తులసీదాసు "దయా ధర్మ కా మూల హై" అని చెప్పగా, మన తెలుగు సాహిత్యంలో వేమన, పోతులూరి వీరబ్రహ్మం, త్యాగరాజు కీర్తనల్లోనూ దయా సూత్రాలు ప్రతిధ్వనించాయి. భారత దేశంలో ప్రతి రాష్ట్రంలోనూ ఈ దినోత్సవం సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించ బడుతున్నాయి. పాఠశాలల్లో విద్యార్థులలో సానుభూతి, సహానుభూతి విలువలను బోధించేందుకు ప్రత్యేక తరగతులు, చిత్ర ప్రదర్శనలు, సేవా శిబిరాలు జరుగు తున్నాయి. "రాండమ్ యాక్ట్ ఆఫ్ కైండ్నెస్" పేరుతో యువతలో యాదృచ్ఛిక దయా చర్యల ప్రాధాన్యాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఉదాహరణకు హైదరాబాద్ లోని కొన్ని విద్యా సంస్థలు ప్రతి సంవత్సరం ఈ రోజున నిరాశ్రయులకు ఆహారం అందించే కార్యక్రమాలు చేపడుతున్నాయి. కొన్నిచోట్ల రక్తదాన శిబిరాలు, వృక్షారోపణలు కూడా నిర్వహిస్తారు. ప్రపంచవ్యాప్తంగా సోషల్ మీడియాలో హ్యాష్‌ట్యాగ్‌లు విస్తృతంగా ప్రచారం పొందుతున్నాయి. ప్రతి సంవత్సరం లక్షలాది మంది ఈ రోజు తమ దయా చర్యలను పంచుకుంటూ ప్రపంచ మానవతకు స్ఫూర్తి నింపుతున్నారు. అమెరికాలోని »Kindness Foundation 2024లో విడుదల చేసిన గణాంకాల ప్రకారం, ప్రపంచ వ్యాప్తంగా 120 దేశాల్లో ఈ దినోత్సవం గుర్తింపుతో కనీసం 25 మిలియన్ల మంది సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇటీవలి కాలంలో యుద్ధాలు, జాత్యహంకారం, సాంకేతిక ఒంటరితనం పెరుగుతున్న నేపథ్యంలో దయ




అనే మానవతా విలువ అత్యంత అవసరమైంది. మనిషి రోబోట్‌లా మారుతున్న ఈ యుగంలో మనసులో దయ అనే శక్తి ఉన్నంతకాలం మానవత్వం నిలుస్తుంది. కుటుంబంలో పెద్దవారిని గౌరవించడం, పిల్లలకు ప్రేమతో పాఠం చెప్పడం, పశువులను కాపాడడం, ప్రకృతిని సంరక్షించడం ఇవన్నీ దయ యొక్క వివిధ రూపాలు. ఈ దినోత్సవం మనకు గుర్తు చేసే ప్రధాన పాఠం మనలో దయ ఉంటేనే సమాజం శాంతియుతంగా ఉంటుంది. మనసులో ప్రేమ, చేతిలో దయ, చూపులో కరుణ ఉంటే ప్రపంచం స్వర్గంలా మారుతుంది. దయ కేవలం ఒక సద్గుణం కాదు, అది మానవజాతి ఉనికికి ఆధారం. ప్రతి మనిషి తన దైన జీవితంలో చిన్న దయా చర్యను ఆచరిస్తే సమాజం సుశీలంగా, సహనంతో, శాంతితో నిండిపోతుంది. అందుకే నవంబర్ 13 కేవలం ఒక తేదీ కాదు అది మనిషి మనసును మానవత్వం వైపు మలిచే సంస్కార దినం. దయతో నిండిన మనసే నిజమైన భక్తి, సేవే నిజమైన పూజ. మనం ఇతరుల కోసం ఒక క్షణం ఆగితే, ఒక హృదయం సంతోషిస్తే, అదే ప్రపంచ దయ దినోత్సవానికి సార్థకత.

# అనన్య సామాన్యం పురిపండా సాహిత్య

తెలుగు సాహిత్యానికి ఎనలేని సేవలందించిన మహానుభావులలో పురిపండా అప్పల స్వామి ప్రముఖులు. రచయితగా, పాత్రి కేయులుగా, పత్రికా నిర్వాహ కులుగా, రచయితల సంఘం అధ్యక్షులుగా, గ్రంథాలయ స్థాపకులుగా, గ్రాంథిక తెలుగు భాషా వాదిగా, బహుభాషా కోవిదులు గానే గాక, మహాత్మ గాంధీ నేతృత్వంలో చేపట్టిన స్వాతంత్ర్య ఉద్యమ కార్య క్రమాలలో జాతీయ వాదిగా క్రియా శీలక పాత్రలు పోషించారు. పురిపండా అప్పలస్వామి ( నవంబరు 13, 1904 - నవంబరు 18, 1982) విజయనగరం జిల్లా, సాలూరు గ్రామంలో నవంబరు 13, 1904 సంవత్సరంలో జన్మించారు. అక్కడే విద్యాభ్యాసం కొంతకాలం జరిపి, పిదప స్వయంకృషితో ఆంధ్ర, సంస్కృతాలలోనే గాక ఒరియా, హిందీ, బెంగాలీ, ఆంగ్ల భాషలలో పాండిత్యాన్ని ఆర్జించారు. మహాత్మాగాంధీ నిర్వహించిన సహాయ నిరాకర ణోద్యమం, హరిజనోద్యమం, ఖాదీ ప్రచారములలో అత్యంత శ్రద్ధతో పాల్గొన్నారు.

విశాఖపట్నంలో అఖిల భారత చరఖా సంఘం వారి ఖాదీ భాండాగారంలో నిర్వహకు డుగా కొంతకాలం పనిచేశారు. పత్రికా రంగంలో ఆయన తన ప్రతిభను ప్రదర్శించారు. విశాఖ పట్నం నుండి వెలువడిన 'స్వశక్తి' అను జాతీయ వారపత్రికకు సహాయ సంపాదకుడుగా కొంత కాలం పనిచేశారు. 'ఆంధ్రపత్రిక' కు విలేఖరిగా పన్నెండేళ్ళు వ్యవహరించారు. 'సత్యవాణి' పత్రికను నిర్వహిస్తూ, ఆయన రాసిన సంపాదక వ్యాసాలు పునర్ముద్రణ గౌరవాన్ని పొందాయి. ఆయన ప్రచురించిన 'వైశాఖి' మాసపత్రిక సారస్వత ప్రియుల మన్ననలను పొందింది. గ్రంథాలయోద్యమంలో ఆయన సాగించిన కృషి ప్రశంసనీయం. మంతెన ఆదినారాయణ స్వామి స్థాపించిన ఆంధ్రప్రదేశ్ ప్రథమ గ్రంథాలయాన్ని, 'కవితా సమితి' గ్రంథాలయాన్ని ఆయన అభివృద్ధి పరచారు. శ్రీరామవరం, పార్వతీ పురంల లోని గ్రంథాలయాలను పెంపొందించారు. మరకాం గ్రామాన ఒక గ్రంథాలయాన్ని స్థాపించారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ యావజ్జీవ గౌరవ సభ్యులుగా ఎన్నుకోబడినారు. ఆయన సాహిత్య రంగంలో సాధించిన కృషి అనన్య సామాన్యం. 15 ఏళ్ళ ప్రాయంలోనే తెలుగులో గద్యపద్య రచనను శ్రీకారం చుట్టారు. 1928 వరకు ఆయన గ్రాంథిక భాషావాది. గిడుగు వెంకట రామమూర్తిని పరిచయంతో, ఆయనతో ప్రభావితుడై తన సాహిత్య కృషిని వ్యావహారిక భాషలోనే సాగించారు. కందపద్య మయమైన 'రాట్న పతాకం' ఆయన తొలి రచన. ప్రముఖ రచనలలో 'సౌదామిని' ఆంగ్లంలోకే కాక హిందీ, ఒరియా భాషలలోకి కూడా అనువదింపబడి పెక్కు ముద్రణలను పొందింది. కేంద్ర సాహిత్య అకాడమీ కోరికపై 'అమృత సంతానం', 'మట్టి మనుష్యులు' అనే ఒరియా నుండి తెనిగించారు. వంగసాహిత్య చరిత్ర, ఒరియా సాహిత్య చరిత్రలను తెలుగులో రచించారు. అలాగే ఆంధ్ర సాహిత్య చరిత్రను ఒరియా భాషలో రచించి తెలుగు సాహిత్యంతో పరిచయాన్ని ఒరియా పండితులకు కల్పించారు. శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి వ్యవహారిక భాషలో రచించుటకు పూనుకొన్న సంస్కృత భారతానువాదం శాస్త్రి మరణం వలన అసమగ్రంగా నిలిచిపోగా, మిగిలిన పదిహేను న్నర పర్వాలను రచించి పూర్తిచేశారు. రాట్న పతాకంబీ మహమ్మద్ చరిత్రబీ సౌదామినిబీ ఒరియా పాటలుబీ జగద్గురు శంకరాచార్యబీ ఛెతిమాణ అఠంగుఠబీ విశ్వకళావీధిబీ హంగేరీ విప్లవంబీ దేవీ భాగవతంబీ పురిపండా భాగవతముబీ పురిపండా వ్యావహారికాంధ్ర మహాభారతంబీ శ్రీమద్భాగవతముబీ వ్యావహారి కాంధ్ర వాల్మీకి రామాయణంబీ అమృత సంతానం (అనువాదం)బీ మట్టి మనుష్యులు (అనువాదం)బీ వంగ సాహిత్య చరిత్రబీ ఒడియా సాహిత్య చరిత్రబీ భగవద్గీత తదితరాలు పురిపండా ప్రముఖ రచనలు. ఆయన విశాఖ రచయితల సంఘానికి కొంతకాలం అధ్యక్షులుగా పనిచేశారు. ఆంధ్ర ప్రదేశ్ లలితకళా అకాడమీ, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీలో కార్యవర్గ సంఘాలలో సభ్యత్వాలను పొందారు. పురిపండా నవంబరు 18, 1982 సంవత్సరంలో పరమ పదించారు. ఆయనకు ఆంధ్ర విశ్వవిద్యాలయం కళాప్రపూర్ణ పురస్కారం ప్రదానం చేసింది. ఆయన శతజయంతి ఉత్సవాలు విశాఖపట్నంలో ఘనంగా నిర్వహించగా, ఆ సందర్భంగా ఆయన జీవితచరిత్ర, సాహిత్యం గురించిన ద్వా.నా.శాస్త్రి రచించిన పుస్తకం విడుదల చేశారు. పురిపండా విగ్రహాన్ని బీచ్ రోడ్డులో ప్రతిష్ఠించారు.

# బాధిత కుటుంబనికి అండగా!



రాయపర్తి నవంబర్ 12 (వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలో నిరుపేద కుటుంబనికి చెందిన దివ్యంగుడైన బండారి రాజు భార్య బండారి రామ ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాను సహాయం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపాటి శ్రీనివాస్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, ఫౌండేషన్ ప్రతినిధి ఎండి యూసుఫ్, నాయకులు చిన్నల ఉప్పలయ్య, ఎండీ అక్బర్, ఐత కుమార్, చందు మల్లేష్, మైస వెంకటేశం, గుడ్ల గురునాథం, ఎనగందుల యాదగిరి, ఉబ్బని సింహాద్రి, బల్లెం యాదగిరి, కస్రబోయిన కుమార్, కుంట రాంబాబు, పిరని వెంకన్న, బండారి అశోక్, చందు లక్ష్మన్, గారే నరేష్, ఎర్రబోయిన సంపత్, పెద్దగోని జీవన్ ఎండీ యకూబ్, ముద్రబోయిన వీరస్వామి, ఎండీ ఖాజా, చిన్నాల సాయిలు, ముద్రబోయిన మారయ్య, ముద్రబోయిన కొమురయ్య, తుమ్మల కొమురయ్య, కుక్కల ఎల్లయ్య, పయ్యావుల కుమార్, బండి సింహాద్రి, కస్రబోయిన కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

గద్వాల నవంబర్ 12 (వుదయం ప్రతినిధి): గట్టు మండల పరిధిలోని పెంచికలపాడు గ్రామాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమం పశువైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు బుధవారం రోజు గట్టు మండల పరిధిలోని గ్రామంలో పశువైద్య సిబ్బంది ఆధ్వర్యంలో బర్రెలు ఆవులు ఎద్దులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు పశు వైద్య అధికారి వెటర్నరీ సర్జన్ డాక్టర్ నవీన్ చంద్ర, డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ పశు వైద్యా ఆధికారులు ఇచ్చే సలహాలు సూచనలు పశు పోషకులకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటాయి. అన్నారు వీటిని సకాలంలో పాటించడం ద్వారా పశువుల ఆరోగ్యం మెరుగుపడి, పాడిద్వారా లాభాలు కూడా పెరుగుతాయి పశువైద్యాధి కారుల ముఖ్య సూచనలు పశువులకు సమయానికి టీకాలు వేయడం చాలా ముఖ్యం. ఫుట్ అండ్ మౌత్ డిసీజ్, హెచ్ఎస్, బి.క్యూ వంటి టీకాలు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని తెలిపారు నట్టల నివారణ మందులు సంవత్సరానికి మూడుసార్లు తప్పక ఇవ్వాలి. ఇవి అంతర బాహ్య పరాన్నజీవుల నుంచి రక్షణ కల్పిస్తాయి అన్నారు వైద్యులు సూచించిన విధంగా కృత్రిమ గర్భధారణ సేవలు తీసుకోవాలి. ఇది మెరుగైన సంతానాన్ని పొందడంలో సహాయపడుతుంది దాణా ఆహార నియంత్రణలో పశువైద్య సలహా తీసుకోవడం వల్ల పశువుల పాలు ఉత్పత్తి పెరుగుతుంది పశువుల్లో జ్వరం కుంటుతనం లేదా ఆహారం తినకపోవడం వంటి లక్షణాలు గమనిస్తే



వెంటనే సమీప ప్రభుత్వ పశువైద్య ఆస్పత్రిని సంప్రదించాలి ప్రభుత్వ సేవలు గ్రామీణ పట్టణ ప్రాంతాల రైతులందరికీ ఉచిత చికిత్స లభిస్తుంది. ఆదాయ పరిమితి లేదు అన్నారు. నివారణ చర్యలు పశువుల నివాస ప్రదేశం ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలి. మొత్తం మీద, పశువైద్యాధికారులు సూచించిన ఈ చర్యలను తరచుగా పాటించడం పశువుల ఆరోగ్యం, ఉత్పాదకత రైతుల ఆదాయాన్ని గణనీయంగా పెంచుతుంది అన్నారు. పశువులకు వైద్య పరీక్షలు చేయించుకున్న రైతులు 22 మంది ఎద్దులు 90 బర్రెలు 15 మొత్తం 105 పశువులకు టీకాలు వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది పృధ్వి, కనక రాజు, బీమన్నా, గోపాల మిత్ర భవిష్య భారత్ సిబ్బంది హాలింపాష సి ఓ నక్క తిప్పన్న దితరులు పాలుగోన్నారు.

# పాఠశాలకు నారాయణపేట లయన్స్ క్లబ్ చేయూత




నారాయణపేట టౌన్ నవంబర్ 12( వుదయం ప్రతినిధి): జాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నారాయణపేట లైన్స్ క్లబ్ వారు పాఠశాల విద్యార్థులకు సంపూర్ణ త్రాగునీటి వసతి కల్పించుటకు 1000 లీటర్ల వాటర్ ట్యాంక్ బుధవారం వితరణ చేశారు. ఈ సందర్భంగా నారాయణపేట లైన్స్ క్లబ్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ హరి నారాయణ భట్టడు మాట్లాడుతూ లైన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ముందు ఉంటుందని విద్యార్థులకు సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు. బీద విద్యార్థులు ఉన్నచో వారికి అన్ని విధాలుగా సహకారం అందిస్తామని తెలిపారు. సేవ కార్యక్రమాలు చేయడానికి ముందు ఉంటామని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి మాట్లాడుతూ లైన్స్ క్లబ్ వారు ఇచ్చిన 1000 లీటర్ల వాటర్ ట్యాంక్ విద్యార్థులకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట లైన్స్ క్లబ్ సెక్రెటరీ సాయినాథ్, ఫాస్ట్ లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కోట్ల జగన్మోహన్ రెడ్డి, లైన్స్ క్లబ్ సభ్యులు కృష్ణమూర్తి,కన్న జగదీష్,సదానంద చారి, ఉపాధ్యాయ బృందము విజయ, మధుసూదన్ రావు,ప్రతాప్, భాను ప్రకాష్, నిర్మల, శశిరేఖ, శ్రీదేవి, శిరీష, మంగళ, నరసింహ విద్యార్థులు పాల్గొన్నారు.

# శివశక్తి సంస్థ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ



జన్నారం, నవంబర్ 12(వుదయం విలేకరి) నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసి అండగా నిలిచారు శివశక్తి ఫౌండేషన్ సంస్థ సభ్యులు. జన్నారం మండలంలోని రొటీగూడ గ్రామానికి చెందిన శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు సుమారు 46, 000/- రూపాయల విలువచేసే నిత్యవసర సరుకులు బియ్యం, పప్పు, నూనె, ఉప్పు తదితర వస్తువులను అందజేసి తమ మంచి మనసును చాటుకున్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు సేపూరి గోపాల్, పాలాజీ శ్రీనివాసులు మాట్లాడుతూ 2023 శివరాత్రి రోజున శివశక్తి సంస్థ స్థాపించి అప్పటినుండి గ్రామంలోని పేదవారికి అన్ని రకాలుగా అండగా నిలుస్తూ తమ సంస్థ ఆధ్వర్యంలో సహకారం అందిస్తున్నామన్నారు. భవిష్యత్తులో తమ సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి నిరుపేదలకు తోడుగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పు సురేష్, ఉప్పు భూమారెడ్డి, గాజుల సత్తన్న, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



ఖానాపూర్, నవంబర్ 12(వుదయం విలేఖరి): ఖానాపూర్ నియోజకవర్గం, ఉట్నూర్ మండలం,చలి తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా ప్రజలు జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలని అమ్మ ట్రస్ట్ వ్యవస్థాపకులు బొడ్డు కిరణ్ అన్నారు. ఆ సంస్థ ఆధ్వర్యంలో ఉట్నూరు పట్టణంలో ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా చిన్నారులకు, నిరుపేదలకు దుప్పట్లు,దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ చలి తీవ్రత పెరగడంతో పిల్లలు, ముఖ్యంగా వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అమ్మ వ్యవస్థాపకుడు బొడ్డు కిరణ్ మానవత్వానికి తాసిల్దార్ తో పాటు పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో చందు, సన, గోపి, పృధ్వీ, ధరణి రాజేష్, బొడ్డు నరేష్, సిద్ధం నవీన్, హరి, మరికంటి నారాయణ, సాధని సంతోష్, సూర్య కిరణ్, మల్లికార్జున్, దినేష్, మరికంటి కిరణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేస్తున్నాం..

## - రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద



మంచిర్యాల, నవంబర్ 12, (వుదయం ప్రతినిధి): రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో నూతనంగా నిర్మించిన జూనియర్ కళాశాల గదులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను అభివృద్ధి చేసి సకల సౌకర్యాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకుని విద్యార్థులు ఏకాగ్రతతో విద్య అభ్యసించాలని, ఉన్నత స్థాయిలో రాణించాలని తెలిపారు. విద్య ఎంతో శక్తివంతమైనదని, క్రమశిక్షణతో చదువుకుంటే భవిష్యత్తు బంగారు మయమవుతుందని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై చదువుకోవడమే కాకుండా తమ తల్లిదండ్రులకు సహాయంగా నిలవాలని, విద్యతోపాటు క్రీడారంగంలో రాణించాలని తెలిపారు. సాఫ్ట్, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలని, తద్వారా ఆత్మవిశ్వాసం కలుగుతుందని, క్రమశిక్షణతో మంచి నైపుణ్యం పొందాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు ప్రభుత్వం 51 వేల మంది ఉపాధ్యాయులను నియమించినది తెలిపారు. పాఠశాలలలో అవసరమైన ఫర్నిచర్, ఉపాధ్యాయులు, మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పిస్తుందని తెలిపారు. 2.5 కోట్ల రూపాయల సి ఎస్ ఆర్ నిధులతో అదనపు గదులు నిర్మించడం జరిగిందని, రామకృష్ణాపూర్ లోని గురుకుల పాఠశాలలో 30 లక్షల రూపాయల ఎస్ డి ఎఫ్ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు 15 రోజులలో ప్రతిపాదనలు అందించాలని, విద్యార్థులకు చదువుకునేందుకు మంచి వాతావరణం కల్పించాలని తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని వాటిని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. ఉపాధ్యాయులు తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యలో అభివృద్ధి చెందేలా కృషి చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం వైద్య, విద్యా రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్, ప్రహరీ గోడ, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు ఇతర సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు. 2.5 కోట్ల రూపాయల నిధులతో చేపట్టిన జూనియర్ కళాశాల అదనపు గదులలో తరగతి గదులు, పరిపాలనా విభాగం, ల్యాబ్ ఇతర సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య 3 శాతం పెరిగిందని, ఈ విద్యా సంవత్సరంలో 6 వేల నుండి 7 వేల మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలలో చేరారని తెలిపారు. జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో ఆశ్రమ పాఠశాల అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, కోటపల్లి మండలంలోని ఆశ్రమ పాఠశాలలో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. భీమారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, చెన్నూర్ బాలికల ఆశ్రమ పాఠశాల లలో పనులు జరుగుతున్నాయని, జైపూర్ లోని ఎస్. సి. సంక్షేమ వసతి గృహం కొరకు సి.ఎస్.ఆర్. నిధులు మంజూరయ్యాయని తెలిపారు. జిల్లాలో చేపట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల పనులు పురోగతిలో ఉన్నాయని, త్వరగా పూర్తి చేసే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి రోజు వారు పాఠశాలకు హాజరయ్యేలా పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లాలోని కస్తూరిబా బాలికల విద్యాలయంలో విద్య అభ్యసించి ఎం. బి. బి. ఎస్. సీటు సాధించడం అభినందనీయమని, ఈ విషయాన్ని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని చదువులో రాణించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో చదువుకునేందుకు ప్రతి ఒక్కరికి అవకాశం ఉందని, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం 41 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి/షాది ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మారుమూల ప్రాంతాల్లో కార్పొరేట్ స్థాయిలో విద్యాభివృద్ధికి సౌకర్యాలు

## - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 12(వుదయం ప్రతినిధి): మారుమూలు ప్రాంతాల్లో కార్పోరేట్ స్థాయి విద్యాభివృద్ధికి పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం మహాదేవపూర్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు డ్యుయల్ డెస్కులు, ఆదివాసీ గిరిజన భవనంలో మహిళా స్వయం సహాయక సంఘాలకు వయాట్రీస్ సంస్థ సీఎస్ఆర్ నిధులతో కుట్టుమిషన్లు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశాల్లో కలెక్టర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లోనూ కార్పొరేట్ స్థాయి విద్యా సౌకర్యాలను అందించేందుకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక శ్రద్ధతో విద్యార్థుల కు డ్యూయల్ డెస్క్ లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చాలా యాక్టివ్‌గా పనిచేస్తున్నారని అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కాటారం డివిజన్ పరిధిలోని 26 పాఠశాలలకు మొదటి విడతలో 226, రెండో విడతలో 56 డ్యూయల్ డెస్క్ లు అందచేసినట్లు తెలిపారు. తదుపరి ఆదివాసీ గిరిజన భవనంలో మహిళా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళల ఆర్థిక పురోగతికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిర మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. కుట్టుమిషన్లు పొందిన మహిళలు కుట్టుటలో నైపుణ్యం నేర్చుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. పాఠశాలలు, అంగన్వాడి విద్యార్థులకు యూనిఫామ్స్ కుట్టిస్తుండగా, భవిష్యత్తులో బయట కూడా ఆర్డర్లు తీసుకునేంత స్థాయికి చేరాలని ఆశాభావం



వ్యక్తం చేశారు. సంఘాలు ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేయాలని సూచించారు. నాలుగు నెలల తర్వాత ఇంపాక్ట్ స్టడీ నిర్వహించి నివేదిక సమర్పించాలని డిఆర్డీఓ ను ఆదేశించారు. సీఎస్ఆర్ నిధులతో డ్యూయల్ డెస్క్ లు, కుట్టు మిషన్లు అందించిన వయాట్రీస్ ప్రతినిధి హనీష్ ను అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు,కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల కలెక్టర్ విజయలక్ష్మి, డీఈఓ రాజేందర్, డీఆర్డీఓ బాలకృష్ణ, ఎంపీడీవో రవీంద్రనాథ్, సిడిపిఓ రాధిక, వయాట్రీస్ సంస్థ ప్రతినిధి హనీష్, సింగిల్ విండో చైర్మన్ తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ రాణి బాబు, మాజీ జడ్పీటీసీ అరుణ, ఎంపీటీసీ సుదాకర్ తదితరులు పాల్గొన్నారు.

# యశ్వంత్ దాసరికి "యువ శాంతి దూత" అవార్డు



వరంగల్, నవంబర్ 12 (వుదయం జిల్లా ప్రతినిధి): వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈసిఈ ద్వితీయ సంవత్సరం విద్యార్థి యశ్వంత్ దాసరికి అంతర్జాతీయ శాంతి ప్రోత్సాహక సంస్థ నుండి "యువ శాంతి దూత అవార్డు ప్రదానం చేశారు. ఈ అవార్డును సంస్థ వ్యవస్థాపకుడు మహమ్మద్ సిరాజుద్దీన్ ప్రదానం చేశారు. యశ్వంత్ దాసరి క్రీడా విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, క్రీడా స్ఫూర్తి, క్రమశిక్షణ, శాంతి మరియు సామరస్య విలువలను ప్రోత్సహించినందుకు ఈ గౌరవం లభించింది. యశ్వంత్ దాసరి తల్లిదండ్రులు విజయ్ కుమార్ , వసంత తమ కుమారుడు సాధించిన ఈ గౌరవంపై ఆనందం వ్యక్తం చేశారు. యశ్వంత్ దాసరి మాట్లాడుతూ, "ఈ అవార్డు నాకు గొప్ప ప్రేరణ. భవిష్యత్తులో భారతదేశానికి కీర్తి తేవడానికి ఎయిర్ పిస్టల్ షూటింగ్ రంగంలో మరింత కృషి చేస్తాను," అన్నారు.

# దాతల సహాయంతో మడుపల్లి బస్తి దవాఖానకు బెడ్ డొనేషన్.



మధిర,నవంబర్ 13 (వుదయం ప్రతినిధి): మధిర మున్సిపాలిటీ మడపల్లి గ్రామానికి చెందిన (వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్)శీలం వీర వెంకట రెడ్డి తల్లి శీలం భద్రమ్మ జ్ఞాపకార్థం పేద పేషెంట్లకు ఉచితంగా బెడ్ డొనేట్ చేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీరాజ్ నాయక్, సిహెచ్ఓ వెంకటేశ్వరరావు,గోవిందు,సరోజినీ మరియు బస్తి దావకాన మెడికల్ ఆఫీసర్ కుసుమ,స్టాఫ్ నర్స్ వెంకట్ లక్ష్మి,సపోర్టింగ్ షాప్ విజయకుమార్ గారు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ






ఖానాపురం, నవంబర్ 12 (వుదయం ప్రతినిధి):నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహాయ సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన లక్ష 33 వేల రూపాయల విలువ గల చెక్కులను మండలంలోని బుధరావుపేట, మనుబోతులగడ్డ గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాలకు చెక్కులను ఇరు గ్రామ పార్టీల అధ్యక్షులు లింగిడి వెంకటేశ్వర్లు, ఎస్.కె కమాలుద్దీన్ లు పంపిణీ చేసినట్లు యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మోడెం ఎల్లాగౌడ్ తెలిపారు. బుధరావుపేట గ్రామానికి చెందిన నన్నెబోయిన అనసూర్య కుటుంబానికి 20వేలు, తండ జోష్ణ కుటుంబానికి 20వేలు, ఎస్.కె యాకుబ్బి కుటుంబానికి 26వేలు, బండారి శ్రావణి కుటుంబానికి 25వేల రూపాయల విలువగల చెక్కులను అందజేశారు, అలాగే మనుబోతులగడ్డ గ్రామానికి చెందిన బొంత ఎల్లమ్మ కుటుంబానికి 16వేలు, వల్లేపు మేఘన కుటుంబానికి 26 వేల రూపాయల విలువగల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్, ప్రధాన కార్యదర్శి ఎస్.కె లాల్ సాహెబ్, సహాయ కార్యదర్శి మేకల వరదయ్య, బ్లాక్ కాంగ్రెస్ సభ్యుడు గిరగని నర్సయ్య, మండల ప్రచార కార్యదర్శి పసునూరి వెంకన్న, నాయకులు నరగాని సమ్మయ్య, కోడి శ్రీశైలం, ఎస్.కె చాంద్ పాషా, గుడిసె సూరయ్య, గఫూర్, బొంత శీను, భూక్య రాములు, శివరాత్రి ఎల్లస్వామి, పోలు శ్రీను, ఎస్.కె మహబూబ్ పాషా, గోవిందు కుమారస్వామి, వల్లెపు శ్రీను, ఓర్సు సంపత్, ఓర్సు శేఖర్, దూడయ్య, కొరివి ఎల్లయ్య,ఆబోతు రవికుమార్, వేల్పుల యాకన్న, బోదాసు ఉపేందర్, వల్లెపు అనిల్, వల్లెపు సుమన్, ఎస్ కే సైదులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యమిత్రుడికి 50 వేలు ఆర్థిక సహాయం



రాయపర్తి నవంబర్ 12 ( వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల పదవతరగతి 1997 -98 బ్యాచ్ పూర్వ విద్యార్థులు రాయపర్తి మండల కేంద్రానికి చెందిన బండారి రాజు భార్య బండారి రమ మృతి చెందిన విషయం తెలిసి పేదరికం, లో ఉన్న రాజు కు, వారీ బాల్య మిత్రులు, మేమున్నాము అంటు ఆర్థిక సహాయం గా 50.000 రూపాయలు సహాయం అందించారు . కనీసం రెక్క ఆడితే డొక్కా నిండే తన మిత్రుడి స్థితిని చూసి ఐక్యంగా ఆర్థిక సహాయానికి ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందజేశారు.ఆపదలో ఉన్న బాల్యమిత్రుడి కుటుంబాన్ని ఆర్థిక సహాయంతో ఆదుకున్న పూర్వ విద్యార్థులను గ్రామస్తులందరూ అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో బాల్య మిత్రులు సిహెచ్ రవి, ఎండి రఫీ, ఎండిఅఫ్రోజ్, పి, కర్ణాకర్ రెడ్డి ఎండి, ఫెరోజ్, జే, యాకన్నా , జె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే



శాయంపేట,12 (వుదయం ప్రతినిధి): వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు(బుధవారం) ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు భూపాలపల్లి నియోజకవర్గం శాయంపేట మండలం గట్లకానిపర్తి, మాందారిపేట, పత్తిపాక, శాయంపేట, మైలారం, జోగంపల్లి, పెద్దకోడెపాక గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలతో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులు ఆరుగాలం కష్టపడి శ్రమించి పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రజా ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరలు పొందాలని రైతులను ఎమ్మెల్యే కోరారు. రైతుల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఎవరూ ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా జరపాలని సంబంధిత శాఖల అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే. మండల పర్యటనలో భాగంగా శాయంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 62 మంది కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.62,07,192 విలువైన చెక్కులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద, నిరుపేద కుటుంబాల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తూ, సబ్బండ వర్గాల ప్రజలకు అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ పథకం ఆర్థికంగా ఎంతో తోడ్పాటును అందిస్తుందని తెలిపారు. మహిళల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు.

# బీసీ రిజర్వేషన్లకై పోరాటం ఉధృతం

**-తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం**
**-నేడు పెద్దపల్లిలో బీసీ సంక్షేమ సంఘం ధర్నా**



పెద్దపల్లి,నవంబర్ 12: (వుదయం ప్రతినిధి): తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆదేశాల మేరకు,బీసీల హక్కులు మరియు 42 శాతం రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా ఉద్యమాన్ని ఉధృతం చేయడానికి పెద్దపల్లి జిల్లాలో నూతన కార్యవర్గ నియామకం జరిగింది. పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కందుల సదాశివ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో జిల్లా మరియు మండల స్థాయిలకు నూతన కార్యవర్గ నియామక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గానికి మరియు పలు మండలాలకు నూతన నాయకులను నియమించారు. జిల్లా ఉపాధ్యక్షులుగా గుర్రాల వీరేశం,జిల్లా సహాయ కార్యదర్శులుగా వంగ రవీందర్, కొమ్ము కరుణాకర్,దండే వెంకటేశ్వర్లు,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చర్లపల్లి రాజు గౌడ,ధర్మారం మండల ప్రధాన కార్యదర్శి మూల మల్లేశం గౌడ్,ఓదెల మండల ప్రధాన కార్యదర్శి రాపోలు హనుమంతరావును నియమించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చర్లపల్లి సురేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై,పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల అశోక్ పటేల్,జిల్లా ఉపాధ్యక్షులు దాసరి కొమురయ్య యాదవ్,జిల్లా సలహాదారులు డాక్టర్ మంద భాస్కర్ యాదవ్ లతో కలిసి నూతనంగా నియమితులైన నాయకులకు నియామక పత్రాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బీసీల ఐక్యతతోనే హక్కులు సాధించుకోగలమని ఉద్ఘాటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల లక్ష్యం మేరకు సంఘం పోరాటం చేస్తుందని,రాబోవు రోజుల్లో బీసీ సంఘం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు. రిజర్వేషన్ల డిమాండ్ సాధనలో భాగంగా నవంబర్ 13న పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి బీసీ నాయకులు,కార్యకర్తలంతా పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీని సందర్శించిన ఎంపీడీవో వనపర్తి అద్వైత



ఖానాపురం, నవంబర్ 12 (వుదయం ప్రతినిధి): మండలంలోని రంగాపురం గ్రామపంచాయతీని ఎంపీడీవో వనపర్తి అద్వైత సందర్శించి రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో జరుగుతున్న పనుల వివరాలను కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం డంపింగ్ యార్డ్ లను పల్లె ప్రకృతి వనాలను పరిశీలించారు అలాగే అంగన్వాడి సెంటర్ ను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేస్తూ, అంగన్వాడి సెంటర్ ను శుభ్రంగా ఉంచుకోలని టీచర్ కు ఆయాకు తెలుపుతూ అంగన్వాడి సరుకులను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం పాఠశాలను సందర్శించి విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అబితాబేగం, పాఠశాల ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్, ఆయా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి గ్రామస్తులు ఆర్థిక సహాయం



ఖానాపురం, నవంబర్ 12 (వుదయం ప్రతినిధి): మండలంలోని రంగాపురంలోని నిరుపేద కుటుంబానికి చెందిన జక్కుల సమ్మాలు ఇటీవలే అనారోగ్యంతో మృతి చందగ మృతుని కుటుంబాన్ని గ్రామస్తులు పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి పార్టీలకు అతీతంగా గ్రామస్తులు 41వేల 100 రూపాయల నగదు 5 క్వింటాళ్ల బియ్యాన్ని మృతుని కుటుంబానికి గ్రామస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిండి కుమార్, బందారపు శ్రీనివాస్, వేల్పుల రాజాలు, మాచర్ల శ్రీనివాస్, భూక్య నరసింహ, బొమ్మెర మునేందర్, గుగులోతు నరేష్, గాడుదుల రమ, చిట్టబోయిన ప్రవీణ్, రాజారాం వేణు, మాచర్ల నరేష్, గుగులోతు వెంకన్న, వేల్పుల చిన్న రాజాలు, కడారి ఐలయ్య, జక్కుల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో పేట పట్టణంలో వైద్య సేవలు



నారాయణపేట నవంబర్ 12(వుదయం ప్రతినిధి) నారాయణపేట పట్టణ ప్రజలకు అందుబాటులో వైద్యసేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం.పర్ణిక రెడ్డి రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ అధికారులతో మాట్లాడి ఆసుపత్రి ఏర్పాటు చేయించడంతో పట్టణ ప్రజలకు త్వరలో వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.గత కొన్ని నెలల క్రితం పట్టణంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనములో వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం.పర్ణిక రెడ్డి మాట్లాడి హాస్పిటల్ నిర్వహణకు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ స్థలం అణువుగా లేదని నివేదించడంతో పట్టణంలోని ప్రభుత్వ చిల్డ్రన్స్ హాస్పిటల్ లోనే వైద్య సేవలు అందించేందుకు ఎట్టకేలకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.అతి త్వరలో పట్టణ ప్రజలకు వైద్య సేవలు ప్రారంభిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.అందులో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం.పర్ణిక రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే వ్యక్తిగత పి.ఏ చిట్టెం.మాధవ్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి.సలీం,సీనియర్ నాయకులు గందే. చంద్రకాంత్,మార్కెట్ డైరెక్టర్ బోయ శరణప్ప,సతీష్ గౌడ్ లతో కలిసి బుధవారం వైద్యఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారి బిక్షపతి,డాక్టర్. కె.మల్లికార్జున్ పట్టణంలోని పాత బస్టాండ్ దగ్గర ఉన్న ప్రభుత్వ చిల్డ్రన్స్ హాస్పిటల్ భవన సముదాయాన్ని పరిశీంచారు.రాబోయే పక్షం రోజుల్లో ఈ చిల్డ్రన్స్ హాస్పిటల్ ప్రారంభయించడం జరుగుతుందని,హాస్పిటల్ లో రోజువారీగా ముగ్గురు ఎంబిబిఎస్ డాక్టర్లతో ఓ.పి వైద్య సేవలు, పెషేంట్ లకు అవసరమైన మందులు అందించడం జరుగుతుందని, అదేవిధంగా అవసరమైన వారికి రక్త పరీక్షలు కూడా చేయడం జరుగుతుందని తెలిపారు. రాత్రి వేళల్లో అత్యవసర సేవలు అందించే విధంగా డాక్టర్లు ప్రతి రోజు ఈ హాస్పిటల్ లో అందుబాటులో ఉంటారని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.వైద్య సేవలు ప్రారంభించేందుకు గాను యుద్ధప్రతిపదికన అన్ని మౌలిక వసతులు సమాకుర్చడం కోసం అధికారులు చర్యలు చేపట్టినట్లు వారు తెలిపారు. ప్రజల ఆరోగ్యం పై ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ ఓ డాక్టర్ గా ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం.పర్ణిక రెడ్డి ప్రజల ఆరోగ్యంపై చిత్త శుద్ధితో పనిచేస్తూ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పట్టణ అధ్యక్షులు ఎండి.సలీం పేర్కొన్నారు. చిట్టెం.పర్ణిక రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాతనే పేట ప్రజలకు మెరుగైన ప్రభుత్వ వైద్య సేవలు అందుతున్నాయన్నారు.పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం.పర్ణిక రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరపున సుమారు 9 కోట్ల రూపాయలను మంజూరు చేయించారని,ఆ నిధులతో రాబోయే రెండు నెలల్లో ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్న పాత ఏరియా ఆసుపత్రి భవనంను కూల్చి వాటి స్థానంలో ప్రసుతి సేవలు, చిన్న పిల్లలకు వైద్యం,అత్యవసర వైద్యసేవలు అందించే విధంగా 30 పడకలతో కొత్త ఆసుపత్రి భవనాన్ని నిర్మించడం జరుగుతుందని తెలిపారు.గత పాలకులు పట్టణానికి దూరంగా జిల్లా ఆసుపత్రి నిర్మాణం చేపట్టిన నోరు మెదపలేదని,ఇప్పుడు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల దృష్టి మళ్ళించి రాజకీయంగా లబ్ది పొందాలనే ఉద్దేశ్యంతో ఆందోళనలను చేసన్తూ స్వార్థ రాజకీయాలు చేస్తున్నారన్నారు.సీనియర్ నాయకులుగా నియోజకవర్గ అభివృద్ధికి సలహాలు ఇచ్చి ప్రోత్సహం అందించకుండా, ఎమ్మెల్యేపై విమర్శలు చేయడం వారికి తగదన్నారు.

# దేశంలోనే జిల్లాను ప్రథమ స్థానంలో నిలిచేలా అధికారులు కృషి చేయాలి,

- పీఎం ధన్ ధాన్య కృషి యోజన ప్రణాళికలను రూపొందించి, పక్కాగా అమలు చేయాలి,
- రైతుల ఆదాయ వృద్ధి లక్ష్యంగా పీఎం ధన్ ధాన్య కృషి యోజన,
- జిల్లాను వ్యవసాయ రంగంలో అగ్రగామిగా తీర్చిదిద్దే లక్ష్యంతో అధికారులు కృషి చేయాలి,
- నాగర్ కర్నూల్ జిల్లా నోడల్ అధికారి నీతు కుమారి ప్రసాద్,
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,




నాగర్ కర్నూల్ నవంబర్ 12(వుదయం ప్రతినిధి)బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన అమలుకు సంబంధించిన సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీ మరియు పీఎం డీడీకేవై జిల్లా నోడల్ అధికారి నీతూ కుమారి ప్రసాద్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ, ఉద్యాన, సాగునీటి, బ్యాంకింగ్, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులతో శాఖ వారిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలు వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారుఈ సందర్భం గా నీతూ కుమారి ప్రసాద్ మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలవుతున్న పీఎం ధన్ ధాన్య కృషి యోజనను సమర్థవంతంగా అమలు చేయాలని ఆమె అధికారులను కోరారు. ప్రతి శాఖాధికారితో ప్రత్యేకంగా చర్చిస్తూ, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలు స్థితిని సమీక్షించారు. జిల్లాలో పీఎం ధన్ ధాన్య కృషి యోజనను సమర్థవంతంగా అమలు చేసేందుకు అవసరమైన చర్యలు, అడ్డంకులు, పరిష్కార మార్గాలను విపులంగా తెలుసుకున్నారు. ఈ పథకం ద్వారా రైతులు లాభదాయకమైన పంటలను సాగు చేసే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. తక్కువ వ్యవసాయ ఉత్పాదకత కలిగిన జిల్లాలను గుర్తించి, ఉత్పత్తి పెంచడం, నీటి వినియోగాన్ని సమర్థవంతం చేయడం, మార్కెట్‌కు అనుగుణమైన పంటలపై దృష్టి పెట్టడం లక్ష్యంగా ఈ పథకం రూపొందించబడిందని వివరించారు. ఈ మేరకు దేశవ్యాప్తంగా 100 జిల్లాలను ఎంపిక చేసి, ప్రతి ఏడాదీ రూ. 24 వేల కోట్ల నిధులను ఆరు సంవత్సరాల పాటు కేటాయిస్తామని తెలిపారు. పీఎం ధన్ ధాన్య కృషి యోజన కింద 11 మంత్రిత్వశాఖల పరిధిలోని 36 పథకాలను సమ్మిళితం చేసి అమలు చేయనున్నట్లు చెప్పారు. ఈ పథకం వ్యవసాయ రంగ అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తుందని, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం ముఖ్యమని తెలిపారు.రైతుల ఆదాయాన్ని పెంచడం, వ్యవసాయ ఉత్పత్తిని మెరుగుపరచడం, మరియు వ్యవసాయాన్ని లాభదాయక వృత్తిగా మార్చడం పీఎం ధన్ ధాన్య కృషి యోజన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రైతులు ఒకే రకమైన పంటలపై ఆధారపడకుండా, వైవిధ్యమైన పంటలను సాగు చేయడం ద్వారా మార్కెట్‌లో మంచి ధరలు పొందవచ్చని తెలిపారు. సుస్థిర వ్యవసాయ పద్ధతులు అవలంబించడం ద్వారా నీటి వనరుల వినియోగం సమర్థవంతంగా జరుగుతుందని, నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు. ఈ పథకం ద్వారా రైతులు మాత్రమే కాకుండా, ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ వంటి అనుబంధ రంగాల లబ్ధిదారులు కూడా లాభం పొందగలరు. వీరి ఆదాయ వృద్ధి కూడా సమగ్ర గ్రామీణ అభివృద్ధికి దోహదం చేస్తుందని అన్నారు.మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయడం, ఆధునిక సాగు పద్ధతులను ప్రోత్సహించడం, ఉత్పాదకతను పెంచే లక్ష్యంతో రైతులకు విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో పలు సాగునీటి ప్రాజెక్టులు ఉండటంతో నీటి లభ్యత పుష్కలంగా ఉందని, దీనిని సమర్థంగా వినియోగించి మత్స్య పరిశ్రమ అభివృద్ధి సాధించవచ్చని చెప్పారు. పీఎం ధన్ ధాన్య కృషి యోజన సద్వినియోగం చేసుకుంటే నాగర్ కర్నూల్ జిల్లా దేశంలో వ్యవసాయ అనుబంధ ఉత్పాదక రంగాల్లో అగ్రగామిగా నిలుస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.కేంద్ర పథకాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రైవేట్ రంగాల భాగస్వామ్యంతో అనుసంధానం చేసి రైతులకు మరింత సమర్థవంతమైన లాభాలు చేకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన క్షేత్రస్థాయిలో అధికారులు సర్వే నిర్వహించాలని, ప్రతి మండలంలో ఉత్పాదకత, పంట వైవిధ్యం, నీటి వనరులు, మార్కెట్ సదుపాయాలు, రుణాల లభ్యత, శీతల గిడ్డంగుల పరిస్థితి వంటి అంశాలను విశ్లేషించాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో సమస్యలను అధ్యయనం చేస్తూ రైతులకు ప్రయోజనాలు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పనితీరును నీతూ కుమారి ప్రసాద్ ప్రత్యేకంగా ప్రశంసించారు. రైతుల ఆదాయం పెంచేందుకు, సాగు వ్యయాలను తగ్గించేందుకు, ఆధునిక వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించేందుకు కలెక్టర్ చూపిస్తున్న కృషి ప్రశంసనీయమని నోడల్ అధికారి నీతు కుమారి ప్రసాద్, అభినందించారు.నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ, జిల్లాలోని 20 మండలాల్లో వ్యవసాయ ఆధారిత పంటల సాగు విస్తీర్ణం, పంటల రకాలు (వరి, పత్తి, మొక్కజొన్న, వేరుశనగ, మిరప), సాగునీటి వనరులు, నేల సాంద్రత, రైతుల స్థితిగతులపై వివరాలు సమర్పించారు. ప్రతి శాఖ వారీగా రూపొందించిన పథకం అమలు ప్రణాళికలను కూడా వివరించారు. జిల్లాలో రానున్న 6 సంవత్సరాల పాటు పంట ఉత్పాదకత పెంచడం, పంటల మార్పిడి, సుస్థిర వ్యవసాయ విధానాలను ప్రోత్సహించే విధంగా ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన అమలుకు పక్కాగా సమగ్ర కార్యాచరణ వార్షిక ప్రణాళికను పకడ్బందీగా రూపొందించి అమలు చేసే ప్రతి అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ వివరించారు. జిల్లాలో ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో పాటు రైతులకు అవగాహన కార్యక్రమాలు కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. సమావేశం చివరిలో జిల్లా స్థాయి అధికారులు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. నీతూ కుమారి ప్రసాద్ వారు అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి పీఎం ధన్ ధాన్య కృషి యోజన విజయవంతంగా అమలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్, జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, జిల్లా మత్స్యశాఖ అధికారిని డాక్టర్ రజిని, జిల్లా పశు సమర్థిక శాఖ అధికారి జ్ఞాన శేఖర్, జిల్లా డైరీ డిడి సత్యనారాయణ రెడ్డి, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి మురళి ఇతర వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్ఫోసిస్ లిమిటెడ్ లో ఇంజనీర్ ఉద్యోగాలకు ఎంపికైన సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు



సత్తుపల్లి నవంబర్ 12 (వుదయం ప్రతి నిధి): బి.గంగారం. సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీలు మరోక ప్రముఖ సాఫ్ట్ వెర్ కంపెనీ అయిన ఇన్ఫోసిస్ లిమిటెడ్ వారి రిక్రూట్మెంట్ డ్రైవ్ లో సాఫ్ట్ వెర్ సిస్టం ఇంజనీర్ (ట్రైనీ ) ఉద్యోగాలకు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సియస్ఈ) కంప్యూటర్ సైన్స్, మెషిన్ లెర్నింగ్ (సి యస్ యం)ప్రస్తుతం నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థినీలు 04మంది ఎంపికైనట్లు కళాశాల ట్రైనింగ్, ప్లేస్ మెంట్ ఆఫీసర్ డాక్టర్ డియన్ వి కృష్ణారెడ్డి తెలిపారు. ఇన్ఫోసిస్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిదులు విద్యార్థినీ,విద్యార్థులకు జాతీయస్థాయిలో ఇంటర్వ్యూలు నిర్వహించటం జరిగిందని. ఈ ఇంటర్వ్యూలకు కళాశాల నుంచి 52మంది విద్యార్థినీ,విద్యార్థులు హాజరు అయినట్లు చెప్పారు. ఈ ఇంటర్వ్యూలను కంపెనీ యొక్క విధానంలో రాతపరీక్ష,టెక్నికల్ రౌండ్, హెచ్ ఆర్ రౌండ్ మరియు మౌఖిక ఇంటర్వ్యూ ద్వారా సిస్టం ఇంజనీర్ (ట్రైనీ)ఇంజినీర్లుగా 04మందిని ఉద్యోగాలకు ఎంపిక చేయడం జరిగిందని కంపెనీ ప్రతినిదులు తెలిపారు. అదేవిధంగా ట్రైనీ ఇంజినీర్లుగా కేటగిరిలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సియస్ఈ) విభాగం నుంచి 02, కంప్యూటర్ సైన్స్, మెషిన్ లెర్నింగ్ (సి యస్ యం)విభాగం నుంచి 02మంది మొత్తం 04మంది ఉద్యోగాలు పొందినట్లు కళాశాల సెక్రటరియేట్ & కరస్పాండెంట్ శ్రీ దాసరి.ప్రభాకర్ రెడ్డి పత్రిక ప్రకటన విడుదల చేస్తూ ఈజాతీయస్థాయిలో ఇంటర్వ్యూలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో దాదాపు 562విద్యార్థినీ,విద్యార్థులు ఇంటర్వ్యూ లకు హాజరు అయితే తమ కళాశాల విద్యార్థినీలు మాత్రమే ఉద్యోగాలు పొందినట్లు చెప్పారు. కళాశాల సెక్రటరియేటరి, కరస్పాండెంట్ దాసరి.ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఇటువంటి జాతీయస్థాయి రాత పరీక్ష, ఇంటర్వ్యూల ద్వారా సిస్టం ట్రైనీ ఇంజినీర్లుగా కొలువులు సాధిస్తున్న పరంపరలో మరో అద్భుత అవకాశం అందిపుచ్చుకున్న తమ కళాశాల ఆణిముత్యాలు అత్యున్నత ప్రతిభ కనబరచి సిస్టం ట్రైనీ ఇంజినీర్లుగా ఉద్యోగం సాధించారని వీరి యొక్క విద్య నైపుణ్యం క్షుణ్ణంగా పరిశీలించి వినూత్నవిషయాలపై విద్యార్థినీలు కలిగి ఉన్న అవగాహన ద్వారా సిస్టం ట్రైనీ ఇంజినీర్లుగా వివిధ కేటగిరిల్లో ఇంజినీర్లుగా ఉద్యోగానికి ఎంపిక చేయడం జరుగుతుందని చెప్పారు.చివరి సంవత్సరం పూర్తి అయిన వెంటనే ఉద్యోగంలో చేరవలసి ఉంటుందని.ఉద్యోగాలు సాధించిన విద్యార్థినీలు బెంగళూరు,హైదరాబాద్ లలో ఉద్యోగం చేయవలసి ఉంటుందని. వీరికి జీతం సంవత్సరానికి రూ.3.6 లక్షల ఇవ్వటం జరుగుతుందని చెప్పారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త,విద్యాధికులు,హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత,రాజ్యసభ సభ్యులు మరియు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి.పార్థసారథిరెడ్డి విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి.అన్విదగారు వర్చువల్ గా విద్యార్థినీలు అభినందనలు తెలియజేసారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారి మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా అనేక ప్రముఖ సాఫ్ట్ వెర్ సంస్థల సేవలను వినియోగించుకోవడానికి అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు, తద్వారా విద్యార్థులకు ప్రాజెక్టులు, ఇంటర్న్ల్ షిప్ లు మరియు ఇండస్ట్రియల్ టూర్ లు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరిశేషారత్నకు మారి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మరియు సియస్ఈ విభాగాధిపతి డాక్టర్ షేక్.యాకూబ్ కళాశాల ఏఐ%డ%యంయల్,ఏఐ%డ%డియన్ విభాగాధిపతి డాక్టర్ తోటకూరవీరన్న కళాశాల ట్రైనింగ్%డ%ప్లేస్ మెంట్ ఆఫీసర్ డాక్టర్ డియన్ వి కృష్ణారెడ్డి అన్నీఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు పాల్గొన్నారు.డిపార్ట్ మెంట్ ప్లేస్ మెంట్ ఇన్ చార్జీలు, కళాశాల ఫ్యాకల్టీ మెంబర్స్ ఉద్యోగ అర్హత సాధించిన విద్యార్థినీ,విద్యార్థులకు అభినందనలు తెలిపారు .

# భూ భారతి, సాధాబైనామా దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 12(వుదయం ప్రతినిధి): భూ భారతి, సాధాబైనామా దరఖాస్తుల పరిశీలనలో వేగం తీసుకురావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మహదేవపూర్ తహసీల్దార్ ను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం మహదేవపూర్ తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూ భారతి, సాదా బైనామా దరఖాస్తుల పరిశీలనను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ పాల్గొన్నారు.సమీక్ష సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి, సాదా బైనామా దరఖాస్తులను వేగవంతంగా పరిశీలించాలని సూచించారు. ప్రతి దరఖాస్తుపై స్పష్టమైన పరిశీలన నివేదిక ఉండాలని తిరస్కరణ జరిగితే, సవివరమైన కారణాలు తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు.పౌరులకు ఇబ్బందులు లేకుండా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, భూ సంబంధిత ప్రజా సేవలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ తెలిపారు.తహసీల్దార్ రామారావు, నాయబ్ తహశీల్దార్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గడ్డిపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి ఉత్తమ్.



సూర్యాపేట నవంబర్ 12(వుదయం): అన్నదాతలకు అన్ని విధాలుగా రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన గడేపల్లి మండలంలోని గడ్డిపల్లి గ్రామం లో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి తేమశాతాన్ని పరిశీలించి రైతులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే ఒక్క సీజన్లో 150 లక్షల మెట్రిక్ టన్నుల పంట పండించిన రాష్ట్రం తెలంగాణ అన్నారు. ప్రభుత్వమే 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 25వేల కోట్ల రూపాయలతో సేకరించి చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఎంసీపీ నిబంధన మేరకు తేమ శాతం 17 రాగానే ధాన్యం కొనుగోలు చేసి 48 నుంచి 72 గంటల్లో రైతుల అకౌంట్లో మద్దతు ధరతో కలిపి బోనస్ డబ్బులు చెల్లించడం జరుగుతుందన్నారు. అనంతరం పొనుగోడు చెరువు లో ఉచిత చేప పిల్లల పంపిణీ ప్రారంభించి చేప పిల్లలు చెరువులో వదిలారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ కే నరసింహ , ఆర్డీవో శ్రీనివాసులు, డిఎస్ఓ మోహన్ బాబు, డిఎం రాము, తాసిల్దార్ కవిత తదితరులు పాల్గొన్నారు.

# సత్యమేవ జయతే ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు



బెల్లంపల్లి, నవంబర్12 (వుదయం ప్రతినిధి): విద్యార్థినుల్లో దేశభక్తి, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను పెంపొందించాలనే లక్ష్యంతో సత్యవేవ జయతే ఫౌండేషన్, ఆధ్వర్యంలో బుధవారం తాండూర్ మండలంలోని ప్రభుత్వ గురుకులం, కస్తూర్బా గాంధీ బాలికా పాఠశాలల్లో వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు సత్యమేవ జయతే ఫౌండేషన్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆశం అశోక్ మరియు కొమురం భీం జిల్లా ఇంచార్జి మూలమఠం శివ ప్రసాద్ లు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యం ధర్మం కృషి విజయానికి మూలమని, విద్యార్థులు నిజాయితీ, కృషి మార్గంలో నడిస్తేనే భారత భవిష్యత్తు బలపడుతుందని, పుస్తకాలకతీతంగా ఆలోచించే విద్యార్థినులే దేశ భవిష్యత్తు నిర్ణయిస్తారు. విద్య కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాదని, ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసానికి, సమాజానికి మార్గదర్శకులుగా ఎదగడానికి దోహదం చేస్తాయన్నారు. సేవాస్ఫూర్తి, దేశభక్తి పెంపొందించడమే మా ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్య అతిథిగా ధర్మప్రచారకులు వేణుగోపాల్‌రావు పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో కస్తూర్బా ఇంచార్జి కవిత ఉపాధ్యాయినులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# కృషి వాస్ సమస్త ద్వారా రైతులకు శిక్షణ మరియు అవగాహన




దమ్మపేట నవంబర్ 12 (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మల్లారం రైతు వేదిక నందు కృషి వాస్ సంస్థ ద్వారా రైతులకు శిక్షణ మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది శిక్షణ మరియు అవగాహన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ వేల్పుల బాబురావు, శ్రీ పి రవికుమార్, మరియు కృషి వికాస్ కోఆర్డినేటర్ శ్రీ విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ , నరసింహారెడ్డి, రాజశేఖర్, మరియు మండల వ్యవసాయ అధికారి దమ్మపేట మండలంలోని అందరు ఇస్తున్న అధికారులు రైతులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ వేల్పుల బాబురావు, మాట్లాడుతూ యాప్ ద్వారా మనం ప్రతి రైతు యొక్క పంట పొలాలని జోగింగ్ చేయడం వలన వెళ్ళినప్పుడు ముందుగా గుర్తించి దానికి నివారణ చర్యలు చేపట్టడానికి వీలుగా ఉంటుందని తెలియజేశారు అదేవిధంగా శ్రీ శ్రీకాంత్, మాట్లాడుతూ కృషి యాప్ ద్వారా రైతులు పెట్టుబడిన తగ్గించి అధునాతనక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతు ముంగిట్లో తీసుకురావడం జరుగుతుందని అదేవిధంగా ఈ కార్యక్రమం జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా దమ్మపేట మండలాన్ని ఎంపిక చేయడం జరిగిందని తెలియజేయడం జరిగింది.

# విద్యార్థులను అభినందించిన జిల్లా విద్యాశాఖ అధికారి



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 12(వుదయం ప్రతినిధి): రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ వాలీబాల్ పోటీలకు ఎంపికైన మహాదేవపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ అభినందించారు ఈ నెల 13 నుండి 15 తేదీలలో మేడ్చెల్ జిల్లా లో జరిదే రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ మరియు వాలీబాల్ పోటీలకు ఎంపిక ఐన విద్యార్థులు రంజిత్, జీడీ కైలాశ్ లను గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ అభినందించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం సంతోషకరమైన విషయం ఇంకా కష్ట పడి రాష్ట్ర స్థాయిలో నే కాకుండా జాతీయ స్థాయిలో కూడా రాణించాలని అదేవిధంగా ఆటలతో పాటు చదువు లో కూడా పట్టుదలతో కష్టపడలని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్ , ఉపాధ్యాయులు బి రాజిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రాజయ్య, దేవేందర్ రెడ్డి, లచ్చయ్య, పీడీ శిరంగి రమేష్, అనిల్,సమ్మయ్య అనిత, షాజహ, కవిత, కిరణ్ కుమార్, కోటేశ్వరరావు శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాల మైదానంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 12(వుదయం ప్రతినిధి): మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని పిఎసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు మహాదేవపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో గత సంవత్సరం ఎర్ర చెరువు ప్రాంతంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయగా గత సంవత్సరం కురిసిన అకాల వర్షాలకు ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని దానిని దృష్టిలో పెట్టుకొని ఈ సంవత్సరం మహాదేవపూర్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల మైదానంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని రైతులు గమనించి సహకరించాలని కోరారు.

# ఇద్దరు ద్విచక్ర వాహన దొంగల అరెస్ట్.

- 20 లక్షల విలువైన 26 బైకులు స్వాధీనం చేసుకున్న పోలీసులులి



సూర్యాపేట నవంబర్ 12 (వుదయం): ఖరీదైన బైకులే లక్ష్యంగా దొంగతనాలు చేస్తున్న ఇద్దరు వ్యక్తులను సూర్యాపేట రెండవ పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ నరసింహ మీడియా సమావేశంలో నిందితుల వివరాలు వెల్లడించారు. సూర్యాపేట రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖమ్మం క్రాస్ రోడ్ లో బుధవారం తెల్లవారుజామున ఇన్స్పెక్టర్ వెంకట్ ఆధ్వర్యంలో ఎస్సై సురేష్ తన బృందంతో తనిఖీ నిర్వహిస్తుండగా ద్విచక్ర వాహనంపై ఓ వ్యక్తి అనుమానస్పదంగా వెళుతుండగా అతన్ని ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ నెట్వర్క్ సిస్టం ద్వారా తనిఖీ చేయగా నిందితుడు వేమూరి కృష్ణ చిలుకూరు మండల పరిధిలోని కట్టకొమ్మగూడెం గ్రామానికి చెందినవారడిగా గుర్తించామని అతనిపై గతంలో 150 బైక్ దొంగతనం కేసులు నమోదైనట్లు తెలిపారు. నిందితుడు సూర్యాపేట పట్టణం, ఖమ్మం, మిర్యాలగూడ, నల్గొండ, హైదరాబాద్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో ఖరీదైన బైకులే లక్ష్యంగా చేసుకొని దొంగతనాలు చేస్తున్నట్లు తెలిపారు. 26 మోటార్ సైకిళ్లను తొలగించినట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు.

రేకుల శివకుమార్ నకిరేకల్ మండలం లో హెచ్డిఎఫ్సి బ్యాంకులో సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తూ చుట్టుపక్కల వారికి హెచ్డిఎఫ్సి బ్యాంకు వాహనాల రికవరీ ఏజెంట్గా పని చేస్తున్నట్లు నమ్మబలికే వాడని తెలిపారు.

జల్సాలకు అలవాటు పడిన వేమూరి కృష్ణ రద్దీ ప్రదేశాలలో పార్కింగ్ చేసి ఉన్న ద్విచక్ర వాహనాలను దొంగిలించి రేకల శివకుమార్ ద్వారా ఇతరులకు అమ్మి లాభం గడించేవాడని తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్పి ప్రసన్నకుమార్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఎస్సై సురేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రజ్యోతి రిపోర్టర్ కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షులు నిషిధర్ రెడ్డి.




నవంబర్ 12 భూపాలపల్లి (వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని పెద్ద కోమటిపల్లి గ్రామంలో పర్లపిల్లి మాజీ ఎంపీటీసీ దొంగల రాజయ్య తండ్రి ఐలుకొమ్మురు మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీజేపీ జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి అదేవిధంగా మొగులవల్లి మండల కేంద్రానికి చెందిన ఆంధ్రజ్యోతి విలేఖరి రమేష్ తండ్రి సమయ్య అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది వారి వెంట బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మొరే రవీందర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాజు మండల అధ్యక్షులు మొరే వేణుగోపాల్ రెడ్డి ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు బండారి రవీందర్ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్ మండల ప్రధాన కార్యదర్శ కృష్ణ రెడ్డి వంగ రవి తదితరులు పాల్గొన్నారు

# ఇండస్ వ్యాలీ ఆగ్రో సీడ్స్ ఆధ్వర్యంలో పంట క్షేత్ర ప్రదర్శన




జన్నారం, నవంబర్ 12(వుదయం విలేకరి): జన్నారం మండలం రెండ్లగూడ గ్రామంలో బుధవారం రోజున ముడికే ఐలయ్య వ్యవసాయ క్షేత్రంలో ఇండస్ వ్యాలీ ఆగ్రో సీడ్స్ వారి ఇండస్ అరుణ్(దొడ్డు రకం),ఇండస్ శ్రీవల్లి అనే వరి వంగడాన్ని ఆ కంపెనీ ప్రతినిధులు, ఫర్టిలైజర్స్ యజమానులతో కలిసి పంట క్షేత్ర ప్రదర్శనను నిర్వహించారు.చీడపీడలకు తట్టుకొని అధిక దిగుబడినిస్తుందని కంపెనీ ప్రతినిధి తెలిపారు.ఈ కార్యక్రమంలో డిస్టిబ్యూటర్ సత్యనారాయణ ఫర్టిలైజర్ యాజమానులు మల్యాల రాజన్న,మల్యాల కిరణ్, డీలర్ విజయసాయి ఫర్టిలైజర్స్ యజమాని అఖిల్,కంపెనీ ప్రతినిధులు శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్, రైతులు పాల్గొన్నారు.

# అండర్14 జిల్లా,రాష్ట్ర క్రీడా పోటీలలో భరత్ విద్యార్థులు.




మధిర,నవంబర్ 12(వుదయం ప్రతినిధి): అండర్ 14 క్రీడలలో భరత్ విద్యార్థులు వాలీబాల్ కబడ్డీ మరియు అథ్లెటిక్స్ లో ప్రతిభను చూపించి జిల్లా రాష్ట్రస్థాయిలో భరత్ స్కూల్ విద్యార్థులు పలువురి ప్రశంసలు పొందారు.యరమల శ్రీనివాసరెడ్డి,ఉమ్మినేని కీర్తన వాలీబాల్ మరియు కబడ్డీ పోటీలకు జిల్లా స్థాయి లో ఎంపిక అయ్యారు100 మీటర్స్ రన్నింగ్ రేస్ లో ఎస్కే.అర్బజ్ జిల్లా స్థాయి నుండి స్టేట్ కాంపిటీషన్ కి ఉమ్మడి ఖమ్మం జిల్లా టీంకు ఎంపికయ్యాడు. జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులను భరత్ విద్యాసంస్థల డైరెక్టర్ శీలం వెంకటరెడ్డి, ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు,పి ఈటి నీలిమ తదితరులు అభినందించారు.




# బిజినెస్



## భారత ఐటీ కంపెనీలకు మంచి రోజులు..





భారత ఐటీ రంగంలో మంచి రోజులొచ్చాయి. ఈ ఆర్థిక సంవత్సరం 2026 రెండో అర్థభాగంలో భారతీ ఐటీ కంపెనీలు మెరుగైనా ఫలితాలను నమోదు చేయవచ్చని సెంట్రమ్ రీసర్చ్ నివేదిక అంచనా వేసింది. ఇందులు ప్రధాన కారణం ఏఐ ఆధారిత ప్రాజెక్టులు , మెరుగైన క్లయింట్ భాగస్వామ్యంతో పాటు విచక్షణా వ్యయంలో పెరుగుదల అని తెలిపింది. దీంతో ఇన్నాళ్లు ప్రపంచ వాణిజ్య అనిశ్చితులతో సతమతమవుతున్న కంపెనీలకు ఉపశమనం లభిస్తుందని చెప్పవచ్చు. చాలా రోజుల తర్వాత కంపెనీలు మెరుగైన ఫలితాలు అందుకోవచ్చనే నివేదిక విడుదలైంది. ఈ ఆర్థిక సంవత్సరం 2026 రెండో అర్థభాగంలో మెరుగైన డీల్స్ వృద్ధిని పెంచే అవకాశం ఉందని నివేదిక నొక్కి చెప్పింది. భారత ఐటీ కంపెనీల వ్యాపారం రెండో అర్థభాగంలో వేగం పుంజుకోనుందని తెలిపింది. అందుకు పెద్ద క్లయింట్లతో భాగస్వామ్యాలు, ఏఐ–ఫస్ట్ సర్వీసులకు పెరుగుతున్న డిమాండ్ ప్రధాన కారణమని నివేదిక తెలిపింది. ' ఏఐ ఆధారిత ప్రాజెక్టులు, క్లయింట్ ఎంగేజ్మెంట్‌లో మెరుగుదల, విచక్షణా వ్యయాల ప్రక్రియలో మెరుగుదల వంటి కారణంలతో భారత ఐటీ కంపెనీల వ్యాపారం ఈ ఆర్థిక ఏడాది రెండో అర్థభాగంలో మెరుగైన ఫలితాలు అందుకోనుంది' అని తన నివేదికలో సెంట్రమ్ రీసర్చ్ పేర్కొంది. భారత ఐటీ కంపెనీలు రికవరీ అయ్యేందుకు ప్రధానంగా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ సెక్టార్లు దోహదం చేస్తాయని నివేదిక తెలిపింది. బలమైన ఒప్పంద పైప్‌లైన్, స్కేలబుల్ ఆధునీకరణ కార్యక్రమాల మద్దతుతో ఐటీ కంపెనీలు వేగంగా రికవరీ అవుతాయని నివేదిక తెలిపింది. అయితే, రిటైల్, ఆటోమోటివ్ సెగ్మెంట్లు ఇప్పటికీ వివిధ కారణాలతో ఒత్తడిలోనే ఉంటాయని పేర్కొంది. క్లౌడ్, డేటా, ఏఐలలో పెట్టుబడులు మధ్యస్థ డిమాండ్ పునరుద్ధరణకు దారితీస్తాయని తెలిపింది. ఐటీ సేవలలో స్థిరమైన వృద్ధిని నిర్ధారిస్తాయని, ఈ మార్పు కోసం క్లయింట్ల భాగస్వామ్యం బలంగా ఉందని నివేదిక పేర్కొంది. ఉద్యోగుల నిర్వహణ కూడా స్థిరంగా ఉందని రిపోర్ట్ తెలిపింది.

## పీఎంస్వనిధి పథకాన్ని డిజిటల్ రూపంలో పొందే ఛాన్స్




ప్రభుత్వ రంగ పంజాబ్ నేషనల్ బ్యాంక్(పీఎన్‌బీ) వీధి వ్యాపారులకు గుడ్‌న్యూస్ ప్రకటించింది. పీఎం స్ట్రీట్ వెండార్స్ ఆత్మనిర్భర్ నిధి (పీఎంస్వనిధి), ఇతరబ్యాంకు సౌకర్యాల కోసం డిజిటల్‌పరిష్కారాలను ప్రారంభించినట్లు ప్రకటనలో వెల్లడించింది. దీనికోసం ప్రత్యేక డిజిటల్ ప్లాట్‌ఫామ్, ప్రక్రియను అందుబాటులోకి తీసుకొచ్చామని, దీనివల్ల వీధి వ్యాపారులు భౌతికంగా బ్యాంకు బ్రాంచుల నుంచి మాత్రమే కాకుండా ఇకపై డిజిటల్ మార్గాల ద్వారా ఈ పథకాన్ని మరింత సులభంగా యాక్సెస్ చేయవచ్చని వెల్లడించింది. కోవిడ్–19 మహమ్మారి కారణంగా జీవనోపాధి కోల్పోయిన వీధి వ్యాపారులకు సులభంగా నిధులు లభించేందుకు కేంద్రం తీసుకొచ్చిన పథకమే పీఎంస్వనిధి. బ్యాంకు నిర్ణయంతో దరఖాస్తు, డాక్యుమెంటేషన్ (ఈ–సంతకం), రుణ మంజూరు మొదలైన ప్రక్రియలు సరళంగా, వేగంగా అందుబాటులోకి వస్తాయి. ఇది తమ జవాబుదారీతనాన్ని, టెక్నాలజీ వినియోగంలో నిబద్ధతను సూచిస్తుందని బ్యాంకు అధికారిక ప్రకటనలో పేర్కొంది.

## ఐటీ, ఆటో, మెటల్, ఎఫ్ఎంసీజీ రంగాల్లో వెల్లువెత్తిన కొనుగోళ్లు




దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా లాభాలతో ముగిశాయి. ఐటీ, ఆటో, మెటల్, ఎఫ్ఎంసీజీ వంటి కీలక రంగాల్లో కొనుగోళ్ల మద్దతుతో పాటు, సానుకూల అంతర్జాతీయ పరిణామాలు సూచీలకు దన్నుగా నిలిచాయి. అమెరికాలో సుదీర్ఘ ఫెడరల్ షట్‌డౌన్‌కు ముగింపు పలికే బిల్లును అక్కడి సెనేట్ ఆమోదించడం ప్రపంచ మార్కెట్లలో ఉత్సాహాన్ని నింపింది.ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 335.97 పాయింట్లు లాభపడి 83,871.32 వద్ద స్థిరపడింది. ఉదయం 83,671.52 వద్ద ట్రేడింగ్ ప్రారంభించిన సెన్సెక్స్, రోజంతా సానుకూలంగా కదిలింది. ఐటీ, ఆటో షేర్లలో నిరంతర కొనుగోళ్ల కారణంగా ఒక దశలో 83,936.47 వద్ద గరిష్ఠ స్థాయిని తాకింది. మరోవైపు, ఎన్ఎస్ఈ నిఫ్టీ 120 పాయింట్లు వృద్ధి చెంది 25,694.95 వద్ద ముగిసింది.ఢిల్లీ పేలుడు ఘటనకు సంబంధించిన ఆందోళనలతో దేశీయ మార్కెట్ మొదట కాస్త బలహీనంగా ప్రారంభమైంది. అయితే, అమెరికాలో షట్‌డౌన్ ముగింపు వంటి సానుకూల అంతర్జాతీయ సంకేతాలతో వెంటనే కోలుకుని, రోజు గరిష్ఠ స్థాయి వద్ద ముగిసింది" అని జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ విశ్లేషించారు. రెండో త్రైమాసిక ఫలితాల సీజన్ దాదాపు ముగింపు దశకు చేరిందని, విస్తృత మార్కెట్ అంచనాలను మించి రాణించడంతో ఇది సానుకూలంగా ముగియనుందని ఆయన అభిప్రాయపడ్డారు.సెన్సెక్స్ బాస్కెట్‌లో బీఈఎల్, అదానీ పోర్ట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్, భారతీ ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్, సన్ ఫార్మా, హిందుస్థాన్ యూనిలీవర్, ఎల్‌టీ, టెక్ మహీంద్రా, టీసీఎస్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి.

## జియోతో డబ్బు సంపాదన..

ఈ చిన్న పనితో రూ.72 వస్తూనే ఉంటారు. ముకేశ్ అంబానీ నేతృత్వంలోని దిగ్గజ టెలికాం సంస్థ రిలయన్స్ జియో మరో కొత్త తరహా ఆలోచనతో వచ్చింది. జియో డిజిటల్ ఛాంపియన్ పేరుతో సరికొత్త రిఫరల్ ప్రోగ్రామ్ లాంచ్ చేసింది. తమ అధికారిక సోషల్ మీడియా ఛానల్స్ ద్వారా ఈ కొత్త ప్రోగ్రామ్ ప్రకటించింది. తమ యూజర్లు నెట్‌వర్క్ రిఫర్ చేస్తూ వాటిని రివార్డ్స్‌గా మార్చుకునేందుకు అవకాశం కల్పిస్తోంది. జియో స్టార్టర్ ప్యాక్‌లను ఇతరులకు రిఫర్ చేస్తూ కస్టమర్లు డబ్బులు సంపాదించుకోవచ్చు.అలాగే ఇతర బెనిఫిట్స్ సైతం లభిస్తాయి. అలాగే ఈజీమైట్రిప్ భాగస్వామ్యంతో లైఫ్ స్టైల్ రివార్డ్స్ సైతం అందిస్తోంది. ఎవరైనా జియో డిజిటల్ ఛాంపియన్ అయ్యే అవకాశం ఉంటుంది. ఎవరైతే ఇందులో చేరి డబ్బులు, రివార్డులు సంపాదించాలనుకుంటారో వారు జియోకు చెందిన డిజిటల్ ఛాంపియన్ వాట్సాప్ నంబర్ 80103 53535 నంబర్‌కు నఱ అని మెసేజ్ చేయాలి. దీంతో ప్రోగ్రామ్ సంబంధించిన వివ



దీంతో వారికి సంబంధించిన
తమ స్నేహితులు, బంధువుల
షేర్ చేయాల్సి ఉంటుంది. ఎవరైనా
రూ.349తో రీఛార్జ్ చేసుకున్నట్లయి
అంటే రూ.72 వస్తాయి. అలా
చేసుకుంటే అన్ని సార్లు వస్తూనే ఉ
ఎన్ని రిఫర్స్ అనేది గరిష్ఠ పరిమితి
లేదు. ఎన్నిసార్లైనా లింక్ పంప
రీఛార్జ్ చేసుకోవచ్చు. రీఛార్జ్ చేసు
ప్రతిసారి రూ.72 చొప్పున డబ
గెలుచుకుంటారు. అలాగే అన్
టెడ్ రివార్డ్స్ పొందవచ్చు.
అదనపు బెనిఫిట్స్ సైతం ఉన
మీడియా హ్యాండిల్స్‌లో
పేర్లను జియో పోస్ట్ చేస్తు
టాప్–3కి గోవాట్రిప్ లభి
రోజులు రెండు రా
ఈజీమై ట్రిప్ ద్వారా

పొందవచ్చు. కొత్తకస్టమర్లు సైతం ఈరిఫరల్ ప్రోగ్రామ్ బెనిఫిట్స్ పొందవచ్చు. షేర్ చేసిన లింక్ ద్వారా జియో సిమ్ యాక్టివేట్ చేసు కోవడం ద్వారా బెనిఫిట్స్ అందుతాయి.వారు పాపులర్ బ్రాండ్స్ నుంచి ఆఫర్స్ పొందవచ్చు. ఈజీమైట్రిప్ ద్వారా విమాన టికెట్లపై రూ.2,220 తగ్గింపు పొందడంతో పాటు హౌటల్ ఛార్జీలపై 15 శాతం తగ్గింపు లభిస్తుంది. అజియోలో రూ.1000 పైన కొనుగోలు చేస్తే 20 శాతం డిస్కౌంట్ లభిస్తుంది. స్విగ్గీలో రూ.499పైన ఆర్డర్ చేస్తే రూ.150 తగ్గింపు లభిస్తుంది. అయితే, ఈ బెనిఫిట్స్ క్లెయిమ్ చేసుకోవాలంటే కస్టమర్లు ఆన్‌లైన్ రిఫరల్ లింక్ ద్వారా జియో సిమ్ ఆర్డర్ చేసుకుని సెల్ఫ్ కేవైసీ వెరిఫికేషన్ పూర్తి చేయాల్సి ఉంటుంది.

## 10 కొత్త బైకులను విడుదల చేయనున్న యమహా

ప్రముఖ ద్విచక్ర వాహన తయరీ సంస్థ యమహా భారత మార్కెట్లో మరింత వేగంగా విస్తరించడంపై దృష్టి సారించినట్టు వెల్లడించింది. దీనికోసం దేశీయంగా తదుపరి దశ వృద్ధి ప్రణాళికలో భాగంగా 2026 చివరి నాటికి ఎలక్ట్రిక్ స్కూటర్లతో పాటు కొత్తగా 10 మోడళ్ల బైకులను విడుదల చేస్తామని ప్రకటనలో తెలిపింది. భారత టూవీలర్ మార్కెట్ మరింత వరిస్తించేందుకు, వృద్ధి సాధించేందుకు అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా దేశంలో మధ్యతరగతి ఆదాయం పెరుగుతుండటం ఇందుకు దోహదపడుతుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే తమ అమ్మకాలు 10 శాతం మేర పెరుగుతాయనే నమ్మకం తమకుందని కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్, యమహా మోటార్ ఇండియా గ్రూప్ ఛైర్మన్ ఇటారు ఒటాని చెప్పారు. భవిష్యత్తులో ముఖ్యంగా స్కూటర్లు, ప్రీమియం, డీలక్స్ మోటార్‌సైకిళ్లపై దృష్టి సారిస్తామని ఆయన తెలిపారు. మొత్తం ప్రపంచ వాహన రంగం వృద్ధికే భారత్ కేంద్రంగా ఉంది. అందుకే ప్రీమియం, ఎలక్ట్రిక్ స్కూటర్ల విభాగంపై తాము ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నామన్నారు. కంపెనీ కొత్త ప్రణాళికల్లో భాగంగా 2026 చివరి నాటికి 10 కొత్త మోడళ్లు, 20కి పైగా అప్‌గ్రేడ్ ద్విచక్ర వాహనాలను తీసుకు రానుంది. కాగా, కంపెనీ రెండు




కొత్త మోటార్‌సైకిళ్లను విడుదల చేసింది. ఎక్స్‌ఎస్‌ఆర్155, ఎఫ్‌జెడ్–రేవ్ బైకులను కంపెనీ తీసుకొచ్చింది. 150–160సీసీ సెగ్మెంట్‌లో వీటిని లాంచ్ చేయగా, ఎక్స్‌ఎస్‌ఆర్ ప్రారంభ ధరను రూ. 1,49,990 (ఎక్స్‌షోరూమ్)గా, ఎఫ్‌జెడ్–రేవ్ ధరను రూ. 1,17,218(ఎక్స్‌హౌరూమ్)గా నిర్ణయించినట్టు కంపెనీ పేర్కొంది.

## జడ్డూపై ఏడాది నిషేధం విధించిన ఐపీఎల్

విజయవంతంగా 18 సీజన్లు పూర్తి చేసుకున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ సీజన్ వచ్చే ఏడాది జరగనుంది. ఈ ఏడాది సీజన్‌కు ముందు మెగా వేలం జరగ్గా.. ఈసారి 2026ఐపీఎల్ కోసం మినీ వేలం జరగనున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది డిసెంబర్‌లో మినీ వేలం నిర్వహించనున్నారు. అయితే అంతకుముందు అన్ని ఫ్రాంఛైజీలు తాము అట్టిపెట్టుకునే ఆటగాళ్ల జాబితాను (రిటెన్షన్ లిస్ట్) ప్రకటించాల్సి ఉంటుంది. ఇందుకోసం నవంబర్ 15 డెడ్‌లైన్ అని తెలుస్తోంది. అయితే.. ఇక్కడ రిటెన్షన్ గడువుకు ముందు ఇంట ర్నల్‌గా ఆయా ఫ్రాంఛైజీలు తమకు కావాల్సిన ఆటగాళ్లను దక్కించుకునేందుకు ఇతర ఫ్రాంఛైజీలతో రహస్యంగా చర్చలు జరుపుతున్నాయి. దీనినే ట్రేడ్ డీల్ అనొచ్చు. ఈ ట్రేడ్ డీల్‌లో భాగంగా.. చెన్నై సూపర్ కింగ్స్ తమ స్టార్ ప్లేయర్ రవీంద్ర జడేజా సహా సామ్ కరన్‌ను రాజస్థాన్ రాయల్స్‌కు ఇచ్చి.. ఆ జట్టు కెప్టెన్ సంజూ శాంసన్‌ను దక్కించుకోవడం దాదాపు ఖాయమైందనే తెలుస్తోంది. అధికారిక ప్రకటనే రావాల్సి ఉంది. అయితే

ఈ క్రమంలోనే రవీంద్ర జడేజాకు సంబంధించిన ఒక పాత వివాదం ఇప్పుడు చర్చనీయాంశం అవుతోంది. అదే జడేజాపై ఐపీఎల్ నిషేధం విధించడం. అవును.. జడ్డూ 2010 ఐపీఎల్ సీజన్ ఆడలేదు. వివాదాస్పద వైఖరితో ఆ సీజన్.. జడేజాపై ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ఏడాది పాటు నిషేధం విధించింది. దీని గురించి చాలా మందికి తెలిసుండదు. తెలిసినా ఇప్పుడు అది గుర్తుండి ఉండకపోవచ్చు. అసలు అప్పుడేమైందంటే.. రవీంద్ర జడేజా ఐపీఎల్ తొలి రెండు సీజన్లు (2008, 09).. రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిథ్యం వహించాడు. అయితే తర్వాతి సీజన్ కోసం.. తన సొంత ఫ్రాంఛైజీ అయిన రాజస్థాన్ రాయల్స్‌కు తెలియకుండానే.. మెరుగైన కాంట్రాక్ట్ కోసం వేరే జట్టుతో (రిపోర్ట్స్ ప్రకారం ముంబై ఇండియన్స్ ) రహస్యంగా ట్రేడ్ డీల్ గురించి చర్చలు జరిపేందుకు ప్రయత్నించినట్లు తెలిసింది. అప్పుడు ఫైనల్ స్క్వాడ్ గడువు ముగిసిన తర్వాత చూస్తే.. జడేజా కాంట్రాక్ట్‌లో లేడు. ఈ వ్యవహారంపై అప్పటి ఐపీఎల్ కమిషనర్ లలిత్ మోదీ స్పందించాడు. ఆ సమయంలో జడేజా భారత్ తరఫున కేవలం 19 వన్డేలు, 5 టీ–20లు మాత్రమే ఆడాడు. అప్పుడు జడేజా ఐపీఎల్ నిబంధనల్ని ఉల్లంఘించి.. మరో ఫ్రాంఛైజీతో చర్చలు సాగించాడని అందుకు ప్రతిఫలంగా నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకున్నాడు లలిత్ మోదీ. 'ఐపీఎల్ పాలక మండలి నిర్దేశించిన మార్గదర్శకాలు పవిత్రమైనవి.. వాటిని అందరు ఆటగాళ్లు కచ్చితంగా అనుసరించాలి. ఏ టీంతో అయినా, బీసీసీఐ లేదా ఐపీఎల్ యాజమాన్యంతో.. ఆటగాళ్లు గేమ్స్ ఆడటం, బ్లాక్‌మెయిలింగ్ చేయడం నిబంధనల ఉల్లంఘన కిందికే వస్తుంది. దానిని ఏమాత్రం ఉపేక్షించం.' అని లలిత్ మోదీ చెప్పాడు. దీంతో 2010 సీజన్ నుంచి జడేజా తప్పుకోవాల్సి వచ్చింది. తర్వాత 2011లో కొచ్చి టస్కర్స్ కేరళకు ప్రాతినిథ్యం వహించిన జడేజా.. 2012 నుంచి చెన్నై సూపర్ కింగ్స్‌కు ప్రాతినిథ్యం వహిస్తూ వచ్చాడు.




## శ్రీలంకపై పాకిస్తాన్ విజయం

శ్రీలంక వర్సెస్ పాకిస్తాన్ మధ్య వన్డే సిరీస్ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ టోర్నమెంట్‌లో భాగంగా తాజాగా జరిగిన మొదటి వన్డే మ్యాచ్ లో ఆరు పరుగుల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది పాకిస్తాన్.ఈ మ్యాచ్ లో మొదటి బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్, నిర్ణీత 50 ఓవర్లలో ఐదు వికెట్లు నష్టపోయి 299 పరుగులు సాధించింది. పాకిస్తాన్ స్టార్ ఆటగాడు సల్మాన్ అఘా అద్భుతమైన సెంచరీతో దుమ్ము లేపాడు. 87 బంతుల్లోనే 105 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచాడు సల్మాన్. ఇక 300 లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో శ్రీలంక తేలిపోయింది. నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లు నష్టపోయిన శ్రీలంక 293 పరుగులు మాత్రమే చేసింది. దీంతో ఆరు పరుగులు తేడాతో శ్రీలంక పై పాకిస్తాన్ విజయం సాధించింది. అయితే ఈ మ్యాచ్ సందర్భంగా మాజీ కెప్టెన్ బాబర్ ఆజాం అందుకున్న క్యాచ్ వైరల్ గా మారింది. హరీస్ రవూఫ్ బౌలింగ్ లో సదీర సమరవిక్రమ స్లిప్ లో ఇచ్చిన క్యాచ్ ను బాబర్ డైవ్ చేసి మరీ అందుకున్నాడు. దీంతో మ్యాచ్ టర్న్ అయింది. చివరికి పాకిస్తాన్ విజయం సాధించింది. ఈ తరుణంలోనే బాబర్ అందుకున్న క్యాచ్ వైరల్ అవుతోంది.




## వన్డేల్లో కొనసాగాలంటే.. దేశవాళీల్లో ఆడాల్సిందే



టీ20, టెస్ట్ క్రికెట్‌కు ఇప్పటికే రిటైర్మెంట్ ప్రకటించిన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ప్రస్తుతం వన్డేల్లోనే కొనసాగుతున్నారు. టీమ్‌ఇండియాకు వీరు ఆడాలంటే.. దేశవాళీల్లో పాల్గొనాల్సిందే అని వీరికి బీసీసీఐ సందేశం పంపింది. ఈ నేపథ్యంలో వారు డిసెంబర్ 24 నుంచి ప్రారంభం కానున్న విజరు హజారే ట్రోఫీలో పాల్గొనే అవకాశం ఉంది. 'రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీకి బీసీసీఐ స్పష్టమైన సందేశం పంపింది. భారత్ కోసం వారు ఆడాలనుకుంటే.. తప్పకుండా దేశవాళీలో ఆడాల్సిందేనని తేల్చిచెప్పింది. వారిద్దరూ ఇప్పటికే టీ20, టెస్ట్ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికారు. వన్డేల్లో ఆడాలంటే.. మ్యాచ్ ఫిట్‌నెస్ కోసం వారు దేశవాళీల్లో ఆడాలి' అని బీసీసీఐ అధికారి ఒకరు అన్నా రు. రోహిత్ తాను విజరుహజారే ట్రోఫీ ఆడేందుకు సిద్ధంగా ఉన్నానని ముంబయి క్రికెట్ అసోసియేషన్‌కు తెలిపాడు. అలాగే నవంబర్ 26 నుంచి ప్రారంభం కానున్న సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నమెంట్‌లో కూడా పాల్గొనేందుకు తాను ఆసక్తిగా ఉన్నా నని ఎంసీఏకు చెప్పాడు. సౌతాఫ్రికా, టీమ్ ఇండియా మధ్య నవంబర్ 30 నుంచి వన్డే సిరీస్ ప్రారంభం కానున్న నేపథ్యంలో అతడు సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నమెంట్‌లో చాలా తక్కువ మ్యాచ్‌లు మాత్రమే ఆడే అవకాశం ఉంది. అయితే విరాట్ కోహ్లీ విజరు హజారే ట్రోఫీలో పాల్గొంటాడా? లేదా? అనే విషయంలో ఇంకా స్పష్టత రాలేదు. కోహ్లీ చివరిసారిగా 2010లో దిల్లీ తరఫున ఈ టోర్నీలో పాల్గొన్నాడు. సౌతాఫ్రికాతో టీమ్‌ఇండియా మూడు వన్డేలు ఆడనుంది. దీనికి సంబంధించిన స్క్వాడ్‌ను ఇంకా ప్రకటించలేదు. ఇటీవల ఆస్ట్రేలియాతో ముగిసిన వన్డే సిరీస్‌లో రోహిత్ శర్మ హాఫ్‌సెంచరీ, సెంచరీతో మెరిశాడు. అలాగే వన్డే ఫార్మాట్లో నంబర్1 బ్యాటర్ స్థానాన్ని సొంతం చేసుకున్నాడు. ఈ నేపథ్యంలో రోహిత్ శర్మను వన్డే జట్టు నుంచి బీసీసీఐ తప్పించే సాహసం చేయకపోవచ్చు. ఆసీస్‌తో వన్డే సిరీస్‌లో మొదటి రెండు మ్యాచుల్లో డకౌట్ అయిన విరాట్.. చివరి వన్డేలో మాత్రం హాఫ్ సెంచరీతో ఫామ్‌లోకి వచ్చాడు.

## ఐపీఎల్‌లో కెప్టెన్సీ రికార్డులు..




అత్యధిక మ్యాచ్‌లకు సారథిగా ధోనీఐపీఎల్ చరిత్రలో అత్యధిక మ్యాచ్‌లకు కెప్టెన్‌గా వ్యవహరించిన ప్లేయర్ లిస్ట్‌లో ఎంఎస్ ధోనీ ఎవరికీ అందనంత ఎత్తులో ఉన్నాడు. 2008లో ఐపీఎల్ అరంగేట్ర సీజన్‌లోనే ధోనీ సారథిగా బాధ్యతలు చేపట్టాడు.చెన్నై సూపర్ కింగ్స్ జట్టు నాయకుడిగా ఎన్నికయ్యాడు. ఆ తర్వాత అతడి సారథ్యంలోనే చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఏకంగా ఐదు సార్లు ఛాంపియన్‌గా నిలిచింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లాంటి ప్లేయర్లు సైతం ఐపీఎల్ జట్లకు కెప్టెన్‌లుగా ఉన్నారు. కానీ వారిద్దరూ తమ కెరీర్ తొలి నాళ్లలో కేవలం ప్లేయర్లుగానే జట్టులో కొనసాగారు. దీంతో ఐపీఎల్‌లో అత్యధిక మ్యాచ్‌లకు సారథ్యం వహించిన ప్లేయర్ల లిస్ట్‌లో ధోనీ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఐపీఎల్ చరిత్రలో ఇప్పటివరకు 72 మంది ప్లేయర్లు.. కెప్టెన్‌గా వ్యవహరించారు. ఇందులో కొందరు కేవలం ఒక్క మ్యాచ్‌కే సారథిగా ఉన్నారు. 36 మంది 20కి పైగా మ్యాచ్‌లలో జట్టు నడిపించారు. కేవలం నలుగురు మాత్రమే 100కు పైగా ఐపీఎల్ మ్యాచ్‌లలో టాస్‌కు వెళ్లారు. ఆ నలుగురూ కూడా భారత క్రీడాకారులే కావడం గమనార్హం.

# చక్కని ఆరోగ్యం

ఆలివ్ ఆయిల్ ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లతో నిండిన అత్యంత ఆరోగ్యకరమైన వంట నూనెలలో ఒకటి. దీనిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఎందుకంటే ఇది శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొవ్వును పెంచుతుంది. అలాగే యాంటీఆక్సిడెంట్లు వాపును తగ్గించి అధిక కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తాయి. మనం వంటలో ఉపయోగించే నూనెలలో ఆలివ్ ఆయిల్ అత్యంత ఆరోగ్యకరమైనది అని నిపుణులు చెబుతున్నారు. ఇందులో కేవలం ఆరోగ్యకరమైన కొవ్వులే కాక, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు పుష్కలంగా ఉండటం వలన ఇది మన మొత్తం ఆరోగ్యానికి అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తుంది. ఆలివ్ ఆయిల్‌ను క్రమం తప్పకుండా తీసుకునే వారు ఆరోగ్యంగా ఉంటారని నిపుణులు చెబుతున్నారు. ఆలివ్ నూనెలోని మోనోశాచురేటెడ్ కొవ్వులు శరీరంలో పేరుకుపోయే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. దీనివల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. అలాగే ఇది శరీరంలో చెడు కొవ్వును తగ్గించి.. మంచి కొవ్వును పెంచడానికి సహాయపడుతుంది. నూనెలోని యాంటీఆక్సిడెంట్లు శరీరంలో మంటను తగ్గించి, అధిక కొలెస్ట్రాల్‌ను కూడా నియంత్రణలో ఉంచుతాయి. ఆలివ్ ఆయిల్ చర్మానికి అవసరమైన పోషణను అందించి.. ముడతలు లేకుండా యవ్వనంగా ఉంచుతుంది. ఇందులో ఉండే విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు చర్మ కణాల పునరుత్పత్తికి సహాయపడి, చర్మాన్ని మరింత మెరిసేలా చేస్తాయి. జ్ఞాపకశక్తి కోల్పోవడం, అల్జీమర్స్ వంటి వ్యాధులతో బాధపడేవారికి ఆలివ్ నూనె మెదడు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఇది నరాలకు సంబంధించిన క్షీణత వ్యాధుల ప్రమాదాన్ని కూడా

## గుండె నుంచి షుగర్ దాకా.. ఈ నూనె చేసే అద్భుతాలు



తగ్గిస్తుంది. జీర్ణవ్యవస్థకు సహాయం చేసి మలబద్ధకాన్ని నివారించడంలో ఆలివ్ ఆయిల్ చాలా బాగా పనిచేస్తుంది. ఇది రక్తంలో చక్కెరను నియంత్రించడంలో కూడా ఉపయోగపడుతుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఆలివ్ ఆయిల్ జుట్టు పెరుగుదలకు కూడా చాలా దోహదపడుతుంది. ఇది జుట్టు కుదుళ్లను పోషిస్తుంది. జుట్టు పెరుగుదలకు సరైన వాతావరణాన్ని సృష్టిస్తుంది. దీనిని వాడటం వలన జుట్టుకు మెరుపు వచ్చి పొడవుగా, మందంగా, నిండుగా పెరిగేలా చేస్తుంది. ఆలివ్ నూనెను నేరుగా చర్మానికి, జుట్టుకు ఉపయోగించడమే కాకుండా వంటలో భాగంగా తీసుకోవడం వల్ల కూడా ఈ ప్రయోజనాలన్నింటినీ పొందవచ్చు.


# కిస్మిస్‌ని నీళ్లల్లో నానబెట్టి తింటున్నారా..?



ఎండుద్రాక్ష దీనినే కిస్మిస్ అని కూడా పిలుస్తారు.. ఈ కిస్మిస్‌తో లెక్కకు మించిన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అయితే, వీటిని సరైన సమయంలో సరైన విధానంలో తింటేనే అనుకున్న లాభాలు పొందుతారు. ఇందుకోసం కిస్మిస్‌లను రాత్రంతా నీళ్లలో నానబెట్టి ఉదయం పరగడుపున తీసుకుంటే అద్భుతమైన లాభాలు న్నాయి. అవేంటో తెలిస్తే ఈ రోజు నుండి మొదలుపెడతారు. కిస్మిస్‌లో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కడుపు సంబంధిత సమస్యలు తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు. మధ్యాహ్నం వేళ చాలామందికి ఎనర్జీ తక్కువగా ఉండి నీరసంగా అన్పిస్తుంటుంది. ఈ సమయంలో కిస్మిస్ తినడం అలవాటు చేసుకుంటే చాలా మంచిది. ఇందులో నేచురల్ స్వీట్ ఉంటుంది. నానబెట్టిన కిస్మిస్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇవి తినడం వల్ల తొందరగా కడుపు నిండిన ఫీలింగ్ కలుగుతుంది. తద్వారా బరువు అదుపులో ఉంటుంది.శరీరానికి పొటాషియం, ఐరన్ వంటి పోషకాలు కిస్మిస్‌తో లభిస్తాయి. కిస్మిస్‌లో పోలీఫెనోల్, ఫ్లెవనాయిడ్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ నాశనం చేస్తాయి. స్వెల్లింగ్ తగ్గిస్తుంది. సూక్ష్మ క్రిములు వృద్ధి చెందకుండా కాపాడుతాయి. గుండె వ్యాధులు, కేన్సర్ వంటి వ్యాధుల ముప్పు తగ్గుతుంది. కిస్మిస్ తినాల్సిన సరైన సమయం కిస్మిస్ తినే సరైన సమయం ఉదయం వేళ. రక్తహీనత దూరం చేస్తుంది. నానబెట్టిన కిస్మిస్‌లో ఐరన్ పుష్కలంగా లభిస్తుంది. ఇది ఎర్ర రక్తకణాల ఉత్పత్తికి సహాయపడుతుంది. తద్వారా రక్తహీనత ఏర్పడకుండా కాపాడుకోవచ్చు. నానబెట్టిన కిస్మిస్‌లోని ఫ్రక్టోస్, గ్లూకోజ్ మీకు తక్షణ శక్తిని అందిస్తుంది. అలాగే రోజంతా ఉల్లాసంగా ఉండేలా చేస్తాయి. రెగ్యులర్‌గా వీటిని తింటే చర్మ సౌందర్యం మెరుగుపడుతుంది. నానబెట్టిన కిస్మిస్‌లో ఓలినోలిక్ యాసిడ్ ఉంటుంది. ఇది దంతక్షయం ఏర్పడకుండా నివారిస్తుందని చెబుతారు. తద్వారా దంతాలు ఆరోగ్యంగా ఉంటాయి. నానబెట్టిన కిస్మిస్‌లో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది బాడీలో సోడియం లెవెల్స్ బ్యాలెన్స్ చేస్తుంది. తద్వారా రక్తపోటు అదుపులో ఉంటుంది. గుండె ఆరోగ్యానికి మంచిది. నానబెట్టిన కిస్మిస్‌లో బోరాన్, కాల్షియం ఉంటాయి. ఇవి ఎముకల బలానికి సహాయపడతాయి. తద్వారా ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలు రాకుండా ఉంటాయి.

## డ్రాగన్ ఫ్రూట్‌తో హెల్త్ మ్యాజిక్..

డ్రాగన్ ఫ్రూట్ పీచు, ప్రోటీన్, ఐరన్ వంటి అనేక పోషకాలతో నిండి ఉంటుంది. ఇది నిస్సత్తువ, రక్తహీనతను తగ్గించి, రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ ముప్పును తగ్గిస్తాయి. చక్కెర స్థాయిలను నియంత్రించి, గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. జీర్ణక్రియను మెరుగుపరచి, బరువును అదుపులో ఉంచడంలో సహాయపడుతుంది.డ్రాగన్ ఫ్రూట్. ఇటీవల ఈ విదేశీ పండు ఎక్కడ చూసినా విస్తృతంగా చర్చకు వస్తోంది. మన దేశంలో వీటిని విస్తారంగా పండించడం వల్ల ఇప్పుడు అందరికీ అందుబాటులోకి వచ్చింది. ఈ పండులో పీచు, మాంసకృతులు, ఇనుము, జింక్, మెగ్నీషియం, ఫాస్పరస్ వంటి ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి.శారీరక నిస్సత్తువతో బాధపడేవారు కొన్ని డ్రాగన్ ఫ్రూట్ ముక్కలు తింటే తక్షణ శక్తిని పొందుతారు. అంతేకాదు, రక్తహీనతను అధిగమించడానికి ఐరన్ అధికంగా ఉండే ఈ పండును తీసుకోవడం ప్రయోజనకరం. డ్రాగన్ పండులో ఉండే పిటయా అనే ప్రత్యేక పోషకం శరీర రోగ నిరోధక శక్తిని గణనీయంగా పెంచుతుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరానికి హాని కలిగించే ఫ్రీ రాడికల్స్ ను నాశనం చేసి, క్యాన్సర్ ముప్పును తగ్గించడంలో సహాయపడతాయి. ఇంకా, డ్రాగన్ ఫ్రూట్ లోని ఫ్లేవనాయిడ్లు, ఫినోలిక్ యాసిడ్, ఆస్కార్బిక్ యాసిడ్, ఫైబర్ వంటివి రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతాయి.



ఇది ఇన్సులిన్ రెసిస్టెన్స్ ను మెరుగుపరచడానికి కూడా తోడ్పడుతుంది. ఈ పండు గింజల్లో ఉండే ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు శరీరంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. మెగ్నీషియం గుండెపోటు వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అధిక నీరు, పీచు పదార్థం ఉండటం వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండటమే కాకుండా, శరీర బరువును అదుపులో ఉంచడంలోనూ డ్రాగన్ ఫ్రూట్ దోహదపడుతుంది. ఈ విధంగా, డ్రాగన్ ఫ్రూట్ అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న ఒక పోషకమైన పండు.

## ఉసిరి తింటే అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు


ఉసిరికాయ ప్రకృతి ప్రసాదించిన అద్భుతమైన సూపర్ ఫుడ్. విటమిన్ సి కు నిలయం. ఇది రోగనిరోధక శక్తిని పెంచి, జలుబు, దగ్గు, అలర్జీలను తగ్గిస్తుంది. మధుమేహం, రక్తపోటు, కొలెస్ట్రాల్ అదుపులో ఉంచి, గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. శీతాకాలంలో రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల అపారమైన ఆరోగ్య ప్రయోజనాలను మీరు పొందవచ్చు. ప్రకృతి మనకు అందించిన అత్యంత విలువైన ఔషధాల్లో ఉసిరికాయ ఒకటి. శీతాకాలంలో పుష్కలంగా లభించే ఈ ఇండియన్ గూస్‌బెర్రీలో పోషకాలు అపారం. ఆయుర్వేదంలో దీనికి విశేష ప్రాధాన్యత ఉంది. ఉసిరికాయ విటమిన్ సి కి పవర్‌హౌస్‌గా పరిగణిస్తారు. ఒక చిన్న ఉసిరికాయలో ఉండే విటమిన్ సి ఒక నారింజ పండులో ఉండేదాని కంటే 20 రెట్లు ఎక్కువ. ఇది రోగనిరోధక శక్తిని గణనీయంగా పెంచి, శరీరాన్ని వైరస్లు, బ్యాక్టీరియాల నుంచి రక్షిస్తుంది. ముఖ్యంగా చలికాలంలో ఇమ్యూనిటీని బలోపేతం చేస్తుంది.



శీతాకాలంలో ప్రతిరోజూ రెండు ఉసిరికాయలు తినడం వల్ల జలుబు, దగ్గు, అలర్జీ సమస్యలు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. ఉసిరిలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోకి ప్రవేశించిన హానికరమైన ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. మధుమేహం ఉన్నవారికి ఉసిరికాయ చాలా మేలు చేస్తుంది, రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. కాబట్టి, మధుమేహ వ్యాధిగ్రస్తులు దీనిని రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలి. అంతేకాకుండా, ఉసిరికాయ రక్తపోటును, కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యానికి కూడా ఇది చాలా మంచిది.

ఈ రోజుల్లో మలబద్ధకం ఒక సాధారణ సమస్యగా మారింది. ఈ పరిస్థితి అస్తవ్యస్థమైన ఆహారపు అలవాట్ల వల్ల వస్తుంది. కానీ, మీరు ప్రయత్నిస్తే.. మీరు ఈ మలబద్ధకం నుండి బయటపడవచ్చు. దీని కోసం మీరు మీ ఆహారపు అలవాట్లను మెరుగుపరచుకోవాలి. ఇందు కోసం ఒక ఆకుపచ్చ పండు అద్భుతంగా ఉపయోగపడుతుంది. దీనిని తినడం ద్వారా మీరు మలబద్ధకం నుండి బయటపడగలరు. ప్రతి ద్ధకం, మధుమేహం సమస్యలకు దివ్యౌషధంగా పనిచేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇది చర్మం, జుట్టుకు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పియర్‌లో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇందులో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది అధిక రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది.

## మెదడు ఆరోగ్యానికి పియర్‌ఫ్రూట్



ఉదయం ఈ ఒక్క పండు తింటే చాలు.. మీ జీర్ణవ్యవస్థ యంత్రంలా వేగంగా మారుతుంది. మనం మాట్లాడుతున్న ఆకుపచ్చ పండు మీ జీర్ణ ప్రక్రియను వేగవంతం చేయడంలో కూడా సహాయపడుతుంది.ఈ ఆకుపచ్చ పండు పియర్. ముఖ్యంగా శీతాకాలంలో మీరు ప్రతిరోజూ తినాలి. పియర్ పండ్లలో ఫైబర్, విటమిన్ సి, ఫైటోన్యూట్రియెంట్లు, ప్రోటీన్, కాల్షియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. పియర్‌లో అర్బుటిన్ ఉంటుంది. ఇది యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, కాలేయాన్ని రక్షించే లక్షణాలను కలిగి ఉంటుంది. ఈ పండు తినడం వల్ల మీ శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయి కూడా నియంత్రించబడుతుంది. పియర్ ఫ్రూట్.. ఈ పండు ఆరోగ్యానికి చాలా మంచిదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇది అనేక రకాల వ్యాధుల నుండి రక్షిస్తుంది. ఇందులో విటమిన్ సి, కార్బోహైడ్రేట్, ఫైబర్, కాపర్, జింక్, పొటాషియం, కాల్షియం మొదలైన పోషకాలు పియర్ ఫ్రూట్‌లో పుష్కలంగా ఉన్నాయి. ఈ పండు మలబ...

విషయానికి వస్తే ఏదో ఒకటి తినడం వల్ల మీ శరీరం ఆరోగ్యంగా ఉంటుందని అనుకుంటే పొరపాటే. వాస్తవానికి, మీరు ఆహార నియమాలను పాటించినప్పుడు శరీరం ఆరోగ్యంగా మారుతుంది.

పియర్‌ఫ్రూట్‌ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మెదడు ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో ఫైబర్, ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారు రోజువారీ ఆహారంలో ఈ పండ్లను చేర్చుకోవచ్చు.

ఆ రోగాలకి దివ్య ఔషధం..?ఈ రోజుల్లో చాలా మంది అలసట, బలహీనత, రక్తహీనత, బలహీనమైన రోగనిరోధక వ్యవస్థలతో బాధపడుతున్నారు. ఇది స్పష్టంగా వారి ఆహారపు అలవాట్లను నిర్లక్ష్యం చేయడం, లేదంటే, అనారోగ్యకరమైన ఆహారాలు తీసుకోవడం వల్ల వస్తుంది. తినడం, త్రాగడం



మరీ ముఖ్యంగా శీతాకాలంలో ఈ రెండు ఆహారాలను కలిపి తిన్నప్పుడు లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తుందని నిపుణులు చెబుతున్నారు. నువ్వులు, బెల్లంతో కలిపి తీసుకుంటే శరీరానికి చాలా ప్రయోజనాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వీటిలో పొటాషియం, సోడియం, ఐరన్ తదితర పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. పిల్లల పోషణలో నువ్వులు, బెల్లం ప్రధాన పాత్ర పోషిస్తాయి. రోగనిరోధక శక్తిని బలోపేతం చేసుకోవాలనుకుంటే, మీరు బెల్లం, నువ్వులను కలిపి తినాలి. ఈ పదార్థాలు మీ వంటగదిలో సులభంగా లభిస్తాయి. మీరు వాటిని వివిధ

## వేయించిన తెల్లనువ్వులు, బెల్లం కలిపి తింటే..

వంటకాల్లో కూడా ఉపయోగించవచ్చు. వేయించిన నువ్వులు.. బెల్లం కలిపి తింటే గుండె ఆరోగ్యం మెరుగుపడుతోంది. రక్తహీనత సమస్యతో ఇబ్బంది పడుతోన్న వారు.. ఐరన్ తక్కువగా ఉన్నవారు ఒక చెంచా వేయించిన నువ్వులు,బెల్లం కలిపి తింటే మంచిది. రోజుకు ఒక చెంచా నువ్వులు,బెల్లం కలిపి తింటే బరువు తగ్గుతారు. నువ్వులు,బెల్లం తింటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ త్వరగా తగ్గిపోతుంది.ఇది సహజంగా చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో మీకు సహాయపడుతుంది. ప్రతిరోజు ఒకటి తీసుకోవడం వల్ల శరీరంలో ఐరన్, కాల్షియం లభిస్తుంది. చదువుకునే పిల్లలకు వీటిని పెడితే జ్ఞాపకశక్తి పెరుగుతుంది.నువ్వులు కాల్షియం, మెగ్నీషియం, ఫైబర్, ప్రోటీన్లకు మంచి మూలం. అవి గుండె జబ్బులు, ఎముక వ్యాధి ఆస్టియోపోరోసిస్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. బెల్లం ఇనుముకు మంచి మూలం. ఇది రక్తహీనతకు సహాయపడుతుంది. జీర్ణక్రియకు సహాయపడుతుంది. చాలా మందికి విటమిన్ బి, ఐరన్ లోపం కారణంతో జుట్టు ఊడిపోతుంది, తెల్లబడుతుంది. జుట్టు సంరక్షణకు కూడా బెల్లంతో నువ్వులు కలిపి తీసుకోవడం మంచిది. ఇందులోని విటమిన్ ఈ చర్మ ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. నువ్వు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి.



# సినిమా

## అది నా లైఫ్‌లో స్పెషల్ చాప్టర్ అవుతుందని నమ్ముతున్నా..



'ఇచ్చట వాహనములు నిలుపరాదు' సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన మీనాక్షి.. అనతి కాలంలోనే స్టార్ ఈమేజ్‌ను సొంతం చేసుకుంది. ఇక సంక్రాంతికి వస్తున్నాం, లక్కీ భాస్కర్ వంటి సినిమాలతో ఈ క్రేజ్ మరింత పెంచుకున్న మీనాక్షి ప్రజెంట్ వరుస చిత్రాలు అనౌన్స్ చేస్తూ సందడి చేస్తుంది. ప్రస్తుతం ఈ అమ్మడు రెండు, మూడు భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉంది. అలాగే.. చిరంజీవి విశ్వంభరలో కూడా తాను భాగం అయినట్లు చెప్పుకొచ్చింది మీనాక్షి. 'ఇలాంటి పాత్రలే చేయాలని నేను ఎప్పుడు అనుకోలేదు. నటిగా ఎలాంటి పాత్ర వచ్చినా చేయాలి.. అప్పుడు మాత్రమే మన నటన విలువ తెలుస్తుంది. అయితే.. లక్కీ భాస్కర్ చిత్రంలో తల్లి రోల్ చేశాను. ఆ కథ, పాత్ర నాకు చాలా బాగా నచ్చాయి. అందుకే చేశాను. కానీ ఇకపై పిల్లల తల్లిగా కనిపించే పాత్రలు వస్తే మాత్రం చేయను.. మొహమాటం లేకుండా నో చెబుతా.. కానీ పెద్ద హీరోలతో కలిసి సినిమాలు చేయడానికి మాత్రం నాకు ఎలాంటి ఇబ్బంది లేదు. అలా చేసే అవకాశం వస్తే దాన్ని కొత్త జానర్‌గా తీసుకుంటాను. సంక్రాంతికి వస్తున్నాం మూవీ షఉటింగ్‌ను బాగా ఎంజాయ్ చేశాం. ఇక మెగాస్టార్ చిరంజీవితో చేస్తున్న విశ్వంభర సినిమా నా కెరీర్‌లో స్పెషల్ ఛాప్టర్‌గా నిలుస్తుందని నమ్ముతున్నాను ' అంటూ చెప్పుకొచ్చింది. ఇక రూమర్స్‌పై స్పందిస్తూ.. నా గురించి ఏదైనా చెప్పాలంటే నేనే స్వయంగా చెబుతా.. నాకూ సోషల్ మీడియా ఉంది.. కాబట్టి ఇతరులు రూమర్స్ స□ష్టించాల్సిన అవసరం లేదు అని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది మీనాక్షి. ప్రజెంట్ ఈ కామెంట్స్ వైరల్ అవుతుండగా.. విశ్వంభర లో తాను భాగం అయినట్లు కన్ఫర్మ్ అయింది.

## భావోద్వేగాలు జీవిత సత్యాలు



విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో రియలిస్టిక్ ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కిన మూవీ 'రోలు గుంట సూరి'. అనిల్ కుమార్ పల్లా దర్శకత్వంలో నాగార్జున పల్లా, ఆధ్యారెడ్డి, భావన నీలప్ హీరో, హీరోయిన్లుగా నటించారు. తపస్వీ ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై సౌమ్య చాందిని పల్లా నిర్మించిన ఈ సినిమా ఈ నెల 14న విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ తెలుగు ఫిలిం ఛాంబర్‌లో ప్రీ రిలీజ్ కార్యకమాన్ని నిర్వహించింది. దర్శకుడు అనిల్ కుమార్ పల్లా మాట్లాడుతూ, 'ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ మా సినిమాపై ప్రశంసలు కురిపించారు. రియలిస్టిక్ విలేజ్ బ్యాక్ గ్రౌండ్‌లో సినిమాను అద్భుతంగా చేశారని అభినందించడం మా చిత్ర యూనిట్‌కు కొత్త ఎనర్జీ వచ్చింది. మ్యూజిక్ పై కూడా ఆయన ప్రశంసలు కురిపించారు. అలాగే మ్యూజిక్ డైరెక్టర్ అనూప్ రూబెన్స్ లాంచ్ చేసిన మా సినిమాలోని పాటకు మంచి రెస్పాన్స్ వచ్చింది. 'ఖుషి' డైరెక్టర్ శివ నిర్వాణ మా సినిమా టీమ్‌కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ప్రేక్షకులకు ఈ సినిమా కంటెంట్ ప్రేక్షకులకు బాగా నచ్చుతుందని భరోసా ఇచ్చారు. హీరో నాగార్జున పల్లా అథ్లెటిక్స్‌లో నేషనల్ గోల్డ్ మెడలిస్ట్. యాక్టింగ్ టాలెంట్‌తో ప్రేక్షకుల్ని కచ్చితంగా అలరిస్తాడు' అని తెలిపారు. 'నాకు అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు క□తజ్ఞతలు. ఇదే టీంతో మరో ప్రాజెక్టు చేయడానికి సిద్ధమవ్వడం చాలా సంతోషంగా ఉంది' అని హీరో నాగార్జున పల్లా చెప్పారు. నిర్మాత సౌమ్య చాందిని పల్లా మాట్లాడుతూ, 'ఇదొక రియలిస్టిక్ విలేజ్ డ్రామా. భావోద్వేగాలతో, జీవిత సత్యాలతో మిళితమైంది. సినిమా బాగా వచ్చింది' అని అన్నారు.



## డిఫరెంట్ స్క్రీన్‌ప్లే..

అల్లరి నరేష్ నటిస్తున్న కొత్త చిత్రం '12ఎ రైల్వే కాలనీ'. నూతన దర్శకుడు నాని కాసరగడ్డ దర్శకత్వంలో శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాసా చిట్టూరి నిర్మించారు. పవన్ కుమార్ సమర్పణలో 'పోలిమేర' సిరీస్ ఫేమ్ డాక్టర్ అనిల్ విశ్వనాథ్ షోరన్నర్‌గా పనిచేస్తున్నారు. ఆయన ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ రాశారు. తాజాగా ఈ చిత్ర ట్రైలర్‌ను లాంచ్ చేశారు. హీరో అల్లరి నరేష్ మాట్లాడుతూ,'నేను ఇప్పుడు వరకు చాలా జోనర్స్ చేశాను. కానీ ఇలాంటి థ్రిల్లర్ ఎప్పుడు చేయలేదు. ఫస్ట్ టైం ఇలాంటి జోనర్ ట్రై చేస్తే బాగుంటుందనిపించింది. చాలా మల్టీ లేయర్స్ ఉండే కథ. చాలా రేసి ఎగ్జైటింగ్ సినిమా ఇది. డైరెక్టర్ నాని సినిమాని చాలా అద్భుతంగా తీశాడు. ఈ సినిమా చూస్తున్నప్పుడు ఎవరు విలన్ అవుతారనేది గెస్ చేయలేరు. ఆడియన్స్ అందర్నీ చాలా థ్రిల్ చేస్తుంది.ఈ సినిమా ఈనెల 21న మీ ముందుకు వస్తుంది' అని తెలిపారు. డైరెక్టర్ నాని మాట్లాడుతూ,'సినిమా మీద చాలా కాన్ఫిడెన్స్ ఉన్నాం. ట్రైలర్ మీ అందరికీ నచ్చడం చాలా ఆనందంగా ఉంది' అని అన్నారు. షో రన్నర్ అనిల్ మాట్లాడుతూ,'మంచి కథతో, డిఫరెంట్ స్క్రీన్ ప్లేతో వస్తున్న సినిమా ఇది. 'పొలిమేర'లాగానే ఇది కూడా ఒక డిఫరెంట్ సినిమా. ఈ సినిమా ప్రతి ఒక్కరూ మాట్లాడుకునేలా ఉ ంటుంది. సస్పెన్స్ థ్రిల్లర్స్‌ని ఎంజాయ్ చేసే ఆడియన్స్‌కి ఇది మంచి ట్రీట్‌లా ఉ ండ బో తుంది' అని చెప్పారు..

## కెరీర్ స్టార్టింగ్‌లోనే ఈ అవకాశం రావడం

నా అదృష్టం దుల్కర్ సల్మాన్ మోస్ట్ ఎవైటెడ్ పీరియాడికల్ డ్రామా 'కాంత'. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ నటిస్తున్న ఈ చిత్రంలో రానా, సముద్రఖని కీలక పాత్రల్లో కనిపించన్నారు. దుల్కర్ సల్మాన్ 'వేఫేర్ ఫిలిమ్స్ ప్రైవేట్ లిమిటెడ్', రానా దగ్గుబాటి 'స్పిరిట్ మీడియా' సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం నవంబర్ 14న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా భాగ్యశ్రీ బోర్సే సినిమా విశేషాల్ని పంచుకున్నారు. 'కాంత నాకు చాలా స్పెషల్ ఫిల్మ్. ఫుల్ పెర్ఫార్మెన్స్‌కి స్కోప్ ఉన్న క్యారెక్టర్. చాలా ఎక్సైటెడ్‌గా ఫీల్ అయ్యాను. దుల్కర్, రానాలతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం అనేది మరింత ఆనందాన్ని ఇచ్చింది. న్యూ కామర్‌కి ఇలాంటి క్యారెక్టర్ దొరకడం అదృష్టం. ఒక చాలెంజ్‌గా ఈ క్యారెక్టర్‌ని తీసుకున్నాను. కుమారి క్యారెక్టర్‌కి ఏం కావాలో గ్రౌండ్ వర్క్ చేశాను. 1960 టైమ్స్‌ని రీ క్రియేట్ చేయాలి. అది చాలా టఫ్ జాబ్. ఈ సినిమా కోసం పాత తెలుగు తమిళ్ సినిమాలు చూశాను. శ్రీదేవి గారు సావిత్రి గారి నటన గమనించాను. వాటన్నిటినీ ఇన్స్పిరేషన్‌గా తీసుకుని కుమారిని కొత్తగా రీక్రియేట్ చేయడం జరిగింది. డైరెక్టర్ చాలా సపోర్ట్ చేశారు. కుమారి క్యారెక్టర్ చాలా అద్భుతంగా వచ్చింది. షఉటింగ్ అంతా చాలా పాజిటివ్‌గా జరిగింది. అందరం ఫ్రెండ్స్‌లా ఉండేవాళ్ళం. ఇది నేను 2023లో విన్న కథ అప్పటి నుంచి మాకు జర్నీ ఉంది. చాలా మంచి వర్కింగ్ ఎక్స్‌పీరియన్స్ ఉంది. ప్యూర్ పెర్ఫార్మెన్స్ ఓరియెంటెడ్ క్యారెక్టర్. ఒక న్యూ కామర్‌కి ఇలాంటి అవకాశం దొరకడం చాలా అరుదు' అంటూ చెప్పుకొచ్చింది.



## నా వల్ల కాదన్నా వినలేదు..

గత కొద్ది రోజుల నుంచి సినిమాల్లో బూతు కంటెంట్ మరీ ఎక్కువైపోతుంది. హీరో, హీరోయిన్ల మధ్య ఇంటిమేట్ సీన్స్ ఉండటం వల్ల ఫ్యామిలీ చిత్రాలు తగ్గిపోయాయి. అలాగే చాలామంది కుటుంబంతో కలిసి చూసేందుకు ఇబ్బంది పడుతున్నారు. అలాగే అలాంటి సీన్స్ చేయడానికి మాకూడా ఇబ్బందిగానే ఉందంటూ ఓ నటి చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆమె మరెవరో కాదు మంగళవారం, తండేల్ వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలతో ఈ మలయాళీ ముద్దుగుమ్మ ఎన్నో సినిమాల్లో గ్లామర్ రోల్స్‌లో నటించి ప్రశంసలు, విమర్శలు పొందింది. తాజాగా, ఇంటర్వ్యూలో పాల్గొన్న దివ్య తన తొలి సినిమాపై షాకింగ్ కామెంట్స్ చేసింది.''నేను 'కళాపురుష్' అనే మలయాళం సినిమాలో టొవినో థామస్‌తో ఇంటిమేట్ సీన్‌లో నటించా. దర్శకుడు ఈ సీన్ గురించి వివరించినప్పుడు ఒప్పుకోలేదు. చుట్టూ జనం ఉండగా.. కెమెరాలలో రికార్డ్ అవుతుండగా నా వల్ల కాదని చెప్పేశాను. కోపం, బాధ ఇలా ఏ ఎమోషన్ అయినా చేస్తాను కానీ ఇంటిమేట్ సీన్స్‌లో చేయడం నా వల్ల కాదని చెప్పాను. అయినా వినలేదు.. డైరెక్టర్ చెప్పింది చేయాలని అన్నారు. కానీ ఆ తర్వాత నేను కూడా ఆలోచించా.. ఇలాంటి సీన్స్‌లో చేస్తే ప్రజలు నా గురించి, నా వ్యక్తిత్వం గురించి ఏమనుకుంటారో అనుకున్నా. కానీ టొవినో థామస్ కోసం షఉటింగ్ పూర్తి చేశా. 80 కేజీల బరువు ఉన్న నటుడు నాపై పడుకుని ఉన్నప్పుడు కెమెరా పొజిషన్‌కు తగినట్లుగా ఎక్స్‌ప్రెషన్స్ ఇవ్వాలి. కెమెరా ఉన్నంతసేపు అతడి కింద నలిగిపోవాల్సిందే. ఆ సమయంలో ముద్దును కూడా ఎంజాయ్ చేయలేం. లిప్‌లాక్, ఇంటిమేట్ సీన్స్‌లో నటించేటప్పుడు మనకు ఇబ్బంది అనిపించినా ఆ ఫీలింగ్ ఫేస్‌లో చూపించ కూడదు. సహ నటుడు ఏం చేసినా కట్ చెప్పే వరకు భరిస్తూ ఉండాల్సిందే'' అని చెప్పుకొచ్చింది. ప్రజెంట్ ఈ కామెంట్స్ గురించి తెలుసుకున్న వారంతా ఆశ్చర్యపోతున్నారు..



## ఇకపై అలాంటి మూవీస్ చేయను



తెలుగులో స్టార్ హీరోల చిత్రాల్లో నటించి ఫుల్ పాపులారిటీ దక్కించుకుని ఇండిస్ట్రీలో కొనసాగుతోంది. పలు హిట్స్‌ను తన ఖాతాలో వేసుకున్న అనూ ఇమ్మాన్యుయేల్ రెండేళ్లుగా సినిమాలకు దూరంగా ఉంటోంది. మళ్లీ 'ది గర్ల్ ఫ్రెండ్' చిత్రంతో రీ ఎంట్రీ ఇచ్చింది. కానీ ఇందులో హీరోయిన్‌గా కాకుండా సహనటిగా చేసి తన నటనతో ప్రేక్షకుల మనసులు గెలుచుకుంది. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అనూ స్టార్ హీరోలతో నటించి ఫీల్ అవుతున్నట్లు తెలిపింది. ''నటిగా సంత□ప్తి ఉన్నప్పటికీ.. నేను నా సినీ ప్రయాణం పట్ల చాలా అసంత□ప్తిగా ఉన్నా. పవన్ కళ్యాణ్, నాని, అల్లు అర్జున్, కార్తీ, శివ కార్తికేయన్ వంటి స్టార్ హీరోలతో నటించా. అయినా నా కెరీర్‌లో కొన్ని సినిమాలు చేసి ఉండకూడదని ఇప్పుడు రిగ్రెట్‌గా ఫీల్ అవుతున్నా. కొన్ని కమర్షియల్ చిత్రాల్లో నటించడం వల్ల నటిగా నాకు ఎలాంటి సంత□ప్తి రాలేదు. మనం ఎక్కువగా కనిపించే స్కోప్ ఉండదు కాబట్టి.. మొత్తంలో మనకి గుర్తింపు రాకుండా చేస్తారు. అందుకే ఇకపై అలాంటి సినిమాలే చేయను. నా పాత్రకు ప్రాధాన్యత ఉంటేనే చేయాలని నిర్ణయించుకున్నాను. ప్రస్తుతం కొన్ని కథలు వింటున్నా.. ఓ సినిమా ఓకే చేశాను. త్వరలోనే దాని పూర్తి వివరాలు వెల్లడిస్తాను'' అని చెప్పుకొచ్చింది. కాగా.. త్వరలో అనూ 'బూమరాంగ్' (%దీశీశీఎవతీaఅస్త్ర%)చిత్రంలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. హారర్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ సినినిమాకు ఆండ్రీవ్ బాబు దర్శకత్వం వహిస్తున్నారు. బిగ్ మూవీ మేకర్స్ లిమిటెడ్, మైత్రీ ఆర్ట్స్ బ్యానర్స్‌పై లండన్ గణేశ్ నిర్మిస్తున్నారు. షఉటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ చిత్రం విడుదల తేదీని ఖరారు చేసుకోలేదు..

# మన ప్రజా సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా మౌలానా ఆజాద్ పురస్కార ప్రదానోత్సవం



ప్రొద్దుటూరు, నవంబర్ 12, (వుదయం ప్రతినిధి) స్థానిక ఆంధ్రకేసరి రోడ్డులోని శాంతినికేతన్ హై స్కూల్ నందు 11 నవంబర్ 2025 మంగళవారం రాత్రి మన ప్రజా సేవాసమితి శాంతినికేతన్ హై స్కూల్ సంఘ సేవ న్యూస్ ఛానల్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా ఎడవల్లి రమణయ్య హరికథ భాగవతార్ ప్రార్థన గీతంతో ప్రారంభించి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల అలంకరించి నివాళులర్పించి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఉత్తమ సేవలందించిన ఆరుగురు ఉత్తమ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు మౌలానా ఆజాద్ పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమా న్ని ఘనంగా నిర్వహించినట్లు మన ప్రజా సేవా సమితి సంఘ సేవ న్యూస్ ఛానల్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి అయూబ్ ఖాన్ తెలియజేశారు ముఖ్య అతిథులుగా హాజరైన ప్రొద్దుటూరు మండల విద్యాధికారిని బి సావిత్రమ్మ మాట్లాడుతూ విద్యావేత్తగా రచయితగా బహుభాషా కోవిదులుగా స్వాతంత్ర్య సమరయోధులుగా కీర్తి గడించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వతంత్ర భారతదేశంలో 11 సంవత్సరాలు ప్రథమ విద్యా శాఖ మంత్రిగా విద్యారంగంలో అనేక నూతన సంస్కరణలను ప్రవేశపెట్టారని అటువంటి మహనీయుని పేరుతో విద్యారంగానికి సేవలందిస్తున్న ఉపాధ్యాయులను సన్మానించి పురస్కారాన్ని అందజేయడం అభినందనీయమని మన ప్రజా సేవాసమితి కార్యవర్గానికి విద్యాశాఖ పక్షాన అభినందనలు తెలియజేస్తున్నానని తెలిపారు విశిష్ట అతిథులుగా హాజరైన ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ శ్యాంసుందర్ రెడ్డి మన ప్రజా సేవాసమితి గౌరవాధ్యక్షులు ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపల్లి శీను శాంతినికేతన్ హై స్కూల్ కరస్పాండెంట్ షఫీ అహ్మద్ లు మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ వంటి మహోన్నత వ్యక్తి జయంతిని జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకోవాలని భారత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సముచితమైనదని భావితరాలు మౌలానా ఆజాద్ వంటి మహనీయులను ఆదర్శంగా తీసుకుని ఉత్తమ సమాజాన్ని ఆవిష్కరింప చేసే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా విద్యారంగంలో తమదైన ప్రత్యేక శైలిలో విద్యాభివృద్ధికి విశేష కృషి సల్పుతూ విభిన్న రంగాలలో విశిష్ట సేవలు ద్వారా మార్గదర్శకులుగా నిలిచిన ఉత్తమ ఉపాధ్యాయులను మౌలానా ఆజాద్ పురస్కారంతో సగరవంగా సగౌరవంగ సత్కరించడం చాలా గొప్ప విషయమని ఇటువంటి ఉన్నతమైన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మన ప్రజా సేవాసమితి కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు మౌలానా ఆజాద్ పురస్కారానికి ఎంపికైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లెక్కలవారిపల్లె ప్రధానోపాధ్యాయులు కె నరసింహులు కొత్త కొట్టాల మున్సిపల్ ఉర్దూ ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు గౌస్ మొహిద్దిన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లెక్కలవారిపల్లె హిందీ ఉపాధ్యాయులు పి రాజశేఖర్ రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉరుటూరు గణిత ఉపాధ్యాయులు ఏ అబ్దుల్ కరీం మోడల్ ప్రైమరీ స్కూల్ వి రాజుపాలెం ప్రధానోపాధ్యాయులు అప్సర్ పాషా లింగారెడ్డి నగర్ ప్రాథమిక పాఠశాల హెడ్ టీచర్ శ్రీమతి జవహర్ మున్నీర్ లను శాలువా పూలదండ టర్బన్ ప్రశంసా పత్ర సహిత జ్ఞాపిక ఫల తాంబూలాదులతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా పురస్కార గ్రహీతలు మాట్లాడుతూ బాధ్యతాయుతంగా మా వృత్తి పట్ల అంకిత భావం కలిగి వృత్తినే దైవంగా భావించి మా పరిధిలో నిస్వార్థంగా విద్యార్థులకు విద్యను అందజేస్తూ వారి ఉన్నతిని కాంక్షించి భిన్న రీతులలో బోధనను సాగిస్తూ మేము పనిచేసిన పాఠశాలల అభివృద్ధికి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి మా వంతుగా కృషి చేస్తున్నాము మన ప్రజా సేవాసమితి సంఘసేవ న్యూస్ ఛానల్ కార్యవర్గ సభ్యులు మా సేవలను గుర్తించి జాతీయ విద్యా దినోత్సవం రోజు గొప్ప మార్గదర్శినియుడైన వ్యక్తి పేరు మీద మౌలానా ఆజాద్ పురస్కారాన్ని ప్రధానం చేసి మా గురుతర బాధ్యతను పెంచారని భవిష్యత్తులో కూడా శక్తి వంచన లేకుండా పాఠశాలల అభివృద్ధికి విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేశారు పురస్కారాన్ని అందజేయడమే కాక ఇంతటి ఘనమైన సన్మానాన్ని గావించినందుకు మన ప్రజా సేవా సమితి సంఘ సేవ న్యూస్ ఛానల్ కార్యవర్గం సభ్యులందరికీ పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మన ప్రజా సేవా సమితి సంఘసేవ న్యూస్ ఛానల్ కార్యవర్గ సభ్యులు ఎస్టియు సంఘ నాయకులు సభ్యులు ఏపీటీఎఫ్ సంఘ నాయకులు సభ్యులు ఆల్ ఇండియా ఐడియల్ టీచర్స్ అసోసియేషన్ సంఘ నాయకులు సభ్యులు ఎంపీజే సంఘ నాయకులు సభ్యులు శాంతినికేతన్ హై స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం పేదల జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తోంది



అవనిగడ్డ నవంబర్ 12 (వుదయం ప్రతినిధి): కూటమి ప్రభుత్వం పేదల జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తోందని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన మూడు లక్షల పక్కా ఇళ్ల గృహ ప్రవేశాల వేడుక నియోజకవర్గ స్థాయి కార్యక్రమం అవనిగడ్డ మండలం పులిగడ్డలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చెన్ను గణేష్ బాబు ఇంటిని వెంకట్రామ్, అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో వెంకట్రామ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో గణేష్ బాబు సొంత ఇంటి కల నెరవేరడంతో పాటు, వారి ఇంటిలో ఒకరికి కూటమి ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీ ద్వారా ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టు రావటంతో వారి కుటుంబ స్థితిగతులు పూర్తిగా మారిపోయాయన్నారు. ఇలా కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో మూడు లక్షల మంది సొంత ఇంటి కల నెరవేర్చిందన్నారు. అవనిగడ్డ నియోజకవర్గంలో 1,236 పక్కా గృహాలు, అవనిగడ్డ మండలంలో 134 పక్కా గృహాల నిర్మాణం పూర్తయిందని తెలిపారు. మరిన్ని పక్కా గృహాలు నిర్మించేందుకు కూటమి ప్రభుత్వ మార్గదర్శకాలకు గృహ నిర్మాణ శాఖ అధికారులు ఇప్పటికే ప్రక్రియ ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో మరియాదేవి, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, ఉప సర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, హౌసింగ్ ఏఈలు తాడేపల్లి కార్తికేయ, ఆది ధర్మేశ్వరరావు, జి.సురేంద్ర, పంచాయతీ ఈవో అనిత, కూటమి నాయకులు చెన్ను బాబూరావు, చెన్ను శివాజీ, మండలి శేషు, మండలి సుధీర్, మండలి రామకోటి, గుంటూరు వినయ్, నాగిడి రాంబాబు, రాంబాబు, లబ్ధిదారులు, పంచాయతీ, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# చేజర్ల.అనంతసాగరం. మండలాల్లో. తెలుగుదేశం బూత్ కమిటీల ప్రమాణస్వీకారం.



ఆత్మకూరు నవంబరు 12 వుదయం ప్రతినిధి ఆత్మకూరు నియోజకవర్గం పరిధిలోని చేజర్ల మరియు అనంతసాగరం మండలాల్లో నూతనంగా ఎంపికైన తెలుగుదేశం పార్టీ మండల, క్లస్టర్ స్థాయి, యూనిట్స్ స్థాయి, గ్రామస్థాయి, బూత్ స్థాయి కార్యవర్గ కమిటీల ప్రమాణస్వీకార కార్యక్రమం నేడు వేడుకగా నిర్వహించారు. ముందుగా స్థానిక నేతలు తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పుష్పమాలతో ఘన నివాళి అర్పించారు. అనంతరం జరిగిన సభలో. కార్యకర్తల ఆమోదంతో తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఖరారు చేసిన పార్టీ బాధ్యులందరూ.తెలుగుదేశం పార్టీ ఆశయాలకు.పవిత్ర లక్ష్యాలకు.కట్టుబడి ఉంటూ క్రమశిక్షణతో ప్రజాసేవ భావంతో.నిస్వార్థంగా.పార్టీ ఉజ్వల భవిత కోసం. తమ కర్తవ్యాన్ని విధులను బాధ్యతగా నిర్వహిస్తామని ప్రమాణం చేశారు.తమను గుర్తించి బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబునాయుడు, ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ ,, తమ అభిమాన నాయకుడు మంత్రివర్యులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి ,ఈ సందర్భంగా ఎంపికైన నేతలంతా తమ కృతజ్ఞతలు తెలిపారు.

# పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం


- ♦ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల
- ♦ అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త ఇల్లు మంజూరు చేస్తున్నాం
- ♦ కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి
- ♦ చిన్నపడుగుపాడులో పండగ వాతావరణంలో పేదల ఇళ్ల గృహప్రవేశాలు



నెల్లూరు(కోవూరు), నవంబర్ 12, వుదయం ప్రతినిధిపేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాల ప్రక్రియను వేగవంతం చేస్తుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. బుధవారం ఉదయం కోవూరు మండలం చిన్న పడుగుపాడు స్టౌవ్ బీడి కాలనీ రైల్వే ట్రాక్ వద్ద ఉన్న ఎన్టీఆర్ గృహ నిర్మాణ లేఅవుట్ లో నూతనంగా పూర్తిచేసిన పేదల ఇళ్ల గృహప్రవేశాల కార్యక్రమం పండగ వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొన్నారు. తొలుత కలెక్టర్, ఎమ్మెల్యే నూతన గృహాలను ప్రారంభించి, లబ్ధిదారులకు గృహాలకు సంబంధించిన తాళాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 2024-25లో నిర్మాణాలు పూర్తి చేసుకున్న సుమారుగా మూడు లక్షల ఇళ్లను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించారని చెప్పారు. నెల్లూరు జిల్లాలో 19,678 ఇళ్లను ప్రారంభించినట్లు చెప్పారు. ఇందులో భాగంగా నేడు కోవూరులోని వడుగుపాడు నందు 38 ఇళ్లను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. పేదల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, అన్ని ఇళ్ల నిర్మాణాలను కూడా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ చెప్పారు. అలాగే పీఎంఏవై 2.0 ద్వారా అర్హులైన పేదలందరికీ నూతనంగా ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఇప్పటివరకు 2838 అర్హులైన పేదలకు నూతన గృహాలు మంజూరు చేసినట్లు చేసినట్లు. సొంత ఇల్లు లేని పేదలందరూ స్థానిక సచివాలయాల్లో సంప్రదించి హౌసింగ్ వెబ్సైట్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. పేదలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సొంత ఇంటి కలను నిజం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ:దివంగత నందమూరి తారకరామారావు తలపెట్టిన పేదలకు సొంతింటి కలను మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నెరవేరుస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో లేఔట్లలో మౌలిక వసతులు కల్పించకుండా, అర్హులైన వారికి ఇళ్లను ఇవ్వకుండా ఎవరెవరుకో ఇచ్చారని తెలిపారు. కోవూరు నియోజకవర్గంలో ప్రస్తుతం కొత్తగా ఇళ్లకు సుమారు పదివేల మంది దరఖాస్తు చేసుకున్నారని, వీరందరికీ త్వరలోనే ఇళ్ల పట్టాలు అందిస్తామని ఆమె చెప్పారు. దశలవారీగా అర్హులందరికీ ఇళ్లను మంజూరు చేస్తామని ఆమె చెప్పారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణ కాలనీలో అన్ని మౌలిక వస్తువులు కూడా కల్పిస్తామని, పేదల గృహ నిర్మాణాలను పూర్తి చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పీడీ వేణుగోపాల్, ఆర్డీవో అనూష, స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.


# కావలిలో కథం తొక్కిన వైసిపి ప్రజా పోరు

## ప్రజా వైద్యం పేదల హక్కు అంటూ రోడ్డెక్కిన నిరసన భారీగా ర్యాలీ చేపట్టిన వైసీపీ శ్రేణులు



కావలి, నవంబరు 12, వుదయం ప్రతినిధి ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ అంశంపై కూటమి ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ కావలిలో భారీగా ప్రజా పోరుబాట చేపట్టి, ర్యాలీగా వైసిపి శ్రేణులు పాల్గొన్నారు. బుధవారం రాష్ట్ర వైసీపీ పిలుపు మేరకు ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రయివేటీ కరణను వ్యతిరేకిస్తూ నెల్లూరు జిల్లా కావలిలో,, మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నియోజకవర్గం ఇంచార్జ్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో (ఆర్ ఎస్ ఆర్)కళ్యాణ మండపం వద్ద నుంచి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు నిరసన ర్యాలీకి భారీగా జనం పోటెత్తారు.మెడికల్ కాలేజీలను ప్రయివేటీ కరణ చేసే ప్రక్రియకు వ్యతిరేకంగా నిరసనలు తెలిపారు. సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో 11 మెడికల్ కాలేజీలు ఉంటే వైసీపీ ప్రభుత్వం వచ్చాక 17 కాలేజీలు పెంచిన ఘనత జగన్మోహన్ రెడ్డిది అని పేర్కొన్నారు. వైసీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణతో పాటు రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం ఈ నిరసన ర్యాలీ చేపట్టామన్నారు. ఈ ర్యాలీలో ప్లే కార్డులు పట్టి, ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. సందర్భంగా ఆర్డీవో వంశీ కృష్ణ కి వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, భోగోలు మండల కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు యాదవ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు (అడ్వకేట్)పందిటి కామరాజు, జడ్పిటిసి జంపాని రాఘవులు, కావలి రూరల్ మండల కన్వీనర్ వాయిల తిరుపతి, ప్రచార విభాగం అధ్యక్షులు సమాధి చైతన్య యాదవ్, పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వైసీపీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కావలి డీఎస్పీ ఆదేశాలతో రెండవ పట్టణ సీఐ గిరిబాబు ఆధ్వర్యంలో పోలీసులు ఎలాంటి తొందరపాటు చర్యలు జరగనివ్వకుండా, సంయమనం పాటిస్తూ తగు చర్యలు చేపట్టారు.

# మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ఆధ్వర్యంలో అవనిగడ్డలో నిరసన ర్యాలీ




అవనిగడ్డ నవంబర్ 12 (వుదయం ప్రతినిధి):వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు అవనిగడ్డ మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు ఆధ్వర్యంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ అవనిగడ్డ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్లో గల డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసిన నివాళులు అర్పించి అక్కడ నుంచి ర్యాలీగా అవనిగడ్డ తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేసిన వైసిపి మచిలీపట్నం పార్లమెంట్ పరిశీలకులు జెట్టి గురునాథ్, అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, అవనిగడ్డ నియోజకవర్గం వైసీపీ పరిశీలకులు అబ్జర్వర్ మాదు శివరామకృష్ణ, అవనిగడ్డ నియోజకవర్గం యువ నాయకులు సింహాద్రి వికాస్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సింహాద్రి మాట్లాడుతూ ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను మార్చుకోవాలని రాష్ట్రంలోని పలువురు విద్యావేత్తలు మేధావులు కూడా చెబుతున్నారని చంద్రబాబు నాయుడుకు మేలు జరిగేందుకు ఆర్థిక సంపన్నులకు కళాశాలను కట్టబెట్టేందుకు యత్నాలు చేస్తున్నారని ప్రైవేటీకరణను నిలిపివేయకపోతే ప్రజలను ఉద్యోగ సంఘాలను విద్యార్థులను అందరిని కలుపుకుని ఉద్యమం తీవ్రతరం చేస్తామని రమేష్ బాబు హెచ్చరించారు. ఈ సందర్భంగా మచిలీపట్నం పార్లమెంటరీ వైసిపి పరిశీలకులు మాట్లాడుతూ భగవంతుడు చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుకుంటున్నానని పేద ప్రజలకు వైద్యం, విద్య అందేలా చూడాలని మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణను నిలిపివేయాలన్నారు.. ఈ సందర్భంగా యువ నాయకుడు సింహాద్రి వికాస్ మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరణ చేయడం ద్వారా వారికి సంబంధించిన కొందరు వ్యక్తులకు లాభం చేకూర్చే దానికి ఈ ప్రైవేటీకరణ చేస్తున్నారని అలాగే ప్రజలలో జగన్మోహన్ రెడ్డి గారికి వస్తున్న ప్రజాధరణ చూసి వారవలేక జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తున్నారని మీరు ఎన్ని చేసినా ప్రజలు గమనిస్తున్నారని రానున్న రోజుల్లో ప్రజలే మీకు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గంలోని జడ్పిటిసి, ఎంపీపీ,సర్పంచ్ లు,ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు,ఉపసర్పంచ్లు మరియు అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు మోపిదేవి, చల్లపల్లి, ఘంటసాల మండలాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# బాధితులకు డా. ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా నాణ్యమైన వైద్యం

## జిల్లా సమన్వయకర్త డాక్టర్ సుధీర్



నెల్లూరు, నవంబరు 12 , (వుదయం ప్రతినిధి)రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై చికిత్స పొందుతున్న బాధితులకు డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా ఉచితముగా కార్పొరేట్ హాస్పిటల్ లో నాణ్యమైన వైద్యం అందించేందుకు చర్యలు చేపడతామని డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ నెల్లూరు జిల్లా సమన్వయకర్త డాక్టర్ సుధీర్ పేర్కొన్నారు. నెల్లూరు నగరం ఎన్టీఆర్ నగర్ జాతీయ రహదారి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రైవేటు హాస్పటల్ లో చికిత్స పొందుతున్న వారిని బుధవారం డా. ఎన్.వి.సుధీర్ కుమార్ పరామర్శించారు. ఈ సంఘటనపై శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదం లో గాయపడిన క్షతగాత్రులను డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ - జిల్లా సమన్వయకర్త డా. ఎన్.వి. సుధీర్ కుమార్, జిల్లా మేనేజర్ వెంకట మురళి లు కలిసి క్షతగాత్రులును పరామర్శించి ముట్లాడారు. క్షతగాత్రులుకు ఎన్టీఆర్ వైద్యసేవ - పథకం ద్వారా మెరుగైన ఉచిత వైద్యం అందిస్తున్నామని, కుటుంబాలకు బరోసాగా ఉంటామని చెప్పారు.

# నూతన వరుడు గౌతమ్ ను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కృష్ణారెడ్డి



కావలి, నవంబరు 12, (వుదయం ప్రతినిధి)టిడిపి సీనియర్ నాయకుడు, కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు ధనలక్ష్మి గార్ల కుమారుడు గౌతమ్ ను కావలి శాసనసభ్యులు లు ధగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆశీర్వదించారు. నాలుగు కార్యక్రమం బుధవారం గాయత్రీ నగర్ లోని వారి నివాసం నందు జరిగింది.ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వరుడు గౌతమ్ ను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన వెంట పలువురు నేతలు ఉన్నారు.

వుదయం



# కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటా

## ప్రతి కార్యకర్తే పార్టీ బలం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

## ఉత్సాహభరితంగా జరిగిన ప్రమాణ స్వీకార మహోత్సవం

కావలి, నవంబరు 12, (వుదయం ప్రతినిధి):కావలి నియోజకవర్గం టీడీపీ కార్యకర్తలకు బుధవారం చరిత్రాత్మక రోజుగా నిలిచింది. పార్టీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా కావలి మండలం, బోగోలు మండలం, దగదర్తి మండలం, అల్లూరు మండలం, టీడీపీ నాయకుల ప్రమాణ స్వీకార కార్యక్రమం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో, ఘనంగా, కావలి టిడిపి క్యాంపు కార్యాలయంలో జరిగింది. ముందుగా పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి టిడిపి జెండాను ఎగరవేశారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఈ కార్యక్రమానికి కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి, అలాగే టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, కావలి నియోజకవర్గ పరిశీలకులు దొడ్డ సుబ్బారెడ్డి, ముఖ్య అతిథిగా హాజరై ప్రమాణ స్వీకారాన్ని నిర్వహించారు. కావలి రూరల్ మండల టీడీపీ సీనియర్ నాయకులు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జీలు, పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ప్రమాణ స్వీకార మహోత్సవం ప్రారంభం నుంచి చివరి వరకు పార్టీ నినాదాలతో కార్యాలయం ప్రాంగణం పసుపు పతాకాలతో కళకళలాడింది. మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జీలు, కో-క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇంచార్జీలు, కో-యూనిట్ ఇంచార్జీలు వేదికపై ప్రమాణ స్వీకారం చేసి, పార్టీ పట్ల తమ విశ్వాసం, కట్టుబాటు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూటిడిపి కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, మీరు గెలుస్తేనే పార్టీ గెలుస్తుంది, ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటా, నిబద్ధతతో, నిజాయితీతో పనిచేసే వారికి ఎల్లప్పుడూ నేను అండగా ఉంటా, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మన యువ నేత నారా లోకేష్ ఇచ్చిన బాధ్యతలను అందరం కలిసి నెరవేర్చుదాం" అన్నారు. పార్టీ శ్రేణుల్లో క్రమశిక్షణ, ప్రజల సమస్యలపై చురుకైన స్పందన, గ్రామస్థాయిలో బలమైన సంఘటనా నిర్మాణం కోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలని సూచించారు. టీడీపీ




ఆవిర్భావం నుండి ఇప్పటివరకు ప్రజల మన్ననలు పొందిన పార్టీగా నిలవడానికి కారణం కార్యకర్తల కష్టమేనని గుర్తుచేశారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కావలి నియోజకవర్గ పరిశీలకులు దొడ్డ సుబ్బారెడ్డి మాట్లాడుతూ కావలి నియోజకవర్గం రాష్ట్రవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తోందనీ, కావ్య కృష్ణారెడ్డి నాయకత్వంలో టీడీపీ మళ్లీ బలోపేతంగా ముందుకు సాగుతోందన్నారు. కార్యకర్తలు సత్తా చాటే సమయం వచ్చింది అన్నారు. ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గం మండల అధ్యక్షులు, టిడిపి సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇంచార్జీలు, కో-క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇంచార్జీలు, కో-యూనిట్ ఇంచార్జీలు, టిడిపి కుటుంబ సభ్యులు భారీగా పాల్గొన్నారు.

# ఘనంగా మండల

# వెంకటకృష్ణారావు శతజయంతి వేడుకలు

## నివాళులు అర్పించిన లంకపల్లి నాయకులు

అవనిగడ్డ నవంబర్12 (వుదయం ప్రతినిధి):తెలుగు భాష, సంస్కృతి వికాసానికి మండలి వెంకట కృష్ణారావు చేసిన కృషి చిరస్మరణీయమని డీసీ వైస్ చైర్మన్ పరిశే చలపతిరావు అన్నారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం అవనిగడ్డ వంతెన సెంటర్లో కృష్ణారావు విగ్రహానికి ఘంటసాల మండలం లంకపల్లి నుంచి డీసీ వైస్ చైర్మన్ చలపతిరావు, టీడీపీ గ్రామ అధ్యక్షులు కొమ్మారెడ్డి లీలా కృష్ణ, టీడీపీ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు దిరిశం వెంకట్రావు, నాయకులు వీరమాచినేని ప్రసాద్, మోతుకూరి కోటి నాగులు, కనుమూరి సుబ్రహ్మణ్యం, కొల్లూరు సురేష్, కోనేరు సుబ్బారావు, కనగాల ఈశ్వరరావు, పెనుమాక శ్రీనివాసరావు తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. మండలి వెంకట కృష్ణారావు శతజయంతి కమిటీ, గాంధీ క్షేత్రం, మండలి అభిమానుల



ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వర రావు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, పీఏసీఎస్ చైర్మన్లు యలవర్తి చిన్నా, యర్రంశెట్టి సుబ్బారావు, గాంధీ క్షేత్రం కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, గాంధేయవాది గరికపాటి సీతారామయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మానేపల్లి కోటయ్య, ప్రముఖ న్యాయవాది బొప్పన వెంకట సుబ్రహ్మణ్యేశ్వర రావు, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, టీసీ అధ్యక్షులు రేపల్లె రవీంద్ర, ఉప సర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు బండే రాఘవ, అన్నపరెడ్డి వెంకటస్వామి, అడపా శ్రీను, అన్నపరెడ్డి రామదాసు, దేగల రాఘవ, బాలు శ్రీనివాస్, చెన్ను బాబురావు, మండలి రామ్మోహనరావు, విశ్వనాథపల్లి పాప, గుగ్గిలం శ్యాంకుమార్, బడే సుబ్బారావు, వాహేదుల్లా, గుడివాక నరహరి, బచ్చు ఆదినారాయణ, దామెర్ల సతీష్, యాసం శ్రీరాములు, మైలా హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డిపై కావలి ఎమ్మెల్యే కావ్య ఘాటైన తూటాలు

## పేదల డబ్బు దోచేశారు, వైసీపీ పాలన ప్రజలకు శాపం

కావలి, నవంబరు 12, (వుదయం ప్రతినిధి):కావలి మాజీ శాసనసభ్యులు, వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పై కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఘాటైన తూటాలు పేల్చారు. బుధవారం కావలి పట్టణం బుడంగుంటలో ఘనంగా ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్నారు. సందర్భంగా మాట్లాడుతూ ' కాలుతో తంతే పడిపోయే ఇళ్లు కట్టారు" అంటూ ఎమ్మెల్యే హాట్ కామెంట్స్ చేశారు. ప్రతాప్ కుమార్ రెడ్డిని రెండుసార్లు గెలిపించినందుకు పేదలకు వేసిన శిక్ష ఇది అని అన్నారు. వైసీపీ పాలన ప్రజలకు దుర్భర పరిస్థితి అన్నారు. కావలిలో జగనన్న కాలనీ తీరుపై కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాట్ కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి. చంద్రబాబు, లోకేష్లపై ప్రశంసల వర్షం కురిపిస్తూ ప్రసంగం చేశారు. మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిపై ఓ రేంజ్లో ఫైర్ అయ్యారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి పాలనలో పేదల కాలనీలకు అందాల్సిన వసతులన్నీ పక్కన పెట్టి, రికార్డుల్లో పనులు పూర్తి చేసినట్లుగా చూపించి నిధులు నొక్కేశారని ధ్వజమెత్తారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం పురోగతి సాధిస్తోందని, రాష్ట్రానికి పెట్టుబడులు స్వాగతం పలుకుతున్నాయని ప్రశంసలు కురిపించారు. పేదవాడి సొంతింటి కలను సాకారం చేసే దిశగా అడుగులు వేసి, లబ్దిదారులకు అందిస్తున్నారని కొనియాడారు. కావలి నియోజకవర్గం బుడంగుంట ప్రాంతంలోని ఎస్టీ కాలనీలో జరిగిన ఇళ్ళ పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు ఇళ్ళ పట్టాలను అందచేశారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ వైసీపీ పాలనలో ఇళ్ల నిర్మాణ వ్యవస్థను పూర్తిగా భ్రష్టుపట్టించారని ఫైర్ అయ్యారు. నివాస యోగ్యం కాని ప్రాంతాల్లో ఇళ్ళ స్థలాలు ఇచ్చారని దుయ్యబట్టారు. ఇకపై పేదలకు అలాంటి కష్టాలు ఉండబోవని భరోసా ఇచ్చారు. ఇళ్ళు కట్టుకునే సమయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే నిధులతో పాటు బుడంగుంట ఎస్టీ కాలనీలో ఇల్లు లబ్ధిదారులకు ప్రతి ఇంటికి 5000 రూపాయల ఆర్థిక సాయం




అందచేస్తానని ప్రకటించారు. ఎస్సీ, ఎస్టీ, గిరిజన కాలనీలపై ప్రత్యేక దృష్టి పెట్టి, కాలనీల అభివృద్ధికి చర్యలు తీసుకుంటానని కావ్య కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. కావలి పట్టణాభివృద్ధి కోసం 32 కోట్లు, డ్రింకింగ్ వాటర్ సప్లయ్ కోసం 43 కోట్లు, సిమెంట్ రోడ్ల నిర్మాణం కోసం 40 కోట్లు కేటాయించాలని ముఖ్యమంత్రి వద్ద ప్రపోజల్స్ పెట్టామన్నారు. నిధులు మంజూరు కాగానే కావలి పట్టణ రూపురేఖలు మార్చే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్, మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి విస్తరణ పరిహారం చెల్లింపులో అన్యాయం

ప్రొద్దుటూరు, నవంబర్ 12, (వుదయం ప్రతినిధి) చాగలమర్రి ం వేంపల్లె జాతీయ రహదారి ఎన్.హెచ్ 440 జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లింపులో అధికారులు తీవ్ర అన్యాయం చేస్తున్నారని బాధితులు తెలిపారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కొత్తపల్లె పంచాయతీ పరిధిలో విలువైన భూములు, ఇళ్ల స్థలాలు కోల్పోతున్న అధికారులు వారి సమస్యలు నేటికీ పరిష్కరించడం లేదన్నారు. మున్సిపల్ కార్యాలయం ప్రకటన మేరకు ఈ ప్రాంతంలో సెంటుకు 2,67,000 రూపాయల నష్టపరిహారం నిర్ణయించారని, వాస్తవంగా అంతకన్నా ఎక్కువ పలుకుతుందన్నారు. ఈ ఏడాది




ఫిబ్రవరి 11న జాయింట్ కలెక్టర్ నిర్వహించిన గ్రామ సభలో నష్టపరిహారం చెల్లింపు పై ఆందోళన వ్యక్తం చేయడంతో పాటు డిమార్ట్ లావాదేవీలను పరిగణలోకి తీసుకోవాలని కోరగా పరిశీలిస్తామని జేసి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. తమ అభ్యంతరాలను జేసి, ఆర్డీవో ల దృష్టికి తెచ్చినా పట్టించుకోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. అక్టోబర్ 7న స్పందన లో జేసి కి వినతిపత్రం అందించామని వారు పరిహారం సరిపోకపోతే ఆర్బిట్రేటర్ ను ఆశ్రయించాలని సూచించారు. భూములు కోల్పోయిన వారిపై అధికారులు వ్యవహరిస్తున్న తీరు దారుణ మని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు డీ మార్ట్ భూముల అమ్మకాల ఆధారంగా నష్టపరిహారం చెల్లింపు పై పున:సమీక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాధితులు నాగార్జున, నారాయణ రెడ్డి, జిలానీ బాష తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో కిడ్నీ రాకెట్ ముఠా గుట్టురట్టు. మదనపల్లె కేంద్రంగా దందా!

అన్నమయ్య జిల్లా నవంబర్ 12 ఏపీలో కిడ్నీ రాకెట్ గుట్టురట్టయ్యింది. అన్నమయ్య జిల్లా మదనపల్లి పట్టణంలోని గ్లోబల్ ఆస్పత్రిలో కిడ్నీ మార్పిడి రాకెట్ బయటకొచ్చింది. కిడ్నీ ఇచ్చిన మహిళ మృతిచెందడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. బాధితురాలి భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ జరిపిన పోలీసులు అనుమానితులను అరెస్ట్ చేశారు. అన్నమయ్య జిల్లాకు చెందిన డీసీహెచ్ డాక్టర్ ఆంజనేయులు కోడలు డాక్టర్ శాశ్వతి గ్లోబల్ ఆస్పత్రిని నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. మదనపల్లె డయాలసిస్ కేంద్రం మేనేజర్ బాలు, పుంగనూరు డయాలసిస్ కేంద్రం మేనేజర్ వెంకటేశ్ నాయక్ కూడా ఈ కిడ్నీ రాకెట్ వెనుక ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ముఠా ద్వారా కిడ్నీ మార్పిడికి డాక్టర్ శాశ్వతి ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ డయాలసిస్ సెంటర్కు వచ్చే ధనవంతులను డాక్టర్ శాశ్వతి గుర్తించి, డయాలసిస్ పేషెంట్లకు కొత్తగా కిడ్నీలు మార్పిడి చేస్తామని నమ్మబలికి ఈ దందాకు తెరతీశారు. ఈ క్రమంలోనే విశాఖపట్నానికి చెందిన సూరిబాబు భార్య యమునను కిడ్నీ బ్రోకర్లు పద్మ, సత్య, వెంకటేశ్ కలిశారు. కిడ్నీ ఇస్తే రూ.8లక్షలు ఇస్తామని ఒప్పందం చేసుకున్నారు. మదనపల్లెలోని గ్లోబల్ ఆస్పత్రిలో కిడ్నీ సేకరించి, గోవాలో ఉన్న వ్యక్తికి పంపించేలా ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో కిడ్నీ మార్పిడి కోసం ఈ నెల 9న ఆపరేషన్ చేస్తుండగా.. మూర్ఛ రావడంతో యమున మృతిచెందింది. యమున మృతిచెందిన విషయాన్ని గుట్టుచప్పుడు కాకుండా గ్లోబల్ ఆస్పత్రి నిర్వాహకులు దాచిపెట్టడానికి ప్రయత్నించారు.




యమున మృతదేహాన్ని తిరుపతి మీదుగా వైజాగ్కు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు కూడా చేశారు. అయితే యమున భర్త సూరిబాబుకు అనుమానం రావడంతో తిరుపతి నుంచే 112కి ఫిర్యాదు చేశారు. తిరుపతి పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు మదనపల్లె టూ టౌన్ పోలీసులు గ్లోబల్ ఆస్పత్రిపై తనిఖీ చేశారు. అక్కడే ఉన్న మదనపల్లె డయాలసిస్ కేంద్రం మేనేజర్ బాలు, పుంగనూరు డయాలసిస్ మేనేజర్ వెంకటేశ్ నాయక్ను అదుపులోకి తీసుకున్నారు. వీరితో పాటు వైజాగ్కు చెందిన ముగ్గురు బ్రోకర్లు సత్య, పద్మ, వెంకటేశ్వర్లను కూడా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీలు పేదలకు వరం

## నియోజకవర్గ ఇంచార్జ్ పి వీ ఎల్ నరసింహారాజు

ఉండి నియోజకవర్గం నవంబర్ 11 (వుదయం ప్రతినిధి):మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉండి నియోజకవర్గం లో ఉండి పెద్ద వంతెన సెంటర్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తూ మండల రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేయడం జరిగింది, ఉండి నియోజకవర్గ ఇన్చార్జి పివిఎల్ నరసింహారాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అయన మాట్లాడుతూ మెడికల్ కాలేజీ లు ప్రయివేటికరణ అత్యంత హేయమైన చర్య అని ఎందరో పేదవాళ్ళు డాక్టర్లు కావాలనే సంకల్పంతో జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన ఈ కాలేజీ లను తమ స్వలాభం కోసం కూటమి నాయకులు ప్రయివేట్ పరం చెయ్యాలని చూస్తున్నారని దీనిని వై ఎస్ ఆర్ పార్టీ ఎట్టి పరిస్థితిలోను జరగనివ్వదని పేదల భవిష్యత్తు జోలికి వస్తే సహించేది లేదని అయన తెలియజేసారు,కార్యక్రమం లో




పార్లమెంటు నియోజకవర్గ పరిశీలకులు ముదునూరి మురళీ కృష్ణంరాజు రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీ పాతపాటి శ్రీనివాస రాజు (వాసు) నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు శ్రేణులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బాలికా విద్యాలయాలు.. సమస్యల లోగిళ్లు

అధ్వానంగా పంచలింగాల కేజీబీవీ భవనంకర్నూలు విద్య, న్యూస్టుడే : విద్యా బోధన.. ఫలితాల సాధనలో కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు ముందుంటున్నాయి. దీంతో వీటిలో తమ కుమార్తెలను చేర్పించేందుకు చాలామంది తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారు. పోటీ పెరగడంతో వీటిలో సీటు కోసం సర్పంచి నుంచి ఎమ్మెల్యే, మంత్రుల వరకు సిఫార్సు చేయిస్తున్న పరిస్థితి నెలకొంది. ఇంత ప్రాధాన్యమున్న కేజీబీవీల్లో సమస్యలు తిష్టవేశాయి. విద్యార్థినులు ఎక్కువ సంఖ్యలో ఉండటంతో పాటు సిబ్బంది మధ్య సఖ్యత లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనికితోడు వసతుల కొరత వేధిస్తోంది. జిల్లా పర్యటనకు వచ్చిన కేజీబీవీ రాష్ట్ర డైరెక్టర్ దేవానందరెడ్డి 26 కేజీబీవీల ఎస్వోలతో మంగళవారం సమావేశమయ్యారు. కేజీబీవీల్లో నెలకొన్న సమస్యలను వారు ఆయన ఎదుట ఏకరువుపెట్టారు. కేజీబీవీల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి ప్రభుత్వానికి నివేదిక పంపాలని ఆయన డీఈవో శామ్యూల్పాల్, జీసీడీవోను ఆదేశించారు. ఎస్వోలు చెప్పిన సమస్యలుచాలా మండలాల్లోని కేజీబీవీలకు ప్రహరీలు లేవు. మురుగునీరు బయటికి వెళ్లే మార్గం లేదు. దీంతో విద్యాలయాల ఆవరణలోనే మురుగు నిలిచి దుర్వాసన వస్తోందని ఎస్వోలు డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పంచలింగాల, కోసిగి, కౌతాళం, మద్దికెర, నందవరం, మంత్రాలయం కేజీబీవీల్లో బోరు ఉన్నప్పటికీ సరిపడ నీళ్లు అందడం లేదు. పంచలింగాల కేజీబీవీకి చెందిన విద్యుత్తు నియంత్రిక నుంచి బయటి వ్యక్తులు కనెక్షన్ తీసుకున్నారు. దీంతో బడిలో ఉన్న ఫ్యాన్లు, బల్బులు తరచూ పాడవుతున్నాయి. షార్ట్ సర్క్యూట్ సమస్యలు తలెత్తుతున్నాయి. కోసిగి కేజీబీవీలోనూ విద్యుత్తు సమస్య నెలకొంది. కోడుమూరు, కృష్ణగిరి కేజీబీవీలకు ఏఎన్ఎం లేక బయట ఉన్న వైద్యులను సంప్రదించాల్సి వస్తోంది. జిల్లాలోని 26 కేజీబీవీల్లో బోధనేతర సిబ్బంది పూర్తిస్థాయిలో లేరు. దీంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎస్వోలు వివరించారు. ఆటలకు చోటేదీ..? విద్యార్థినులను చదువుతో పాటు క్రీడల్లో రాణించే విధంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం చెబుతోంది. కస్తూర్బా విద్యాలయాలకు క్రీడా మైదానాలు లేక బాలికలు ఇబ్బందులు పడుతున్నారు. కేజీబీవీలో ఉన్న హాల్లోనే క్రీడల్లో శిక్షణ తీసుకుంటున్నారు. అరకొర వసతుల మధ్య తీసుకున్న శిక్షణతోనే రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో రాణిస్తున్నారు. వీరికి క్రీడా ప్రాంగణాలు అందుబాటులోకి తేవడంతో పాటు అవసరమైన ఆట పరికరాలు సమకూర్చాల్సిన అవసరం ఉంది.



# ఎన్నో తెలుసుకున్నాం.. ఎంతో నేర్చుకున్నాం

గైడ్తో నాగార్జున, కార్తిక్సైన్స్ ఎడ్యుకేషన్ టూర్లో భాగంగా ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకు దిల్లీకి వెళ్లిన తాము ఎన్నో విషయాలు నేర్చుకున్నట్లు జిల్లా విద్యార్థులు పిల్లుట్ల వెంకట నాగార్జున, కారసాల కార్తిక్ తెలిపారు. పర్యటన విజ్ఞానదాయకంగా సాగిందని, గొప్ప అనుభవాల్ని మిగిల్చిందన్నారు. 25 జిల్లాలకు చెందిన విద్యార్థుల విభిన్న ఆలోచనలు, అనుభవాలు తెలుసుకోవడం ద్వారా సైన్స్పై మరింత ఆసక్తి పెరిగిందన్నారు. మూడ్రోజుల పర్యటన విశేషాలు వారి మాటల్లోనే..మొదటి రోజు 6వ తేదీ ఉదయం కైట్ యూనివర్సిటీ ఘజియాబాద్లో రాకెట్ సైన్స్ గురించి తెలుసుకున్నాం. మధ్యాహ్నం సెషన్లో రాకెట్ తయారీలో మెలకువలు తెలుసుకుని స్వయంగా లాంచ్ చేశాం. సాయంత్రం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన నాయుడిని కలిశాం. విద్యార్థులందరితో ఆయన ముఖాముఖి మాట్లాడారు. మా అనుభవాలు తెలుసుకున్నారు. విమానయాన శాఖలో ఉద్యోగ అవకాశాల పరిస్థితిని వివరించారు.రెండోరోజు ఇండో-రష్యన్ సైన్సు సెంటర్కు వెళ్లి మన దేశానికి రష్యాకు మధ్య ఉన్న స్పేస్ సైన్స్ సంబంధాల్ని ఆ రంగంలో ఎంతో అనుభవమున్న ఓల్గా ద్వారా తెలుసుకున్నాం. అక్కడే నిర్వహించిన చిత్రలేఖనం, వక్తృత్వం పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నాం. సాయంత్రం ఇండియా గేట్ను చూసి ఎంతో సంబరపడ్డాం.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.